శ్రీ

మైరావణచరిత్రము.

ఇది

[illegible]

రచియింపఁబడినది.

మొదటి కూర్పు 750.

పిఠాపుర

[illegible] మనోరంజని ముద్రాక్షరశాలయందు [illegible]

[illegible] చే

[illegible]

1914.

వెల 0-10-0.

మైరావణచరిత్రము.

ఇది

మాడయ్యకవిచే

రచింపఁబడినది.

మొదటికూర్పు 750.

పిఠాపురము.

శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందుముద్రింపించి

కవితాపత్త్రికాధిపతులచేఁ

బ్రకటింపఁబడినది.

1914

వెల రు 0–10–0.

[illegible]

ఉపోద్ఘాతము.

ఈమైరావణచరిత్రమును రచించినకవి మాడయ్య. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. రాచమాంబకును సర్వయామాత్యునకును బుత్త్రుఁడు. "గుడివాడపురాధిపుభీమలింగనిం గొలిచి" అనుదానిం బట్టి యీతనినివాసస్థలము గుడివాడయొండెఁ దత్సమీపగ్రామమొండె నగునని యూహింపవలసి యున్నది. ఇతఁడీకృతిని తేజర్లయబ్బయ్యమంత్రిపుత్త్రుఁ డగుగోపామాత్యున కంకితముఁ జేసెను.

కృతిపతి తనతో "ధాత్రిలోన మనకుగోత్రంబు శాఖయు నొక్క టగుట మంచియోగ్య మయ్యె" నని పలికినట్లు చెప్పుచు నితఁడు, కృతిపతియుఁ దానును సగోత్రులును సశాఖులు నగుట యంకితకార్యమున కొకవిశేషముగాఁ జెప్పి యున్నాఁడు. సగోత్రునకుఁ గృతికన్యాప్రదానము సేయుట కవులధర్మశాస్త్రమునకు విరుద్ధము కాదు కాఁబోలు!

ఇతఁడీమైరావణచరిత్రమునే గాక దేవేంద్రవిజయ మనునొక ద్విపదకావ్యమును గూడ రచించి గోపనమంత్రివియ్య మగునెఱ్ఱనకుఁ గృతి యిచ్చినాఁడఁట. మఱియు నితఁడు కర్ణాటరాజగువీరనారసింహుని మెప్పించినట్లును, కోట సింగన్నమంత్రిసభలోఁ దస్కరకవిని గెలిచినట్లును, నందాపురరాజుచే సువర్ణాభరణములును, కెమిడిరాజువలన రెం డుత్తమాశ్వములును గానుకగా నొందినట్లును వ్రాసికొనినాఁడు. ఈతనికవిత్వము సరళమై హృదయంగమముగా నున్నది.

కాని యంతనిర్దుష్టముగా లేదు. అయ్యాయి జఘన్యప్రయోగములు కొన్ని యీక్రిందఁ జూపఁబడుచున్నవి.

(1) వలనుగ నప్పారంబుఘనవప్రసమున్నతి యర్కు తేరికి
న్నలవున దాఁటరామి నతఁ డందులదిడ్డులు దూరి...ప్ర. ఆ. 41

ఇందు, తేరికిన్ + అలవున, తేరికి నలవున యని యుండుట యొప్పు. ఇట్టిసంశ్లేషము లింకను గలవు.

శా....చాలం గ్రొవ్విన రావణాసురుని నిశ్శంక న్నణంగించి సు
శ్రీల న్నుండఁగ నీకెకాక కలదే చింతింప నెవ్వారికిన్. ప్ర.ఆ. 76

ఉ. ఇత్తు నె.సీత భీతి నిటు లేటికిఁ బెక్కుదు పందనై వడి
న్నిత్తఱి రామలక్ష్మణులయే పణఁగించి.........ప్ర. ఆ. 114

(2) ఉ...దంతిసమూహ మప్పురిని దారుణమూర్తులు దాల్చినట్లుమీ
ఱెంతయు నొప్పునట్టి సెలయేరులతోడినగంబులోయనన్.ప్ర.ఆ.50

ఇందు "మీఱున్ + ఎంతయున్" అనుచోట 'మీఱునెంతయున్' అని యుండవలయును. ఇట్టియుపసంధు లింకను గొన్ని కలవు.

చ, అనవుఁడు వాయుసూనుఁ డసురాంగనఁ గన్గొని నీకృపారసం
బునకును మెచ్చితింక మదిఁ బొందకు దుఃఖము......

(3) చ......జని యంతయు నీ వాగిఁ గాంచి వేగమే
మరలి టకేగి రమ్మనుచు మన్నన నంపినవాఁడునంతటన్.ద్వి.ఆ.7

ఇందు 'మరలి + ఇటకు' అనుచోట 'మరలి యిటకు' అనియుండఁదగును. ఇట్టిక్త్వార్థకేత్సంధులును జూపట్టుచున్నవి.

మ......గంధరంబు బిగియంగాఁ జుట్టి పద్మాకరం
బున ముంచెత్తి విదిర్చి.........ద్వి. ఆ. 80

సీ.........స్వేదంబు వోడ మబ్ధిఁ జెందిన నాఁకట
నలిదాని నటఁ దిమింగిలము మ్రింగె. ద్వి.ఆ. 98

(4) ఉ....రావణుఁ డేగుదెంచి మనరాజుల నెత్తుకపోయెనో కదా.
ద్వి. ఆ. 43

ఇందు "ఎత్తుకొనిపోయె" ననుట సాధువు. ఇట్లు కొనికిఁ గా దేశము గలరూపములును బెక్కులు గలవు.

(5) ఎవ్వఁడు నీకుఁ దండ్రి జన నెవ్వతె నీనిజనామ మేమి. ద్వి.ఆ.89

ఇందు 'జనని+ఎవ్వతె' అనుచోట సంధిసేయుట తగదు. ఇట్టి యశాస్త్రీయము లగునిత్యసంధు లింకను గలవు.

క....అనిశంబును కావలుండునట్లుగఁ బెట్టెన్. ద్వి. ఆ. 156

(6) ఉ....తల్లడ మందుచున్నవసుధాసుతఁ గావక వీరధర్మముల్
బొల్లుగఁజేసి రాఘవులు పోయినయప్పుడె యేను బ్రాణముల్
వల్లనునంగదుంగొనుచువారిధి మెల్ల నెదాఁటుఁడిండఱున్. ద్వి.ఆ.60

ఇందు, వలచుధాతువునకు వ్యతిరేకమునందు 'ఒల్లను' అని ప్రయోగింపవలసియుండఁగా 'వల్లను' అనుగ్రామ్యరూపము వాడఁబడినది. ఇట్టిగ్రామ్యములు మఱికొన్ని గానవచ్చుచున్నవి.

క. ......దనుజాధీశ్వరుఁడు ఘోరదైతేయులఁ బ
ద్ధెనిమిదికోటుల................ ద్వి. ఆ. 156

ఇటఁ 'బదునెనిమిది' యనుటకుఁ బద్ధెనిమిది,యనునది గ్రామ్యరూపము

క. పుడమిూశ తపస్సులై మిా
రడవికిఁ జని యిపుడు పురికి................ప్ర. ఆ. 84

ఇందు 'పుడమిూశ' యనునది గ్రామ్యరూపము. పుడమిశబ్దము సంస్కృత మనుభ్రాంతిచే నీశశబ్దముతో సవర్ణదీర్ఘమునఁ గలుపఁబడినది. ఇట్టిచోట్ల మేము 'పుడమిదొర' యని సవరించుచు వచ్చితిమి. విశేషముగ మార్పుచేయనక్కఱ లేకుండ దిద్దుటకు వీలున్నచోట్ల నిట్లే మఱికొన్నిసవరింపఁబడినవి. వ్యాకరణవిరుద్ధప్రయోగము

లేక రెండుచూపి మఱియొకవిషయముఁ జెప్పెదము.

మ. అనుచుం దోడ్కొనిపోవుచోఁ బవనజుం డాపట్టణంబొప్పఁ దా
మును విన్నంతకు నేత్రపద్మములకున్ మోదంబు పుట్టింపఁగాఁ.
తృ. ఆ. 6

ఇందు 'పట్టణంబు + ఒప్పు' అనుచోట షష్ఠీసమాసము గావున 'పట్టణంబునొప్పు' అని నుగాగమవిశిష్టముగా నుండుట యుక్తము

క. ......ఈవేళఁ దెచ్చి కాళిక
కే వొప్పనచేతుఁ దలఁక కిమ్ముల దరుణీ. ప్ర. ఆ. 141

తెలుఁగుమాటకు మొదట సిద్ధమైన వొకార ముండదుగావున వొప్పన యనునది గ్రామ్యము. 'ఏ నొప్పనసేయుదున్' అనుట సమంజసము.

బ. శీతారామాచార్యులుగారు శబ్దరత్నాకరమును వ్రాయునపు డుపయోగించుకొనిన వ్రాఁతప్రతినిబట్టి మే మీపుస్తకము నచ్చొత్తించితిమి. మాతృకలోఁ గృతిపతివంశవర్ణనపద్యములు లేకుండుటచే నాభాగ మిందును గొఱవడినది. ఆంధ్రప్రచారిణీగ్రంథమండలసంపాదకులు మాకు సరిచూచుకొనుటకై యొసంగిన తాళపత్త్రిగ్రంథమునందును వంశవర్ణనము గలభాగము లేదు. కాని, సీతారామాచార్యులుగారిప్రతికంటెఁ గొన్నిచోట్ల నది శుద్ధముగా నుండుటచే మాకుఁ గొంచె ముపయోగకారి యయినది.

ఆచార్యులుగారు మైరావణచరిత్రలో దమకుఁ గావలసిన తెలుఁగుమాటలను లేఖకులచే వ్రాయించుటకయి గుర్తులు పెట్టుట దక్క స్పష్టముగా నగపడుదోషముల నైనను సవరించుట దమకుఁ గాలహరణముగాఁ దలంచినట్లున్నారు. తా ముదాహరింపఁ దీసికొనిన పద్యములను, పాదభాగములను మాత్రము సీసపుపుల్లతో దిద్ది య

మర్చినారు. పదబాహుళ్యసంగ్రహేచ్ఛచేఁ గాఁబోలుఁ గొన్నియెడలఁ గవిప్రమాదములను సైత మవిచారితముగా స్వీకరించిరి. "గీ. చన్నుగవమీఁదఁ బయ్యెద చంగలింప" అనుచోఁ జెంగలించుధాతువును భ్రాంతిచేఁ గవి 'అ' కారాదికముగాఁ బ్రయోగింప, దానిని సాధువుగాఁ బరిగ్రహించుట యిందుల కుదాహరణము గావచ్చును. శబ్దరత్నాకరములో నీకవినామము 'మాదయ్య' యని యుండుట పొరపాటని తెలియవలయును. "ప్రోడ వన్నింట సర్వయమాడసుకవి" యని కవి చెప్పికొనినాఁడు. ఆశ్వాసాంతగద్యములందు నట్లేయున్నది.

విశేషధనము వెచ్చించి; ప్రాచీనాంధ్రగ్రంథముల సంపాదించి, ముద్రింపించుచు భాషకును మాకును బరమోపకార మొనరించు శ్రీ శ్రీ శ్రీ రాజారావుసూర్యారావుబహద్దరువారి కాయురారోగ్యవిజయములు గలుగుఁ గాక !

శ్రీ రా మ కృ ష్ణ క వు లు,
పత్త్రికాధిపతులు.

శుద్ధపత్రిక.

పుట.	బంతి.	ఒప్పు.
3	6	శాబ్దోన్మత్తు.
22	18	చిరకీర్తి విలసిల్లవే
,,	19	లోలిఁబద
35	5	నాశ్చర్యముంబొంది
,,	6	గడుఁదాత్పర్యంబుతోఁబల్కె
53	23	గనుఁగొనరాదవెవ్వరికి
84	19	అల్లననాణి
,,	22	సరోజనేత్ర
93	1-2	బంధువుఁ ననుభయ

మఱికొన్ని లేఖకముద్రాపకప్రమాదములను సవరించుకొనుట కెయి చదువరులను గోరుచున్నాము.

శ్రీరస్తు.

మైరావణచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీమద్భూమిసుతాఘనస్తనతటీ ♦ శ్రీగంధపంకస్ఫుట
క్షేమాలంకృతవక్షుఁ డాగమగుహా ♦ క్రీడామృగాధీశుఁ డు
ద్దామస్ఫారపరాక్రముండు రఘునా♦థస్వామి యత్యంతని
త్యామోదంబునఁ బ్రోచు నబ్బవిభుగో♦పామాత్యచూడామణిన్. 1

చ. ధనపతిమిత్రుఁ డర్కహిమ♦ధామధనంజయనేత్రుఁ డంబికా
స్తనగిరిదుర్గతస్ఫురణ ♦ చారుతరస్ఫుటగాత్రుఁ డంబుజా
సనదివిజాధినాథనుత ♦ సారచరిత్రుఁడు జాహ్నవీధరుం
డనిశముఁ బ్రోచుఁ గాత సుగు♦ణాఢ్యుని నబ్బయగోపధీమణిన్. 2

చ. అమరగణాధిపార్చితుఁ డ♦హర్పతికాంతిసమానతేజుఁ డా
గమపరివేష్టితుండు త్రిజ♦గద్వరనిర్మితినైపుణాంకు వా
గ్మిమణుఁడు పంకజాసనుఁడు ♦ రమ్యచిరాయువుఁ జేయుఁ గాత స
త్యమితగుణాభిరాముఁ డగు ♦ నబ్బయగోపనమంత్రిశేఖరున్. 3

సీ. రత్నాకరునికిఁ దో♦రపుముద్దుగూఁతురు,
పుష్పసాయకుఁ గన్న ♦ పువ్వుబోణి,
కైరవసుమమిత్రు ♦ గాదిలిసైదోడు,
తమికొలఁకులనాఁడు ♦ తరళనేత్రి,
హరియురంబున నుండు ♦ నఖిలజగన్మాత
బంగారుమాపుల ♦ పద్మగంధి,
కామితార్థము లిచ్చు ♦ కల్పభూజముకొమ్మ
సౌభాగ్యముల కెల్ల ♦ జన్మభూమి,

పరమకల్యాణి కాంచన ♦ పద్మపాణి
యైనశ్రీలక్ష్మి లేజర్ల ♦ యబ్బమంత్రి
గోపయామాత్యగృహమునఁ ♦ గూర్మిఁ గలిగి
యురుతరశ్రీల నేపారిద్దు ♦ నుండుఁ గాత. 4

ఉ. శంకరుముద్దుపట్టి, జల♦జాతదళాక్షునికూర్మిరాణి, మీ
నాంకుని గన్నతల్లి, చతు♦రాస్యునికోడలు, లోకము ల్నిరా
తంకసుఖస్థితిన్ మనుపు ♦ దైవశిఖామణి, లక్ష్మి నిచ్చలున్
బొంక మెలర్ప నబ్బయసు♦పుత్త్రుని గోపనిఁ బ్రోచు నెప్పుడున్. 5

ఉ. పన్నగధారిమేన సగ♦బాలునఁ గాపుర మున్నబోటి, హృ
ద్యన్నయయోగిహృత్సరసి♦జాకరవాస, త్రిలోకరక్ష, సం
పన్నతుషారశైలవిభు♦పట్టి, యపర్ణ, భవాని, యెప్పుడున్
మన్ననఁ జూచుఁ గాత నవ♦మన్మథు నబ్బయగోపధీమణిన్. 6

చ. సరసిజగర్భురాణి, శుక♦శౌనకచిత్తసరోజభృంగి, భా
సురనిఖిలామరప్రకర ♦ శుద్ధవినూత్నకిరీటరత్నవి
స్ఫురితపదాబ్జపాణి కడుఁ ♦ బూనినవేడ్క నటించుఁ గాత స
ద్గుణమతి యబ్బధీవరుని ♦ గోపయమంత్రిముఖాంబుజంబునన్. 7

చ. మనసిజవైరిజూటమున ♦ మానితకాంతిని నొప్పుచంద్రునిన్
గనుఁగొని వాంఛతో నమృత♦ఖండ మటంచుఁ గరంబు సాఁచి య
ల్లనఁ దివియంగ గౌరి యుప♦లాలన సేయఁగ నుండునగ్గజా
ననుఁడు సుఖస్థితిన్ మనుపు ♦ నారత మబ్బయగోపధీమణిన్. 8

క. వినుతింతు సమ్మదంబున
వినుతసుపటుచాటుకార ♦ విఖ్యాతలస
ద్ఘనతరరామకథారస
ఘనసముదయమత్తకేకి ♦ కవివాల్మీకిన్. 9

క. నీరదనీలశరీరుని
నీరజదళనేత్రు నిగమ ♦ నిర్మితసూత్రున్
బారావారగభీరుని
పారాశరమౌనిఁ గొల్తుఁ ♦ బ్రమదం బెసఁగన్. 10

సీ. సన్నుతి యొనరింతు ♦ సర్వజ్ఞబిరుదాంక
భద్రవాచాస్థాణు ♦ భట్టబాణు
గురుమతి వర్ణింతు ♦ వరపదాలంకార
కవితార్థవిన్యాసుఁ ♦ గాళిదాసు
మదిలోన వర్ణింతు ♦ మహనీయమధురవి
స్ఫురితశాబ్దోన్నతు ♦ సోమదత్తు
వినయోక్తిఁ గొనియాడు ♦ దును భూరిగర్విత
కవిగోత్రపాకారి ♦ ఘను మురారిఁ
బ్రార్థనము సేతు శివభద్రు ♦ బదరసేనుఁ
జోర భవభూతి దండి మ♦యూర బాణు
మాఘు భారవి నుద్భటు ♦ మఱియుఁ జేరు
గలకవీంద్రులఁ జింతింతుఁ ♦ గరిమతోడ. 11

చ. రక్కసిచేతఁ జిక్కువడి ♦ రాయిడిఁ బొందిన యట్టివేదముల్
చక్కఁగఁ జేసి వ్యాసుఁడు ప్ర♦శస్తము సేసినభారతం బిలన్
దక్కఁగ నాంధ్రభాష విశ♦దంబుగఁ జెప్పిననన్నపార్యునిం
దిక్కనసోమయాజిని మ♦దిం దగఁ గొల్చెదఁ గావ్యభూతికిన్. 12

ఉ. పొంకపుఁగావ్యలక్షణము ♦ పోక డెఱుంగక దిట్టకూళ్లై
కొంకక వంకరర్థములు ♦ గూర్చి సభాస్థలిఁ బ్రౌఢు లట్లు ని
శ్శంకఁ జరించుచున్ సుకవి ♦ సంఘముపల్కుల మెచ్చ కూరకే
యంకము సేయవచ్చ నల ♦ యయ్యల మున్నుగఁ బ్రస్తుతించెదన్. 13

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును బురాతనకవిప్రశంసయుఁ గుకవిదుష్ప్రశంసయు నాచరించి యేదేనియు నొక్క విచిత్రచరిత్రంబుఁ దెలుఁగుబాసఁ జెప్ప నుద్యోగించుసమయంబున. 14

సీ. తనకీర్తి దిక్పాల ♦ తరుణీస్తనస్తవ
తారహారములతోఁ ♦ దప్రస్తరింపఁ
దనమూర్తి యుదధీశ ♦ వనజాక్షహిమధామ
చిత్తసంభవులను ♦ సిగ్గుపఱుపఁ
దనశౌర్య మద్రీశ ♦ తనయామనోనాథుఁ
చిచ్చఱకంటితోఁ ♦ జెలిమి సేయఁ

దనదాన మరిగినం ♦ దనకల్పకంబుల
కొజ్జయై సతతంబు ♦ నోజ చూపఁ
దనమనస్స్ఫూర్తి సురమంత్రి ♦ ననుసరింపఁ
దనగభీరిమ వననిధి ♦ తరము డింప
వెలసి వెలయుచు నున్నాఁడు ♦ వెలయఁ గలఁడు
గురుతరోదారి తేజర్ల ♦ గోపశౌరి. 15

వ. ఆమంత్రీశ్వరుం డొక్కనాఁడు కవిబుధబాంధవాప్తపురోహితామాత్యమిత్రభృత్య
వర్గంబు లుభయపార్శ్వంబులం బరివేష్టించి యుండ సుఖాసీనుం డై నన్నుఁ బిలిపించి
యర్హపీఠంబునం గూర్చుండ నియమించి సగౌరవంబున ని ట్లనియె. 16

క. సర్వజ్ఞపాదసేవక !
సర్వాగమశబ్దశాస్త్ర ♦ చతురవివేకా !
సర్వయమంత్రితనూభవ !
సర్వేశ్వరమాడసుకవి ! ♦ సన్నుతచరితా ! 17

సీ. మెచ్చించినాఁడవు ♦ మెఱవడిఁ గర్ణాట
నరనాయకుని వీర ♦ నారసింహు
దట్టించినాఁడవు ♦ తసర్కరకవిరాజుఁ
గోట సింగనమంత్రి ♦ కొలువులోనఁ
గాంచినాఁడవు కన ♦ కాంచనాభరణంబు
లేపార నంబాపు ♦ రీశుచేత
నందినాఁడవు నుత్త ♦ మాశ్వద్వయంబును
కిమిడిభూమండల ♦ రమణుచేత
నవమతిస్ఫూర్తిఁ గ్రీడించి ♦ నాఁడ వఖిల
కావ్యలక్షణలక్ష్యసా ♦ గరము నెరయ
నిన్ను వేర్వేఱ నింక వ ♦ ర్ణింప నేల
ప్రోడ వన్నింట సర్వయ ♦ మాడసుకవి. 18

క. నీతండ్రి సర్వధీమణి
నీతల్లి దయావిశుద్ధ ♦ నియమాదరణ
ఖ్యాతిని భూదేవికి నెన
యాతతమతి యైనరాచ ♦ మాంబ ధరిత్రిన్. 19

క. నీయగ్రజుండవు దక్షిణ
రాయన్నృపపరివిమలాబ్ధి ♦ రమణీయుఁడవు రా
మాయణపఠనవ్రతని
త్యాయతమానసయశుఁడవు, మల్ల ♦ నార్యుఁడవు కీర్తిన్. 20

వ. నీవు మఱియును. 21

చ. రసములు తొమ్మిదిం గలుగు ♦ రమ్యనవార్థసుశబ్దమాధురీ
విసరము లుల్లసిల్ల నతి ♦ విస్ఫుటలక్షణయుక్తిఁ బ్రౌఢిమన్
రసికులనెమ్మనంబు లను ♦ రాగము నొందఁ దెనుఁగుభాష నిం
పెసఁగఁగఁ జెప్ప నేర్తు వని ♦ యెవ్వరు నీకును సాటి ధీమణీ! 22

వ. కావున. 23

క. సుతుఁడును గుడి నిధి చెఱువును
గృతియును నల్లింపు వనము ♦ క్షితిలోపల సం
తతు లిందులోన నెన్నఁగఁ
గృతివలనం గలుగు నండ్రు ♦ కీర్తియు గతియున్. 24

వ. అదియునుంగాక. 25

క. నావియ్యా మైనకాశ
మ్మావినుతునిసుతున ♦ కెఱ్ఱమంత్రీంద్రునకున్
దేవేంద్రవిజయ మనుకథ
శ్రీవెలయఁగ ద్విపద మీరు ♦ చెప్పితి రెలమిన్. 26

గీ. ధాత్రిలోన మనక ♦ గోత్రంబు శాఖయు
నొక్కటగుట మంచి ♦ యోగ్య మయ్యెఁ
గానఁ జెప్పుఁ డంత్రి ♦ కవిత మైరావణ
చరిత మొప్ప నాకు ♦ జయకరముగ. 27

చ. అని దయఁ జూచి భవ్యకన ♦ కాంబరగోహయభృత్యవేదక
ఘనఘనసారకుంకుమసు ♦ గంధవినూతనభూషణాలితో
వినయముతోడఁ గప్పురపు ♦ వీడియ మర్థిని భక్తి నిచ్చి న
న్ననిపిన మద్గృహంబునకు ♦ హర్షముతోడుత వచ్చి యుంటియున్. 28

చ. వలనుగ నాత్మలోన గుడి ♦ వాడపురాధిప భీమలింగనిం
దలఁచి కరంబు లెత్తి ప్రణ ♦ మంబున మ్రొక్కి నుతించి భక్తి ని

శ్చలమతి నివ్వటూరిపుర ♦ శాసను మద్గురు మల్లికార్జునున్
గొలిచి తదాజ్ఞచేఁ బ్రకట ♦ కోమలకావ్యకళావివేకి నై. 29

వ. ఏతత్కాంచత్ఫాలలోచనకంఠంబునకు నిర్మలతారహారంబునుం బోలె నొప్పుచున్న
కృతినాయకుని వంశావతారం బభివర్ణించెద. 30

* * * * * * * *

* * * * * * * *

షష్ఠ్యంతములు.

క. ఇటువంటియన్వయాబ్ధికిఁ
బటుతరబహువేదశాస్త్ర ♦ పారీణునకున్
గుటిలామాత్యపయోధర
పటలస్ఫుటభీషణప్ర ♦ భంజనమతికిన్. 31

క. రామాంబాప్రియవరునకుఁ
గామితఫలదైకమనుజ ♦ కల్పకమునకున్
దామరసాక్షులసత్ప్రద
తామరసరసానుమోది ♦ తనిజహృదళికిన్. 32

క. స్వర్గాధిపవైభవునకు
భర్గశిరోమధ్యసింధు ♦ బంధురతతగీ
ర్వర్గునకు నిఖిలమార్గని
రర్గళవిమలోరుకీర్తి ♦ రమణీమణికిన్. 33

క. బాంధవపంకజపంకజ
బాంధవునకు నమితసత్య ♦ భాషానిధికిన్
బంధురయువతీజనగుణ
బంధూకప్రసవబాణ ♦ పటుహస్తునకున్. 34

క. శ్రీవత్సగోత్రమణికిని
దేవాధిపమంత్రిసదృశ ♦ ధిషణసన్మణికిన్
భూవరసభాభినన్నుత
పావనచరితునకు ధర్మ ♦ పరిపాలునకున్. 35

క. ఆజన్మశుద్ధునకుఁ గవి
రాజాంచితహృత్సరోమ♦రాళంబునకున్
ధీజనమతవర్తనునకు
రాజితతేజర్గమంత్రి ♦ రత్నంబునకున్. 36

వ. అనవరతాభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచింపం బూనినకృతికిం గథాసూత్రం
బెట్టి దనిన. 37

చ. గురుతరవైభవోన్నతులఁ ♦ గూడిన కోసలభూమియందునన్
సరయువు గల్గుఁ బుణ్యనది ♦ సన్నుతికెక్కుచు దానిచేరువన్
సురపతివీటికిన్ మిగులు ♦ సొంపు వహించుచు ముక్తికాంతతోఁ
బెరసి యయోధ్య నాఁగఁ బుట ♦ భేదన మొప్పు రమానివాసమై. 38

క. ఓపురి యజుఁడైన యయో
ధ్యాపురవర మెట్టి దట్టి ♦ దని వర్ణింపన్
శ్రీపతి తనపురి మెచ్చక
యాపురిలో నుండు వేడ్క ♦ ననవరతంబున్. 39

క. ఆపురమునఁ గలమణిమయ
గోపురముల సంచరించు ♦ కోమలు లెపుడున్
నూపురములందుఁ జుక్కలఁ
దాపింపం గాదె రాజు ♦ తనలోఁ గందన్. 40

చ. వలనుగ నప్పురంబు ఘన♦వప్రసమున్నతి యక్కతేరికె
న్నలవున దాఁటరాని నత♦డంబుల దిక్కులు దూరి రాకపో
కలు సతతంబుఁ జేయుటయుఁ ♦ గాదె జగంబునఁ దేటతెల్లమై
వెలుచన బాలభానుఁ డన ♦ భిన్నతనం బొగిఁ గాంచె నెంతయున్. 41

సీ. మారుతోద్ధూతవి♦సర్పితతరంగంబులు
న్నేటితోడుత ♦ మేలమాడఁ
గమలనీలోత్పల ♦ కైరవకల్హార
పుష్పవాసన లుర్వి ♦ బుగులుకొనఁగ
మహాదద్భుతగ్రాహ ♦ మత్స్యకచ్ఛపములు
సంతతవిశ్రాంతి ♦ సంచరింప

బకచకోరవాకపట్పదమరాళంబుల
నాదంబు చెవుల కానంద మొసఁగఁ
బంత మొప్పఁగ బడబాగ్ని బాధఁ బట్టి
యుదధియం దుండి తా వచ్చియున్న దనఁగఁ
జరపు నిమునును లోఁతును బరఁగఁ గలిగి
పరిఖ యొప్పును సాకేతపురమునందు. 42

ఉ. వేదము లభ్యసించి సుకవిత్వవిలాసము నేర్పుమించి యా
హ్లాదముతో శతక్రతువు లద్భుతలీలలఁ జేయఁ గాంచి య
త్యాదరణంబుతో నతిథియాఁకలిఁ దీరిన నన్నమిత్తు ర
య్యాదిమునీంద్రులో యనఁగ నప్పురి విప్రజనంబు లొప్పుగన్. 43

చ. శరణము వేఁడుచోట పితృసంహరు డైనను గాతు రల్గినన్
దురమున నేగుదెంచినను ధూర్జటి యైనను మాఱుకొందు రే
పరుషము లేక వేఁడినను బ్రాణము లర్థుల కియ్యఁ జూతు ర
ప్పురమునఁ గల్గు రాజకులపుంగవు లెంతయు సంతసంబునన్. 44

క. క్రొత్తగ నప్పురివైశ్యుల
విత్తంబులకలిమిఁ జెప్ప విన నద్భుతముల్
తత్త్రయము లెపుడు దీర్తురు
ముత్తియములరంగవల్లి ముంగిళులందున్. 45

క. నడువ రధర్మమశరణుల
విడువరు చేపట్టి యెట్టివేళలు నైనన్
నొడువరు నాలుక ననృతము
నడవరు చలిచీమ నైన నప్పురిశూద్రుల్. 46

సీ. తననాఱి తుమ్మెదతండంబులను గూర్చి
తిన్నఁగాఁ గొప్పులు దీర్చి దీర్చి
తన మేడమీఁదికాంచనకుంభములు దెచ్చి
వలుదచన్నులమీఁద నిలిపి నిలిపి
తనచేతిచిలుకబోదల ముస్తుపలుకులు
కడు నింపు పుట్టంగఁ గలిపి కలిపి

తనభటావళి యైన ♦ వనమయూరంబుల
యలసయానంబులు ♦ తెలిపి తెలిపి
తనదువిల్లును శరములు ♦ తగ నొనర్చి
బొమలు కన్నులు నై యుండఁ ♦ బొందు పఱిచి
వారకాంతల నప్పుర ♦ వరమునందు
మరుఁడు కల్పించె విరహుల ♦ మరులుగొలుప. 47

క. రస మొలికెడుకెమ్మోవులు
పసిఁడిశలాకలను సిగ్గు ♦ పఱపెడు మేనుల్
ఒసపరిచన్నులు నప్పురి
బిసరుహనయనలకుఁ గాక ♦ పెఱచోఁ గలవే. 48

చ. అనిమొన శాత్రవుల్ వరపు ♦ నస్త్రసముద్ధతి కుఱ్ఱ డెమ్మెయిన్
వననిధిమీఁదఁ దోలిన జ ♦ వంబున దాఁటెడుపేర్మి గల్గి య
య్యనిలసమానవేగమున ♦ నశ్వనికాయము వొల్చు నెప్పుడున్
బనివడి బ్రహ్మ యప్పురిని ♦ పాదరసంబునఁ జేసెనో యనన్. 49

ఉ. సంతతసర్వలక్ష్మి గొన ♦ సాఁగుచు నుండఁగ నున్నతత్స్వగ
తాక్రాంతి దలంకఁ గ్రమ్మి మద ♦ ధారలు చెక్కులవెంటఁ బర్వఁగా
దంతిసమూహ మప్పురిని ♦ దారుణమూర్తులు దాల్చినట్లు మీ
ఱెంతయు నొప్పు నట్టిసెల ♦ యేరులతోడినగంబులో యనన్. 50

చ. తలిరులజొంపము న్మెసవి ♦ తద్దయుఁ బొల్చుపికవ్రజంబులన్
విలసితపుష్పవాసనల ♦ వీఁకను బాడెడితేఁటిగుంపులన్
ఫలములు చప్పరించి రస ♦ పానముఁ జేయుచుఁ బల్కుచిల్కలన్
గలిగి వనంబు లాపురిఁ ద్రి ♦ కాలము నొప్పుసమీపభూములన్. 51

వ. మఱియు ననేకవైభవంబుల కుతూహలంబుల నింపుసొంపారియుండు నక్కాలంబున.

క. శ్రీమత్ప్రతాపుఁ డమర
స్తోమానిశసన్నుతాంఘ్రి ♦ తోయజుఁ డుద్య
ద్భీమాసురకులనగసు
త్రాముఁడు రఘురాముఁ డేలుఁ ♦ దత్పురిఁ బేర్మిన్. 53

సీ. కలలోననైన స ♦ వ్యలమాటకైనను
బొంకు నాలుకయందుఁ ♦ బొడయనీఁడు

యాచకుం డేమైన ♦ నడుగుచో నిచ్చుట
గాని లేదని చెప్పి ♦ గడుపఁ డెపుడు
యంబుజాసనముఖ్యు ♦ లనికి వచ్చిననైన
వెన్నియ్యఁ డెప్పుడు ♦ వీఁకకలిమి
నాశ్రితుఁ డొకవేళ ♦ నపరాధుఁ డైనను
జేపట్టుటయె కాని ♦ శిక్ష సేయఁ
డతులగాంభీర్యధైర్యర ♦ త్నాకరుండు
సత్యసంధుండు నీతివి ♦ స్తారుఁ డలఘుఁ
డమరతేజుఁడు తామర ♦ సాప్తకులుఁడు
రాజమాత్రుఁడె దశరథ ♦ రామవిభుఁడు. 54

సీ. కన్నతల్లియు నన్య ♦ కాంతాలలామయు
నుల్లంబులోపల ♦ నొకటి-రూప ;
శరణాగతుం డైన ♦ శాత్రవుండును దోడ
నుద్భవించినవాఁడు ♦ నొకటి-పోలికి ;
యన్యాయమున వచ్చు ♦ నమరాచలంబును
జిడిపిరాయియు నొకటి ♦ వడువె చూడ ;
నతిథికి నిడక తా ♦ ననుభవించిన భుక్తి
కాలకూటము నొకటి ♦ కరణి యరయ
జనులమోదంబు ఖేదంబు ♦ తనది యట్లు
చండదోర్దండపటుతరా ♦ ఖండభయద
దనుజకులవార్ధిబాడబా ♦ నలుఁడు నగుచు
జగతిఁ బెంపొందుశ్రీరామ ♦ చంద్రునకును. 55

క. ఆరఘురాముఁడు భద్ర
శ్రీరమణికి హెచ్చు దైవ ♦ సీతాసతితోఁ
జేరినభోగేచ్ఛల నిం
పారఁగ వర్తించుచుండు ♦ నాతనిభూమిన్. 56

సీ. తొలకరి నేఁటేఁట ♦ దున్ని విత్తవలదు
రాలినధాన్యంబె ♦ చాలుఁ బండఁ ;

గుఱ్ఱులఁ బట్టఁగ ♦ నుఱ్ఱుఁదాఁ బ్రిల్లు వలదు
కుండ యొడ్డినఁ బాలు ♦ నిండఁ గుఱియు ;
గ్రహయోగమున విప్ర ♦ గణము వేఁడ వలదు
వలె నన్న యప్పుడే ♦ వాన గురియు ;
ఔషధంబులు సేయ ♦ నలజ డేమివలదు
వ్యాధు లాఱింప వె ♦ వ్వరికి నైన
ధర్మ మెప్పుడు నాల్గుపా♦దముల మోఁచి
నేల నెంతయుఁ బాయక ♦ నిండి యుండు
జలజబాంధవవంశాబ్ధి ♦ చంద్రుఁ డైన
రామభూపాలుఁ డేలెడి ♦ రాజ్యమందు. 57

క. గ్రహయోగము లపమృత్యువు
గృహకలహము లవధి బాల♦మృతియును లేమిం
దహతహలు రామచంద్రుని
మహిలోపల లేవు తలఁప ♦ మఱచిన నైనన్. 58

క. పామరులు మూర్ఖు లలసులు
తామసు లజ్ఞానమతులు ♦ ధైర్యవిహీనుల్
సోమరులు లేరు దశరథ
రాముఁడు పాలించు నట్టి ♦ రాజ్యమునందున్. 59

వ. ఇట్లనేకధర్మనీతిప్రకారంబుల నారఘూద్వహుండు పరిపాలించుచుండి యొకనాఁడు భరతలక్ష్మణశత్రుఘ్నులును జతురంభోధిమధ్యంబునం గలసకలక్ష్మాపాలనివహంబును, సుగ్రీవాంగదపనసనీలాంజనేయజాంబవదాది మహాకపిముఖ్యులును, బంధుజనామాత్యపురోహితప్రకరంబును, ఋగ్యజుస్సామాథర్వణవేదవేదాంతవైశేషికభాట్టప్రాభాకరన్యాయమీమాంసావ్యాకరణజ్ఞులును, భూతభవిష్యద్వర్తమానకాలప్రమాణవేదులును, భరతమతంగకాహళదంతిచతుర్విధనృత్యవిద్యాసమర్థులును, నానాచిత్రమధురవాక్యకవితాప్రసంగులును, సందంద డెందంబున కొలువుండి సంవడింప నంపం బగుమందానిలంబుచే మ్రింగుచామరంబులం బొందుపఱుచు సుందరీజనసందోహంబును బరివేష్టించి యుండఁ బేరోలగంబునం గూర్చుండిన యవసరంబున. 60

చ. బకసుబలాత్రిసూనుభృగు ♦ భార్గవనారదనేత్రిసాదకా
శికఘటజాతగాలవవ ♦ సిష్ఠపరాశరవామదేవశౌ
నకకపిలాదిసన్మునిగ ♦ ణంబులు ప్రీతిగ నేగుదెంచి పా
వకనిభమూర్తి రాము జన ♦ వల్లభుఁ గాంచిరి సమ్మదంబునన్. 61

ఉ. కాంచిన నారఘూద్వహుఁడు ♦ గౌరవ మొప్పఁగ భక్తిఁ దమ్ముఁ బూ
జించి నమస్కరించుటయుఁ ♦ జిత్త మెలర్పఁగఁ బ్రీతితోడ ది
వించి యనేకభంగులను ♦ వేమరు సన్నుతిసేయ నంత న
క్తంచరవైరి వారిఁ గని ♦ కౌతుక మొప్పఁగఁ బల్కె నంతయున్. 62

చ. అలకువ లేనినిష్ఠలను ♦ యజ్ఞసుకర్మము లాచరించి వే
ల్పులకు సుఖంబులం దగిన ♦ పూజ లొనర్చి భవాంబురాశిలోఁ
వెలువడ నీఁద నేర్చి ఘన ♦ వేదపథంబున సంచరించఁగాఁ
గలుగునె వేడ్కతోడుతఁ బ్రది ♦ కాలము మీకు నిజాశ్రమంబులన్. 63

క. బృందారకు లనవరతము
గ్రిందున మఖశాలలందుఁ ♦ గడుపారంగాఁ
గొందురె భుక్తిని ఖిన్నము
లెందును గైకొనక తపము ♦ లీడేయఁ గదా. 64

చ. అన విని కుంభజుండు మది ♦ హర్షపయోనిధి నోలలాడి య
య్యనకులుఁ జూచి యి ట్లనియె ♦ నేడ్గడ దైవము నీవు ప్రోవఁగా
మనికికి నేమి వెల్తి మిము ♦ మానసవీధిని నెట్టిజంతు వై
నను నిమిషంబు నిల్పినను ♦ నానుసుఖంబులు గాంచు రాఘవా. 65

ఉ. భానుకులేశ దైత్యకుల ♦ భంజన మి మ్మొకజిహ్వవానికిన్
మానవమాత్ర మంచుఁ జులు ♦ మాఱు నుతింపఁగ నెట్లు చెల్లు నా
జానకి యాదిలక్ష్మి జల ♦ జాతదశాత్ముఁడ వీవు లీలతో
నీనిఖిలంబుఁ బ్రోవ జని ♦ యించితి దేవ సురక్షణార్థమై. 66

వ. కావున మనుష్యావతారంబందు దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనంబు సేయం గారణ
పురుషుండవై. 67

ఉ. శైశవవృత్తిఁ దాటకిని ♦ జట్టలుదీర్చి ప్రతిజ్ఞ దక్కఁగాఁ
గౌశికమౌనియధ్వరముఁ ♦ గాచి సుబాహు నణంచివైచి యా

కాశనదీప్రవాహధరు♦కార్ముక ముద్ధతిఁ ద్రుంచి సర్వభూ
మీశులు మెచ్చ సీతను గ్ర♦హించవె భార్గవుత్రుళ్లడంచవే. 68

గీ. తండ్రియానతి నెంతయుఁ ♦ దలను మోచి
తపసివేషంబు ధరియించి ♦ ధరణినాథ
దుష్టదైత్యు విరాధుని ♦ దొడరి చంపి
సంయముల కీవె యభయహ♦స్తంబుఁ బేర్మి. 69

ఉ. ఆర్పులు నింగిముట్ట నొక ♦ యప్పు డదల్చి జగంబు లన్నియు
న్నేర్పడ మ్రింగఁ జాలుకడి ♦ మెంతయుఁ గల్గి చరించునట్టియా
శూర్పనఖన్ వడి న్నొడిసి ♦ చోద్యము మీఱఁగ ముక్కు బొత్తిగా
దర్పముతోడఁ గోసి బలు♦దానవకోటికి భీతిసేయవే. 70

క. ఖరదూషణాదిరాక్షస
వరులను దండించి కపట♦వర్తన మెడలన్
శరవహ్నిని మారీచుని
దరికొల్పవె యెల్లవేల్పు ♦ తండము వొగడన్. 71

శా. శుంభద్గర్వభుజప్రతాపదనుజ ♦ స్తోమంబులన్ వేచి సం
రంభం బొప్పఁగఁ గ్రీడవోలె వడి సం♦గ్రామంబులం ద్రుంచునా
జంభారాతితనూజు వాలిఁ గపిరా♦ట్చక్రేశ్వరుం గూల్పవే
గంభీరార్ణవ రామభద్ర జగము ♦ ల్గంపింప నొక్కమ్మునన్. 72

క. కర మర్థితో విభీషణుఁ
డరలే కేతెంచి కనిన ♦ నభయం బీవే
శరణాగతరక్షామణి
బిరుదాంకుఁడ వనుచు మిమ్ముఁ ♦ జేర్కొను టొప్పన్. 73

శా. ఉద్యజ్జ్యానినదంబు సర్వసమరో♦ద్యోగంబు మీఱన్ ధను
ర్విద్యాప్రౌఢిమతోడ మించి పటుదో♦ర్వీర్యంబు రెట్టింపఁగా
ఖద్యోతప్రతిబాణ మేసి జలధిం ♦ గర్వం బఱంజేసి యు
ద్ధోద్యోగంబున లంకకున్ వనచర♦వ్యూహంబుతో నేగవే. 74

గీ. కమలజాండంబు లన్నియుఁ ♦ గసలి మ్రింగఁ
గలుగుశక్తిని నుగ్రుఁడై ♦ మెలఁగునట్టి

కుంభకర్ణాదిరాక్షస ♦ కోటిఁ గినిసి
మాటమాత్రనఁ జంపనే ♦ మనుజనాథ. 75

శా. కేళీలీలవిహార మొప్పఁగను సు♦గ్రీవుండు దా మెచ్చఁగాఁ
కైలాసాచల ముబ్బ నెత్తి సురలం ♦ గారించి దుర్వారుఁడై
చాలం గ్రొవ్వినరావణాసురుని ని ♦ శ్శంక న్రణంగించి సు
శీలి న్నుండఁగ నీకె కాక కలదే ♦ చింతింప నెవ్వారికిన్. 76

వ. అని యనేకప్రకారంబుల స్తోత్రంబు చేసినమ్మునిపుంగవుఁ గరుణాకటాక్షామృత
ధారాప్రవాహంబునం దేల్చి హనుమంతుం జూచి భూపాలుం డిట్లనియె. 77

క. మునినాథ వినుము చెప్పెద
హనుమంతుసహాయ మొప్ప ♦ నసురుల నెల్లన్
దునుమాడి సీతఁ గ్రమ్మఱఁ
గొనివచ్చితి నన్ను నేల ♦ కొనియాడంగన్. 78

క. పరికింప మారుతాత్మజు
చరితము లిట్టిట్టి వనుచు ♦ సన్నుతి సేయన్
గరుడోరగామరాసుర
వరులకు బ్రహ్మాదులకును ♦ వశమే తలఁపన్. 79

క. కావున మునివర నాకును
నీవాయుసుతుండు చేయు ♦ హితకృత్యంబున్
భావింపఁ గొఱఁత వెట్టక
యీవొప్పఁగఁ జెప్పఁగొంత ♦ యెఱిఁగింతుఁ దగన్. 80

సీ. సీతఁ గోల్పడి మేము ♦ భూతలం బెల్లను
వెదకుచుఁ గిష్కింధఁ ♦ గదిసి యుండ
మమ్ము నత్తఱిఁ గాంచి ♦ మధురవాక్యంబులఁ
బ్రియము పుట్టంగ సం♦ప్రీతిఁ బలికె
కమలాప్తసూనుండు ♦ కపిసమూహంబుతో
సమ్మతి గొలువంగ ♦ సంధిఁ జేసి
యతిభక్తి నాచేతి ♦ యంగుళీయక మంది
యవలీలతోడుత ♦ నబ్ధి దాఁటి

రక్కసులచేతి బాధలఁ ♦ జిక్కువడక
జనకనందన కేమున్న ♦ చంద మెల్లఁ
దెలియ వినిపించి యత్తన్వి ♦ వలనివార్తఁ
దెచ్చె నీతఁడు మాకును ♦ మెచ్చులొదవ. 81

సీ. తరువులు శైలంబు లీ♦తఁడు దేకయున్నను
పాథోధి దాఁ గట్టు♦వడునె తొలుత
నెగసి కోటలమీఁది ♦ కితఁడు ప్రాఁకక యున్న
లగ్గపట్టఁగఁ జేరు♦లాగు గలదె
దనుజసంఘ మితఁడు ♦ దర్ప మడఁప కున్న
వడి గెల్వవచ్చునే ♦ వాండ్రఁ బోరి
యేపునై సంజీవి ♦ నితఁడు దేకున్నను
సౌమిత్రి బ్రదుకునే ♦ సమరభూమి
నోడయును బోలెనితఁ డొడఁ♦గూడ కున్న
రావణాంబుధి దాఁటంగ ♦ నావశంబె
యనుచు హనుమంతు నెంతయు ♦ నభినుతింప
నయ్యగస్త్యుండు విని యపు ♦ డతనిఁ బలికె. 82

క. శ్రీరామచంద్ర సకల
క్ష్మారమణనతాంఘ్రిపద్మ ♦ సంతతధర్మా
చారుం డగు నీమారుతి
కారయ మీ రాసతిచ్చి ♦ నంతయు నొప్పున్. 83

క. పుడమిదొర తపసులై మీ
రడవికిఁ జని యిపుడు పురికి ♦ నరుదెంచితి రీ
నడుమఁ గలవార్త లన్నియు
నెడఁబక మాయోగదృష్టి ♦ నెఱుఁగుదు మరయన్. 84

క. హనుమంతుఁ డనఘ! తాఁ జే
సినకార్యము మీకు నెఱుఁగఁ ♦ జెప్పఁడు మీరున్
గని విని యెఱుఁగర యొక్కటి
వినుపించెద దాని వినుఁడు ♦ విస్మయ మొదవన్. 85

ఉ. అంబుధిఁ గట్టి లంకఁ గడు ♦ నాగ్రహ మొప్పఁగఁ జొట్టుముట్టి ది
వ్యాంబకవహ్ని చేత నసు♦రావళి నెల్లను మంటఁ బెట్టి ఘో
రంబుగఁ గుంభకర్ణునిశి♦రంబు దురంబున జొత్తువెట్టి వై
రంబున గిట్టి సర్వసుర♦రాజి నుతింపఁగ మీర లుండఁగన్. 86

ఉ. భూవరచంద్ర యత్తఱిని ♦ బోరఁగ నోపక వెచ్చనూర్చుచున్
రావణుఁ డొంటిజిక్కి మఱి ♦ రాత్రి రసాతలలంక యేలు నై
రావణు సంస్మరించుటయు ♦ గ్రక్కున వాఁడును ధీరచిత్తుఁ డై
రావణు వచ్చి కాంచె నను♦రాగ మెలర్పఁగ నప్పు డంతయున్. 87

వ. ఇట్లు పొడఁగాంచుటయు బహుప్రకారంబుల నాదరించి దివ్యరత్నాభరణంబులు గట్టనిచ్చి యగ్రాసీనంబునం గూర్చుండ నియమించిన నతం డత్యుత్సాహంబునం బొంగి రావణున కిట్లనియె. 88

క. ఏమిటికి రాత్రి నన్నును
నీమదిఁ దలఁచుటకు నిపుడు ♦ నినుఁ గాచుట కే
ప్రేమమున నరుగుదెంచితి
నేమివిచారంబు చెప్ప♦వే యని పలుకన్. 89

మత్తకోకిల. నీవు నాకును గల్గి యుండఁగ ♦ నిష్ఠురాస్త్రచయంబుచే
దేవతావలి నెల్ల దోలితి ♦ దీను లై చెడి పాఱనై
రావణాసుర యిప్పు డొక్కదు♦రంబు గల్గెను దాని నే
త్రోవఁ బెట్టెదొ కాక పొమ్మని ♦ త్రోచిపుచ్చెదొ చెప్పినన్. 90

మత్తకోకిల. పాపదూరము గానిమంత్రము ♦ భక్తి చాలనిమైత్రియున్
గోపవర్జము గానిదానముఁ ♦ గూర్మి గల్గనికాంతయున్
ఆప దైనను రానిచుట్టము ♦ నాజ్ఞ మీఱినపుత్త్రకున్
దాపు లేనిరణంబు నేటికి ♦ దానవోత్తమ చూడఁగాన్. 91

మత్తకోకిల. కావఁ బ్రోవఁగఁ జాలుసత్త్వము ♦ గల్గి యాత్మజనంబులన్
బ్రోవనాడినవాఁడు క్రమ్మఱఁ ♦ బుణ్యలోకవిహీనుఁ డై
పోవునంచును బ్రహ్మ చెప్పఁడె ♦ పూర్వకాలమునందునన్
గావునన్ నిను వేఁడుకార్యముఁ ♦ గాఁకసేయక చేయుమీ. 92

క. వినిపించెద నాకార్యము
దనుజేశ్వర చేయవలయుఁ ♦ దద్దయు ననినన్

వినయమున నతనితో డుత
ననియెను మైరావణుండు ♦ హర్షం బొదవన్. 93

ఉ. ఆలములోన వజ్రి నుఱుమాడి, ధనంజయు సేపుమాపి యా
కాలుని గొట్టి కోణపతి ♦ గర్వ మడంచి పయోధినాథునిం
దూలఁగఁ దోలి మారుతము ♦ త్రుళ్ళణఁగించి కుబేరు మిక్కిలిన్
నేలను గూల్చి శూలధరు ♦ నీటుగఁ జేసితి వద్భుతంబుగన్. 94

ఉ. తోలితి వెల్లదేవతల ♦ దూరగఁ బాఱఁగ విక్రమంబుగన్
వ్రాలితి వబ్జసూనుహరి ♦ వాసుకికంకణులట్లు పేర్మితో
నేలితి వెల్లలోకములు ♦ నెవ్వరు మార్కొనకుండ ధీరతన్
జాలితి వెంతయున్ దనుజ♦సంఘముఁ బ్రోవఁగ రావణేశ్వరా. 95

చ. కటకట! యిట్టినీకు నొక♦కార్యము పుట్టఁగ రావణేశ! ధూ
ర్జటి యెదిరించెనో కమల♦సంభవుఁ డగ్గెనో విష్ణుదేవుఁ డు
త్కటపటుకోప మెత్తి వడిఁ ♦ గ్రాలుచు వచ్చెనొ కాక యిప్పు డే
మిటికిని నన్నుఁ బోరుటకు ♦ మిన్నక యెవ్వఁడు గ్రొవ్వఁ జెప్పవే. 96

క. చెప్పిన నామాయలచేఁ
గప్పును బ్రహ్మాండ మంధ ♦ కారము దోఁపన్
దప్పించి యెందుఁ బోయిన
నొప్పింతును బరగ నీకు ♦ నుల్లం బలరన్. 97

క. నావుడు నామాటలకును
భావంబున మెచ్చి పొంగి ♦ ప్రస్ఫుటముగ మై
రావణుతో డుత సప్పుడు
రావణుఁ డిట్లనియె రామ! ♦ రవికులతిలకా! 98

సీ. దశరథుపంపుఁ ♦ దపసివేషంబులు
ధరియించి జనకనం ♦ దనయుఁ దాను
సౌమిత్రి గొలువఁగఁ ♦ జనుదెంచి రఘురాముఁ
డడవులలో నున్న ♦ యవసరమున
మనశూర్పణఖ వోయి ♦ తనుఁ గోరుటయు దాని
నాసికావిచ్ఛేద ♦ నంబు సేయ

నందుకై ఖరదూష♦ణాదులు మడసిన
నలఁగి మాయలు పన్ని ♦ యతనిదేవి
లంక కేఁ దెచ్చి మిగుల ని♦శ్శంక నుండఁ
బలవరించుచు జగమెల్లఁ ♦ గలయ వెదకి
యంత నేఁ దెచ్చు టంతయు ♦ నతఁ డెఱింగి
యాగ్రహంబునఁ గిష్కింధ ♦ కరిగి యపుడు. 99

శా. దేవేంద్రాత్మజు వాలిఁ జంపి కపిరా♦డ్దేశంబు పాలింప సు
గ్రీవుం బట్టముఁ బ్రీతిఁ గట్టి సారిదిం♦గీశౌఘముల్ గొల్వఁ బా
రావారం బవలీల దాఁటి కడు దు♦ర్వారంబునన్ లంక వా
పోవం గోటలు లగ్గపట్టి మఱియున్ ♦ భూరిప్రతాపంబునన్. 100

సీ. అహితజయోపాయు ♦ నతికాయు విస్ఫుట
సాంద్రమదోన్మత్తు ♦ నింద్రజిత్తు
సంగ్రామకేళీవి ♦ చక్షు విరూపాక్షు
ఘోరసత్వసుపర్ణుఁ ♦ గుంభకర్ణు
నఖిలజీవాంతకుం ♦ డైనదేవాంతకు
ఘనపరాక్రమధాము ♦ ఖడ్గరోము
చిరబాహుబలగర్వ ♦ జిహ్వు విద్యుజ్జిహ్వు
రమణీయవిఖ్యాతు ♦ రశ్మికేతు.
మహితవిక్రమసప్తఘ్ను ♦ మకరదంష్ట్రి
నగ్నికేతు మహాపార్శ్వు ♦ నగ్నిపర్ణు
వజ్రకవచుఁ బ్రహస్తుని ♦ వజ్రదంష్ట్రి
నీఱుఁ జేసెను బాణాగ్ని ♦ నిండ నెఱపి. 101

క. మఱియును బవరములందును
గఱ కెక్కినయట్టి దైత్య ♦ గణముల నెల్లన్
బఱపుటయు నొంటిబడి యీ
తఱి నాకును నిన్నుఁ బ్రీతిఁ ♦ దలఁపఁగవలసెన్. 102

క. భీమప్రతాప నిన్నును
నామదిఁ దలఁచుటకు నిపుడు ♦ నావగ దీఱెన్

రాముని నాతనితమ్ముని
నీమాయలు వన్ని చంపు ♦ నిష్ఠురవృత్తిన్. 103

వ. అని యిట్లు చెప్పి విభీషణుండు మిమ్ముం గలసిన తెఱంగును జెప్పిన విని మనంబున
నొండొకసేపు చింతించి మైరావణుండు రావణున కిట్లనియె. 104

క. మానుగను మాతృగర్భ
స్థానమునం దజుఁడు వ్రాయు ♦ చందము దక్కన్
దా నింతవాఁడ ననుకొన
గా నెటువలె వచ్చు నెట్టి ♦ ఘనులకు నైనన్. 105

క. ఇనకులుల దాశరథులను
మనుజులు గాఁ దలఁచి యల్ప♦మతి వై చని నీ
తను నేల దెచ్చి తక్కట!
దనుజేశ్వర! కార్యమెల్లఁ ♦ దప్పెం గదవే. 106

చ. పరులకు నవ్వుపట్టు తన ♦ బంధుజనంబుల కెల్ల నింద య
స్థిరముల కాలయంబు కడు ♦ సిగ్గులచేటున కాస్పదంబు స
త్పరమముతోఁ బ్రన గాక కడు ♦ భాసురకీర్తికి మూలహాని యె
వ్వరికిఁ బరాంగనం గలియ ♦ వర్తనయే బల మెంత గల్గినన్. 107

సీ. కరుణాకటాక్ష మే ♦ ఘనునికన్నుల నుండు
దాక్షిణ్య మేపుణ్యుఁ ♦ దగిలి యుండు
సత్య మేప్రభువాత్మ ♦ నిత్యమై యుండును
శాంత మేధన్యుని ♦ చెంత నుండు
నమృతవాక్యంబు లే ♦ యధిపుజిహ్వను నుండు
నుపకార మేధన్యు ♦ నూహ నుండు
దాన మేబలియుహ♦స్తమునఁ బాయక యుండు
మాన మేయనఘుని ♦ నెమ్మది వసించు
నతని జయలక్ష్మి చేకొను ♦ నలఘుమహిమ
సకలలోకంబు లెల్లను ♦ సన్నుతింప
నాయురారోగ్యసంప ♦ త్కరాభివృద్ధి
మీఱి యుండుట యద్భుతం ♦ బే తలంప. 108

క. ఈవిధిఁ జరించు పుణ్యుఁడు
గావున జయలక్ష్మి నతఁడు ♦ గైకొనఁగా నీ
కీవిధమున వ్యధనుండం
గావలసెం గాదె కూర్చిర ♦ కర్మముకతనన్. 109

క. సురలం బ్రోవఁగ దానవ
వరులం దనదివ్యబాణ ♦ వహ్నిని గాల్పం
బరమాత్ముఁ డైనవిష్ణుఁడు
నరుఁ డై జనియించె రామ ♦ నామం బలరన్. 110

ఉ. రాక్షసలోకనాథ! రఘు ♦ రాముని నాజి నెదిర్చి గెల్వ ఫా
లాక్షుని నమ్మరాదు విను ♦ మాగిప్రియా మెప్పుగు సీత ముందుగా
నక్షయదివ్యరత్నకన ♦ కాంబరరాజిని గాన్కఁ గొందు నీ
వీక్షణమందు నేగి కను ♦ మెంతయు నాతనిపాదపద్మమున్. 111

క. శరణంబు వేఁడితేనియుఁ
గరుణారస మొప్ప నిన్నుఁ ♦ గాచును జంపం
బరికింపఁడు రఘురాముని
సరి గలరే లోకములను ♦ జర్చింపంగన్. 112

వ. అని యుపదేశించిన నతండు తొలుత మనంబునం జనఁగొని యున్నకోపంబు ముప్పిరిగొనఁ బదిముఖంబులం గలకన్నుల నెఱమంటలుప్పతిల్ల వీక్షించి యిట్లనియె.

ఉ. ఇత్తునె సీత భీతి నిటు ♦ లేటికిఁ బల్కెదు పందవై వడి
న్నిత్తఱి రామలక్ష్మణుల ♦ యే పణఁగించి కృతాంతుఁ జేరఁగా
మొత్తి రణంబులోపలను ♦ మొగ్గినదైత్యులనెల్లఁ గొందు నే
వత్తునొ కాక నామనము ♦ వాంఛితముల్ సమకూరఁ జూడరిన్. 114

క. ఇచ్చట నిసుఁ దలఁచినపని
మెచ్చఁగఁ జేసితివి చాలు ♦ మెల్లన నిఁక నీ
వచ్చినత్రోవనె క్రమ్మఱ
విచ్చేయుము వలవ దిచట ♦ నెఱచెద ననినన్. 115

ఉ. రావణ చిత్తగింపుము దు ♦ రంబునఁ గన్గొన నాకు భీతి నే
లావుఁ జలంబు పేర్మిసక ♦ లంబు నెఱుంగనె బుద్ధిఁ గాంతు నా

భావములోనఁ దోఁచుటకుఁ ♦ బలికితి నంతియె కాక పోయి యో
ధావళి మెచ్చ నీరిపుల ♦ నందఱఁ జంపెదఁ గోప మేటికిన్. 116

క. కావున నామాయలచే
భూవరులం గొంచు నాదు ♦ పురి కేగి మహా
దేవికిని భద్రకాళికి
రావణ బలియిత్తు నీకుఁ ♦ బ్రియదం బెసఁగన్. 117

క. ననుఁ బంపు మీక్షణంబునఁ
జని కార్యముఁ జక్కఁబెట్టి ♦ చతురత మెఱి నే
నినుఁ గాన వత్తు ననవుఁడు
దనుజేశ్వరుఁ డతనిఁ బంపెఁ ♦ దగఁ బ్రియ మెసఁగన్. 118

వ. అని రావణువలనియవ్వార్త యంతయు నెఱింగి వేగులవారు మీరు రణశ్రమంబున నిద్రాసక్తులై యున్న సమయంబున విభీషణుపాలికిం బోయి రావణమైరావణుల మాటలు సకలంబునుం జెప్పిన విని మనంబులోపల భీతిల్లి యతండు సుగ్రీవాంగద పనసనలనీలాంజనేయజాంబవదాదులతో ని ట్లనియె. 119

క. నృపతులు నిద్రం జెందిరి
కపటము పుట్టె నని తెలుపఁ ♦ గా రా రెండుం
గపులార! మనకు నిప్పుడు
విపరీతపువార్త వచ్చె ♦ వింటిరె దానిన్. 120

క. సుతబంధుమిత్రకోట్లును
జతురంగబలంబు దనుజ ♦ సంఘము నట్టుల్
హతమైనను దా నొక్కఁడు
గతి చెడియును రావణుండు ♦ గర్వము పేర్మిన్. 121

క. పాతాళలంక యేలెడు
నాతని మైరావణాఖ్యు ♦ నాత్మఁ దలంపన్
బ్రీతిని జయ్యన నతఁ డేను
నే తెంచి దశాస్యుఁ గాంచె ♦ నెంతయుఁ గడఁకన్. 122

ఉ. కాంచిన రావణుండు తన ♦ కార్యముభావము గానఁ జెప్పి పా
ర్థించి దినేశవంశజులఁ ♦ గృత్రిమలీలలఁ జంపు మందుఁ బు

త్రెంచిన పచ్చివాఁడేఁట ప్ర ♦ తిజ్ఞ చలంగను నిల్వ నొడఁగె భా
వించఁగ రాదు వాని నొక ♦ వేషము దాల్చి నేను నేఁడుఁగన్. 123

క. మనలోన మనకుఁ గలహము
పెనుపంగా నేర్చు మిత్రి ♦ భేదము పుట్టన్
ఎనమండ్రిలోనఁ బదుగుర
గనుమాయల మొఱఁగి తివియఁ ♦ గా నేర్చుఁ దగన్. 124

ఉ. చెప్పఁగరానిమాయల వి ♦ చిత్రప్రకారపుళు దాల్చి యంగ నాఁ
డెప్పుడు వచ్చునో యిటకు ♦ నేమఱి యుండినఁ గార్య మీడునుం
దప్పదుఁ గాన రాఘవులఁ ♦ దద్దయుఁ గాచుమి ఫలము నొల్లకన్
జొప్పడఁ జెప్పఁడా తెలియ ♦ సూర్యసవర్ణముఖా ! నాప్రభున్. 125

మ. దినవాథాత్మజుఁ డాంజనేయుని లస ♦ త్ప్రీతిఁ జిగంబూచి ను
న్నను సౌమిత్రికి మారుఁ బ్రాణము లొసఁ ♦ గన్నాలోన్నిస్త్రాక్షి చినే
వనఘా! నేఁడును నీవు కాక కలఁడే ♦ యంభోజమిత్రాంశసం
భవులం బుణ్యుల రామలక్ష్మణులఁ గా ♦ వ న్నొక్కఁడుం దాస్యుఁడున్. 126

మ. పరమార్థంబుగ నీవిభీషణుఁడు దాఁ ♦ బల్కెన్ మహిం జిరస్థ
మరిచందంబున నుండు టొప్పు వెస ♦ న్నానాసురానీకముచే
ధరణీశుల్ మృతిఁ బొందకుండఁగ జయో ♦ త్సాహంబునం గాంచి గా
చిరకీర్తుల్ విలసిల్లవే యనుటయున్ ♦ శీఘ్రంబునన్ ధీరుఁడై. 127

శా. నక్షత్రగ్రహపజ్జ్కులో విపదవి ♦ న్యస్తంబులై యొప్పఁగా
నక్షీణస్ఫుటసత్త్వుఁడై పెరిగి బ్ర ♦ హ్మాండంబావరణుల్ మీఱుచున్
రక్షోనాయకు మిమ్ము లక్ష్మణుఁ గనేం ♦ దస్త్రిశేణాలన్ లానుగా
దక్షుండై ఘనవాలవ్రసము జగ ♦ త్ప్రాణాత్మజుం డిట్టిగన్. 128

క. కరువలితనయునిఁ బాదప
చరులెల్లను బొగడి రాత్మ ♦ సంతోషమునన్
సుర లప్పుఁడు పుష్పవర్షముఁ
గురియించిరి దివిని నుండి ♦ గొబ్బునఁ బరవన్. 129

l. వరుసతోఁ డుత నవ్వాల ♦ వస్త్రమునకుఁ
బరిహరివర్తించి రయ్యెడ ♦ భయము లేక

యుఱ్ఱసూనుండు నారావ ♦ ణానుజుండు
సమ్మదంబున నొక్కొక్క ♦ జామునందు. 130

క. "చాలబలజాలబలయో
పాలంబులచారు" యనుచుఁ ♦ బదిలముతోడన్
మేలుకొనంగాఁ బిలుచుచుఁ
గాలాచక తిరుగుచుండ్రి ♦ ఘనసత్త్వమునన్. 131

వ. అక్కడ నైరావణుండు. 132

క. అంతటఁ దనపురికిని జని
యంతఃపురమందు నొక్క ♦ యనువగుచో నే
కాంతమున నుండి తనకుల
కాంతను మాతంగిఁ బిలువఁ ♦ గాఁ బంపుటయున్. 133

ఉ. అన్నువకౌనుసీఁగ యసి ♦ యాడఁగఁ బయ్యెద పిక్కటిల్లుచున్
జన్నులు తొంగలింప మరు ♦ సానను దిద్దినరూపులో యనన్
గన్నులు బిత్తరింపఁ గను ♦ గం దొకయించుక లేక తిన్ననై
పున్నపుఁజందురినొప్పిదముఁ ♦ బోలెడుమోమున నవ్వుదేరఁగన్. 134

ఉ. మారునిమోహనంబునకు ♦ మాడిక్కని బ్రాణము లైదు నున్నబం
గారపుబొమ్మకీతిఁ దొలు ♦ కారుమెఱుంగులప్రోకభంగి శృం
గారరసంబునం దొలచి ♦ కట్టినపువ్వులయెత్తుభాతి న
న్నీరజగంధి వచ్చి తగ ♦ నిల్చెను భీతిని భర్తముందటన్. 135

1. అతివ యిట్లు నిలిచి ♦ యల్లన మోమెత్తి
మగనిదిక్కుఁ జూచి ♦ మనములోన
వగచి మిగుల దీన ♦ వదన యైపలెక్కను
వడఁకుకొనుచు నోరు ♦ పడియు లేక. 136

తే. కన్నుల వాడుదోఁచినది ♦ కాంతిఁ దొఱంగిన దానసంబు మే
నున్నతి చాలఁ దక్కినది ♦ యొప్పక యున్నది గర్వరేఖ పై
కొన్నది మేన లక్ష్మి మదిఁ ♦ గుందుచునున్నది నీకు నేల నా
కన్నియుఁ జెప్పవే తెలియ ♦ నాత్మ గలంగెడు జీవితేశ్వరా! 137

క. అన విని మాతంగిని గనుఁ
గొని మైరావణుఁడు పలుకెఁ ♦ గోమలి నీతున్
మనమున బెగడఁగ నేటికి
విను మొకకార్యంబు తెఱఁగు ♦ వినుపింతుఁ దగన్. 138

ఉ. రాముని మోసపుచ్చి యభి ♦ రాముని సీతను గొంచు వచ్చి లం
కో మదిఁగుంద మర్కటులు ♦ గొల్వ నతండును లంకఁ జొచ్చి సం
గ్రామములోన దానవని ♦ కాయము నెల్లను వీటిఁ బుచ్చెనన్
దీమసమెల్లఁ దక్కెఁ దన ♦ డెందములోపల నుమ్మలించుచున్. 139

క. నను నిపుడు రావణాసురుఁ
డనురక్తిం దలఁప నచటి ♦ కరిగితి నరుగన్
ననుఁ బెద్దఁజేసి యాతఁడు
తనకార్యము సెప్పి నాకుఁ ♦ దగులము సేసెన్. 140

క. కావునను మొఱఁగి దశరథ
భూవరతనయులను నాదు ♦ పూనిక దక్కన్
ఈవేళఁ దెచ్చి కాళిక
కే (వొ)ప్పన చేతుఁ దలఁక ♦ కిమ్ముల దరుణీ. 141

చ. అన విని కీలుబొమ్మగతి ♦ నంబుజలోచన బిట్టు గూలి మే
దిని బడి మూర్ఛ నొంది తను ♦ దెల్పఁగ మెల్లన సేద దేఱి యు
ద్దనుజవరేణ్యుఁ జూచి మది ♦ తల్లడ మందుచు గద్గదస్వరం
బునఁ గనువిచ్చి పల్కెఁ దన ♦ బుద్ధిని దోఁచిన కార్యసిద్ధసుల్. 142

చ. కటకట! యేటి కయ్య యప ♦ కారము వృత్తిఁ గదయ్య ప్రాణసం
కట మగుపూనికెం దగవు ♦ గాదన కిట్లు సహింతు రయ్య నీ
పటుతరబుద్ధి యేల భువి ♦ పాలుగఁ జేసితి వయ్య నేఁడు నా
కిటువలెఁ జేటువార్త విన ♦ నేటికిఁ జెప్పితి వయ్య వల్లభా! 143

చ. చదువులు గొంచు సోమకుఁడు ♦ సాగర ముద్ధతిఁ జాఱి చొచ్చినన్
వదలక మీనమై కినిసి ♦ వారిధిలోపల వాని జంపి య
చ్చదువులు గ్రమ్మఱన్ గమల ♦ జాతుని కిచ్చిన యాదిదేవునిన్
సదమలమూర్తి దైత్యకుల ♦ సంహరు రాముఁడుగా నెఱుఁగుమీ. 144

చ. బలిమిని దేవదానవులు ♦ పాలసముద్రముఁ ద్రచ్చుచోట న
గ్గలికకు మందరాచలము ♦ గ్రక్కునఁ గ్రుంగిన కూర్మరూప మై
యలవడ నుబ్బ నెత్తినకృ♦పాంబుధి నవ్యయు నాదివిష్ణునిన్
జలజదళాక్షు నచ్యుతుని ♦ శౌరిని రాముఁడు గా నెఱుంగుమీ. 145

చ. అనుపమలీల భూమిఁ గన♦కాక్షుఁడు గొంచు రసాతలంబుఁ జొ
చ్చినను వరాహరూపమున ♦ శీఘ్రగతి వానిని ద్రుంచి దేవతల్
దనుఁ గొనియాడఁ దొంటిగతి ♦ ధారిణి నిల్పినయట్టిదేవునిన్
సనకసనందనాదిమునిసన్నుతు ♦ రాముఁడు గా నెఱుంగుమీ. 146

చ. సకలము విష్ణుదేవుఁ డని ♦ సన్నుతి సేసెద వంచు నాహిర
ణ్యకశిపుఁ డాత్మజుం గినిసి ♦ నంతటిలో నరసింహరూప మై
ప్రకటవిచిత్రఘోరనఖ ♦ పఙ్క్తిని వానిని జీఱినట్టి పా
వకశతకోటితుల్యు బుధ♦వత్సలు రాముఁడు గా నెఱుంగుమీ. 147

చ. త్రిదశులఁ బాఱఁదోలి బలి ♦ తేజముతో దివి నేలుచుండ న
య్యదనున గుజ్జురూపమున ♦ నాతనిఁ గాంచి రసాతలంబునన్
ముదమున నుండఁ జేసి తన ♦ మూర్తి జగంబులఁ బిక్కటిల్ల స
మ్మదమున నుండు దేవు నల ♦ మాధవు రాముఁడు గా నెఱుంగుమీ. 148

చ. మునికి జనించి రాముఁ డన ♦ మూర్తి వెలుంగఁగఁ గార్తవీర్యునిం
దునిమి ధరిత్రి విప్రులకుఁ ♦ దోర్బలశక్తిని ధారవోసి య
త్యనుపమధీరుఁ డైనపరు ♦ నాగమసన్నుతపాదపద్మునిన్
ఘనకరుణాకటాక్షుఁ ద్విజ♦గత్పతి రాముఁడు గా నెఱుంగుమీ. 149

వ. వెండియు నొక్కరహస్యంబు పెద్దలు చెప్పినవిధంబునఁ జెప్పెద నాకర్ణింపుము.

చ. పలుమఱు రావణాసురుని ♦ బాధల కోర్వక యుల్లసిల్లుచున్
దలఁకుచు దుఃఖవార్ధి నహి ♦ తల్పము పై శయనించు దేవునిన్
జెలువుగఁ గాంచి విన్నపము ♦ చేసిన నాతఁడు వాని బ్రోవఁగా
జలజహితాన్వయంబునను ♦ సంభవ మయ్యెను రామనృపుం డనన్. 151

క. సురలెల్ల నపుడు పాదప
చరు లై జనియించి రధిక ♦ సత్వములలోన్
దురమునను వాని గెల్వఁగఁ
దరమే బ్రహ్మాదులకును ♦ బలహీయఁగన్. 152

క. కారణపురుషుఁడు లోకా
ధారుఁడు కరుణాకరుండు ♦ దనుజాంతకుఁ డా
శ్రీరాముఁడు నీ కాతని
మైరావణ! చెనకితేని ♦ మనరా దెందున్. 153

క. వడి మ్రాను విఱిచి మీఁదికిఁ
బడఁదివ్వుచుకొనంగఁ దలఁచు ♦ పాలసుభంగిన్
కడుఁ బోరి రాముబారికేఁ
దొడిబడఁ జూచెద వి దేల ♦ దుర్మతి వృత్తిన్. 154

క. జననాథునకును నీకును
మనమునఁ దలపోయ హస్తి ♦ మశకాంతరముల్
విను మెఱుఁగ కేల పోయెద
వనినన్ విని యతఁడు వలికె ♦ నంగనతోడన్. 155

గీ. ఏల చెప్పెదు నీ వింత ♦ జాలిపడుచు
నేను విన్నాఁడ మదినిండ ♦ నీకుమున్న
యాదివిష్ణుండు రఘురాముఁ ♦ డౌట సురలు
మర్కటోత్తము లగుటయు ♦ మధురవాణి. 156

చ. దనుజవరేణ్యుఁ డిష్టుఁ డని ♦ తద్దయు నన్నొగి గారవించినన్
వనరుహమిత్రవంశజుల ♦ వావిరిఁ జంపెద నంచు శూరతన్
బనివడి వచ్చి యింక మగ ♦ పాడి దలంకఁగ నీతిశాస్త్రముల్
వినినను నవ్వరే యకట! ♦ వీరజనంబులు నన్ను మేదినిన్. 157

క. ఈకాయము నిజ మని యొరు
దూఁకొని విడనాడి కాంచు ♦ దుర్గతి మేలౌ
కాకుత్థ్సుచేతఁ దెగినను
వైకుంఠపదంబు మేలౌ ♦ వారిజనేత్రా! 158

క. కావున నాదుప్రతిజ్ఞయు
రావణునిచలంబుఁ దక్కి ♦ రయమునఁ జని నే
నావసుధేశుని దెచ్చెద
నీ వేగము లోని కనిన ♦ నెఱి దూలంగన్. 159

గీ. కమ్మకస్తూరి చెకుళ్లలఁ ♦ గరఁగి జాఱఁ
జన్నుగవమీఁదిపయ్యెద ♦ చంగలింప
నడుగుదమ్ములు మిక్కిలి ♦ తడబడంగ
నరిగె లోనింటి కడలుచు ♦ నలరుఁబోఁడి. 160

వ. అని చెప్పఁ దరువాతివృత్తాంతం బె ట్లని యడిగిన. 161

చ. యవనకళింగవంగమగ ♦ ధాంధ్రపుళిందదశార్ణకోసల
ద్రవిడవిదేహకుంతలవి ♦ దర్భయుగంధరభోజమేదినీ
ధవవరమంత్రివర్గనిర ♦ తస్తుతచారుకవిత్వకారస
త్ప్రవిమలవాగ్విలాసఘన ♦ బంధురకాండవవంశవర్ధనా. 162

క. రామాంబికామనోహర
రామాజననికగనూత్న ♦ గతిరాజ లస
ద్రామానుజమతసుప్రత
రామానుజకీర్తిహార ♦ రసికవదాన్యా. 163

మాలిని. సుకవిజనమహీజా ♦ శుద్ధసత్కాంతిరాజా
ప్రకటమతిఫణీంద్రా ♦ భవ్యభోగామరేంద్రా
సకలగుణసముద్రా ♦ సంతతైశ్వర్యభద్రా
వికచకమలనేత్రా ♦ విద్విషద్ధ్వాంతమిత్రా. 164

గద్యము.—ఇది శ్రీమదీశ్వరవరప్రసాద కవితాధురీణ సకలశాస్త్ర
ప్రవీణ సుకవిజనమిత్ర సర్వయామాత్యపుత్త్ర
మాడయనామధేయప్రణీతం బైన హైమావ
ణాపరిణయంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

మైరావణచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

శ్రీపతిసంభృతవరకరు
ణాపూరవిశేషలబ్ధ ♦ నవగుణమూర్తీ
రూపవతీజననవసుమ
చాపా లేజెర్లయప్ప ♦ సచివునిగోపా. 1

వ. అక్కులశోద్భవుండు రామభద్రున కిట్లనియె నాసమయంబున మైరావణుండు దృశ్యాంజనాకర్షణంబులును, వాదవశ్యవయస్స్తంభనంబులును, భృగుమతభేతాళమతంబులును, నింద్రజాల మహేంద్రజాలంబులును, పరకాయప్రవేశ కామరూపగమనంబులు నాదిగాఁగల వివిధవిద్యలు దనకు సాధనంబులుగా నలవరించుకొని బహుదివ్యశస్త్రంబులు ధరియించుకొని తనప్రధానులయందుఁ గపటమాయోపాయంబులం బ్రచండులైనసూచీముఖ ఘటకుల రావించి యవ్విధం బెఱిఁగించి వారును దానుం గూడుకొని చనునట్టియెడ. 2

క. సురగాలి యెదురు వీఁచెను
వల డొక్కటఁ గూఁక వెట్టె ♦ వసుమతి వణఁకెన్
ఉరగంబులు పొడచూపెను
హరిణసమూహంబు త్రోవ ♦ కడ్డము దాఁటెన్. 3

గీ. ఎడమనుండి పాల ♦ కుడికి సేతెంచెను
బసిడికంటి వీఁచె ♦ బయలు రొప్పె
విఱిగి పడియెఁ దరువు ♦ దొరలుచు ధరమీఁద
గుండె లవియ మింటఁ ♦ గొఱను దోఁచె. 4

క. మఱియును దుశ్శకునంబులు
తఱచుగఁ బొడచూప, వానిఁ ♦ దలఁపక యే క్ర
చ్చఱ హనుమంతుఁడు వెట్టిన
గుఱి గడచినతోఁకకోట ♦ కును డగ్గరగన్. 5

చ. కలరవగృధ్రఘూకశుక ♦ కాకపికాదివిహంగభీమసం
కులముల నొప్పుచున్న యొక ♦ కుంజగుహాంతమునందు ధీరతన్
నిలిచి నిశాచరేంద్రుఁ డతి ♦ నిర్దయుఁ డప్పుడు కృత్రిమంబు లి
మ్ములఁ దలపోయుచున్ ఘుటకు ♦ మోముఁ గనుంగొని పల్కె నెంతయున్. 6

చ. తరుచరు లేమి చేసెదరొ ♦ తామరసాప్తకులాబ్ధిచంద్రు లే
సరవిని నున్నవారొ దను ♦ జప్రభుతమ్ముఁడు నావిభీషణుం
డరయుచు నెందు నుండెఁ జని ♦ యంతయు నీ వొగిఁ గాంచి వేగమే
మర లిట కేగి రమ్మనుచు ♦ మన్నన నంపిన వాఁడు నంతటన్. 7

క. అల్లనఁ గపివేషముతో
బల్లిదుఁడై పోయి కోట ♦ పరికించి మదిం
దల్లడ మందుచు రాక్షస
వల్లభుతోఁ దిరిగి పోయి ♦ వాఁ డిట్లనియెన్. 8

ఉ. దేవ! నిశాచరేంద్ర! జిత ♦ దేవగణేశ్వర! చిత్తగింపు నేఁ
బోవుట కేటి కొక్కకపి ♦ పుంగవుఁ డాహనుమంతుఁ డెందు దై
త్యావళి జేగఱుండ వసు ♦ ధాధిపచంద్రుల కీశసేనకున్
డా వలయంబు గాఁగ భయ ♦ దం బగువాలపుఁగోట వెట్టినన్. 9

క. అనుపమ మగునక్కోటను
బనివడి యొక్కొక్కజాము ♦ బలసంపదలన్
దనుజాధీశ్వరుతమ్ముఁడు
వనజాప్తసుతుండు ప్రహరి ♦ వర్తించునెడన్. 10

క. ఉడుమండలంబుదాఁకను
వడి నేగితిఁ గోట దాఁట ♦ వచ్చునొ యంచుం
గడ తెగక యంతకంతకుఁ
బొడవయ్యెను నాకు దాఁటి ♦ పోరా దయ్యెన్. 11

చ. అనవిని నేత్రకోణముల ♦ నగ్నికణంబులు రాల నుగ్రుఁడై
దనుజవరేణ్యుఁ డాఘటకుఁ ♦ దప్పక చూచి మనంబులోపలన్
వనరుచు భీతిఁ బొంది కపి ♦ వాలపుఁగోటొకయద్భుతంబుగాఁ
జెనఁటి! దురాత్మ! యిట్లు కడుఁ ♦ జెప్పెద వేటికి నాకు నాన్పుకున్. 12

చ. ఎలమిదలిర్ప సూచిముఖుఁ ♦ డిట్లని పల్కెను రాక్షసేంద్ర! నీ
యలఘుతరప్రతాపమున ♦ నాజిని గెల్చితి లోకపాలురన్
బలువిడి సప్తశైలములు ♦ బంతులకైవడిఁ బట్టి యాడితిన్
వల నగుమర్కటాధముని ♦ వాలపుఁగోటది నాకు సత్తమే. 13

క. ననుఁ బంపు మీక్షణంబున
వనచరకీటంబువాల ♦ వప్రము దునియం
గను గన్నపెట్టి యటు చని
దిననాయకకులుల నిటకుఁ ♦ దెచ్చెద ననినన్. 14

క. సూచిముఖు నపుడు కరుణా
లోచనుఁడై చూచి నాదు ♦ లోకములోనన్
నీచను విచ్చెదఁ దె మ్మిట
కేచందమునందునైన ♦ నినవంశజులన్. 15

చ. అని యిటు గారవించి తగ ♦ నంపిన వాఁడును నేగి యంజనా
తనయునివాలవప్రమటు ♦ డగ్గరి త్రిమ్మరి చూచి మిక్కిలిన్
మనమునఁ జోద్య మంది తన ♦ మానుష మూఁతగఁ జేసి ధాత్రి ము
ఱ్ఱనఁ దగఁ గన్నపెట్టె నల ♦ కోమలభంగిని వేయుకోత్రముల్. 16

గీ. ఇట్లు కన్నపెట్టి ♦ యిక్క చక్కఁగఁ ద్రవ్వి
లోని కేగుఁ గాక ♦ నే నటంచుఁ
గడఁకతోడఁ ద్రవ్వఁ ♦ గడ శేక యావాల
వప్ర మచట నున్న ♦ వాఁడు భ్రమసి. 17

క. అరుదుగఁ బదియోజనములు
ధరఁ గ్రిమ్మఱ లోఁతుఁ బరపుఁ ♦ ద్రివ్వుచు నచటన్
గరువలితనయునివాలముఁ
బరికించి నిశాచరుండు ♦ భావములోనన్. 18

క. జగతీతలంబుఁ ద్రిప్పఁగ
మొగ మోర్చుంగాక యంచు ♦ ముట్టుదు నింకన్
నగచరునివాలమధ్యముఁ
దెగఁ ద్రవ్వకపోదు ననుచు ♦ ధీరతతోడన్. 19

గీ. మొరయుకొనుచు గూచి ♦ ముఖుఁ డంతలోపలఁ
దగరు చేరి కొండఁ ♦ దాఁకుభంగి
మానితఘనవజ్ర ♦ మయ మైనకపితోఁక
మోరచాపి తాఁక ♦ ముక్కు విఱిగె. 20

ఉ. భూవర! యిట్లు నాసికము ♦ పోయిన రక్తముచేత బ్రింగుఁడై
జీవులుఁగొండచందమునఁ ♦ జెయ్వులు దక్కి నిశాచరుండు వా
పోవుచు లోన సిగ్గుఁ దల ♦ పోయుచు వచ్చినత్రోవ నేగి మై
రావణుఁ గాంచి మ్రొక్కి కడుఁ ♦ గ్రమ్మినభీతిని బల్కె నంతయున్. 21

చ. ఘటకునిమాట నిశ్చయము ♦ గా దనవచ్చునె రాక్షసేంద్ర! మ
ర్కటపతితోఁకకోటతుద ♦ గానఁగ నోపక నేను ముక్కునన్
గిటివిధమొప్ప భూమి తల ♦ క్రిందుగఁ గన్నము చాలఁదీర్చి యం
తటఁ జనుచోటఁ గ్రమ్మఱను ♦ దారుణవాలపుఁగోటఁ గాంచితిన్. 22

గీ. కాంచి దానినడుమ ♦ ఖండింతు ననిపూని
వీఁకఁ దాఁక ముక్కు ♦ విఱిగిపోయె
నెన్నఁ డిట్టిదాని ♦ నెఱుఁగ నేమనిచెప్ప
వచ్చు హనుమవాల ♦ వజ్రమహిమ. 23

చ. పనివడి యేటికిన్ మనకుఁ ♦ బాకుడిబండ్లకుఁ గాళ్లు సాఁపఁగా
వినుము నిశాచరేంద్ర యొక ♦ విన్నప మొక్కటి పత్త్రికంఠుఁ డే
వననిధిఁ గూలె నేమి జన ♦ వల్లభు లేవిధిఁ బోయి రేమి వ
చ్చినగతి దప్పకుండఁగను ♦ శీఘ్రము వెళ్లుట మేలు నావుడున్. 24

ఉ. ఓరి దురాత్మ! నాయెదుర ♦ నోటమితో మును మించి శూరతన్
బీరము లాడి యున్న దఱి ♦ భీతిని బల్కెదు పందవై చెడిన్
వారక సప్తశైలములు ♦ వస్రిములైన నగడ్తలందు న
వ్వారిను లేమునైన జన ♦ వంద్యులఁ దెచ్చుట నాకసాధ్యమే. 25

క. అని కడురోషావేశం
బున వాని నదల్చి తన్నుఁ ♦ బోనివ్వక చు
ట్టినకాలపాశ ఘనబం
ధనములు ద్రెంపేరేపుచున్నఁ ♦ డా నొక్కఁడున్. 26

క. మాయావిభీషణుం డై
వాయుతనూభవునివాల ♦ పద్రముక డకున్
డాయంగఁ బోయి మాయో
పాయంబులు మనములోనఁ ♦ బరికించుల తిన్. 27

క. కర మర్థి నిజవిభీషణుఁ
డరయుచు నటవచ్చి కోట ♦ యవ్వలి కరుగన్
దురితాత్ముఁ డగుచు నవ్వల
నరిగి మరుత్తనయుఁ గాంచి ♦ యతఁ డిట్లనియెన్. 28

చ. కరువలిపుత్త్రి! యేమఱకు ♦ కంజహితాన్వయుఁ డెల్లసేనలన్
బరమసుఖంబునన్ నిదుర ♦ పంపువు సేయును సూర్యనాగు భా
స్కరుఁ డుదయించు నింక నఱ ♦ జామున నంతటఁ బత్త్రిఁ గాంచినన్
దురమున రాఘవుండు వెసఁ ♦ ద్రుంచును నీకును గీర్తి దక్కమన్. 29

క. శరణాగతవత్సలు లతి
తరుణారుణకోటినిభులు ♦ దశరథసుతు లే
పరిణయమున నుండుదురో
కరుణాకర! యేను వారిఁ ♦ గనివత్తుఁ దగన్. 30

సీ. అని యిట్లు పలుకంగ ♦ ననఘ! మైరావణు
మాయఁ గానఁగలేక ♦ వాయుసుతుఁడు
నొక్కింత తనదేహ ♦ మోహాటించిన వాఁడు
నమ్మార్గమునఁ జొచ్చి ♦ యలఘుఁ డగుచుఁ
బ్లవగవల్లభుల వా♦గ్బంధనంబులతోడ
ద్రాఁగన్నవడఁ జొక్కి ♦ మందుఁ జల్లి
సమ్మోహనముచేత ♦ సౌమిత్రి మిమ్మును
జేష్టలు దక్కించి ♦ చేరఁ దీసి

మంత్రియుఁ ద్రిపురాలయమున ♦ మాయలందు
గట్టిపడి యున్నయొక యుక్కు ♦ పెట్టె నునిచి
బాహుమూలంబునందున ♦ బదిలపఱిచి
తడయ కేఁతెంచి మాయతె ♦ తనయుఁ బల్కె. 31

చ. పవనతనూజ! యెంత యును ♦ భవ్యభవన్నవాలప్రసం
భవచటులప్రతాపమున ♦ భానుకుశేశము లెల్లసైన్యముల్
పరివిమలనిద్రగాఁ దగిలి ♦ భద్రసుఖంబున నుండ రాత్రులోఁ
దివిరెను సంగయుంబు చనఁ ♦ దిర్మ్మరి చూచితి సమ్ముదంబునన్. 32

క. క్రూరాత్ముఁ డైనరాక్షసు
తేమాసముతోడ నైన ♦ నేతెంతు రోగిన్
బారి తియుఁగాఁగ నేగెద
మారుతి సతేలందు నగుచు ♦ మహిమను మెంచుకౌ. 33

చ. అనుటయు నోహటించి తెలి ♦ నప్పటి నిల్చిన నందు నంటఁ జ
య్యనఁ దగ శక్తి మంత్రుల ద♦యంబునఁ గూర్చుక తోఁటదూపుఁ డై
తొని [illegible] పలికెఁ ♦ గూర్తిత వాఁకును మిష్టుఁ గొంచు న
[illegible] ♦ నప్పుడు వోయె నిగూఢవృత్తిగన్. 34

చ. విపినములో వెలుఁగుచు ♦ నేర్పరభయ[illegible]శాఖాకిని
నిచహము [illegible] ♦ నింపి తోలంకెడి భద్రకాళికా
భవనములోనఁ దాఁచి యుడు ♦ బాహుబలోన్నత మైనక్రూరదా
నవతతిఁ గాపుపెట్టి వన ♦ నంబునఁ గేళము మిక్కుటంబుగన్. 35

వ. తత్ప్రధానుండ గమునంగొని సకలపారికారద్వారపాలకులకుఁ బదిలంబుగాఁ గాపై యుండుండ మని నియోగించి మంత్రిపురంబునకుం జనుటయు వాండ్రను నట్లుచేసి [illegible] బట్టణంబునం గలయూరుబాలగోపాలంబును నవ్వగ్ర యొఱిఁగి సమ్మర్తులై యుండ గమ్యనమంబున. 36

సీ. కలఁగి [illegible] ఘులంచ ♦ నను నవ్వటిల్లెను
గులమౌన్వతములు కొంఁ ♦ గోమసమితియు
గగన[illegible] ♦ గణములతో సాగ్రిఁ
[illegible] ♦ [illegible]

దిగ్గజంబులు గుండె ♦ దిగులెత్తి కొఱఁగెను
శేషాహి బిట్టుబెగ్గి ♦ డెవ్వ[illegible]
నాహారవంబున ♦ నఖిలభూతావళి
భీతిచేఁ గుందుచుఁ ♦ బెగ్గ[illegible]
వెఱచె గ్రహరాజి మిక్కిలి ♦ [illegible]
సురసమూహంబు మునిఁగెను ♦ శోక[illegible]
సకలలోకంబు లెంతయు ♦ [illegible]
గమలగర్భుండు మదిలోనఁ ♦ [illegible]. 37

వ. తదనంతరంబ విభీషణుండు తోఁకచుట్టునఁ [illegible] వృత్తాంతము
రామలక్ష్మణుల కేమియుం గాదుగదా [illegible] హనుమంతుం
జూచి యిట్లనియె. 38

క. పేరిననిద్రలఁ గూరెడు
భూరమణులకడకు నొరులు ♦ బోకుండంగా
భూరిబలంబునఁ గాచుచు
మారుతి యున్నాఁడవయ్య ♦ [illegible]. 39

చ. అనవుడు వాయుసూనుఁ డను ♦ రాఘవుతమ్ముని [illegible]
వనఘచరిత్ర! రాఘవుల ♦ కర్మిలి భృత్యుఁడవంచు [illegible]
నిను నొకమాటికిం గడుప ♦ నేరకపంపితి [illegible]
వ్వనరుహసంభవాదు లిట ♦ వచ్చిన నవ్వలి [illegible]. 40

క. జనపతుల నరయ లోనికిఁ
జనివచ్చితి విపుడు ప్రహరి ♦ చక్రము భంగిం
గనుగీటినంత మాత్రన
దనుజేశ్వర తిరిగి తెట్లు ♦ తడయక [illegible]. 41

చ. అన విని వజ్రఘోషముల ♦ కదిరి తలంకెనసట్లు భీతిచే
ననయము భీతిఁబొంది యతఁ ♦ డల్లనఁ దెప్పిలి [illegible]
నినకులు లున్నచోటికిని ♦ నెప్పుడు పోయితి [illegible]
నిను మది నమ్మియుండఁగను ♦ నీవును నేమఱితయ్య [illegible]! 42

సీ. హారామ! ఘనతాట ◆ కాటవీపావక!
హాదినానాథవం ◆ శాబ్ధిచంద్ర!
హాఘోరదైత్యను ◆ లాద్రివజ్రాయుధ!
హాజానకీహృద ◆ యాబ్జభృంగ!
హాసర్వలోకాశ్రి ◆ తాభయప్రదహస్త!
హాకృపారసలోచ ◆ నాబ్జయుగళ!
హాభవ్యవేదవే ◆ దాంతసన్నుతమూర్తి!
హాచారుపరమస ◆ త్త్వాలవాల!

మమ్ము నందఱఁ బోరిలో ◆ సమ్ముపలికి
దుష్టరావణుఁ బ్రాణంబు ◆ తోడ ద్రుంచి
పావనుండైనతమ్ముఁడు ◆ నీవుఁ గూడ
పోయితేటవయ్యా! రాఘవ ◆ మోఁదుఁ దగునె. 48

ఉ. లంకకు నాఁడు పోయి కమ ◆ లానిభ జానకిఁ గాంచి రావణుఁ
బొంక మడంచి నిన్నుఁ గొని ◆ పోయెదు రమ్మను తల్లి! నీవు నే
ళ్వంకను నుండుమంచును ని◆జంబుగఁ బల్కిన నాప్రతిజ్ఞ యే
వంకకుఁ బాఱెఁ దోలి యిన◆వంశజ! యేగతి నిన్నుఁ గాంచెదన్. 49

వ. అని విభీషణుదిక్కుఁ జూచి. 50

సీ. మైరావణుం డను ◆ మరకాఁడు చనుదెంచి
యొరపైనమాయల ◆ గోడ నెక్కి
మద్వాలవపాబ్ధి ◆ మాటమాత్రన దాఁటి
తరుచరద్వీపంబుఁ ◆ దనరఁ జొచ్చి
పొందుగాఁ దనచేతి ◆ మందుమంత్రంబుల
సకలులు పచరించి ◆ చాలఁ జల్లి
రామలక్ష్మణరాజ ◆ రత్నంబులను గొంచుఁ
దనదీవి కేగెనే ◆ దండితోడ

నేమి సేయుదు సాధింప ◆ నేమి వెరవు
నిమిషమాత్రంబు గడచిన ◆ నీచదనుజుఁ

జకట వధయించినందు నే ♦ యాను మఱియు
భూమిపై వ్రాలి పెనుమూర్ఛ ♦ బొంది యుండె. 51

గీ. అప్పు డెంతయు శోకాబ్ధి ♦ నొప్పదోఁగి
సర్వనిర్జరయావిభీ ♦ షణుఁడు దాను
జేరి యావార్త నప్పుడు ♦ చెప్పఁదొడఁగె
వాయుసూనుండు క్షీణ ♦ వానరుండు. 52

సీ. ఘనులార! రాముఁడు రా ♦ ఘవనిధానంబును
నోనపోయితి నొక్క ♦ మొఱఁగుచేత
బలసమున్నతులార! ♦ తెలిసి చూడుఁడి దైత్య
పాలు చేసితి నన్ను ♦ బంధువులుల
ధర్మాత్ములార! నా ♦ ప్రేలు మానుఁ డింతటఁ
బోనాడితిని రాజ ♦ పుంగవులను
కపివీరులార! మే ♦ ల్మానుఁ డింకఁ జెయ్యార
నప్పగించితి నింతె ♦ యవనిపతుల
ననుమఁ గెలువఁగఁ గష్టంబు ♦ లను నాఁడి
భల్లములు నైచి పొడిచిన ♦ సుగ్రీవుఁ
గలఁగి పెట్టుచు మాటి ♦ సత్వరించి
భ్రమసి ఫీణిల్లి మహి ♦ వానరులు వేచి. 53

క. హారామ! రామ! యనుచును
ధారుణిపైఁ బొరలి పొరలి ♦ నిమ్ముఖ మణఁకన్
ఘోరముగ నేడ్చి రప్పుడు
నీ రేమలకిటఁ బాలి ♦ నేడ్పఁ గల్గున్. 54

వ. మఱియు నానాముఖ్యాశీర్షముల గపిసైన్యంబులు వదనరంధ్రంబులు వాడి కరువల్లు వట్టి హాస్యంబులు మాని నవనీతలంబునఁ బొరలుచు ముందర వెనకయుం గానక రక్షింపఁ దామె మూర్ఛిల్లుచున్న సర్వకశోకాక్రాంతుండై సుగ్రీవుండు విభీషణుం జూచి.

సీ. అప్పుడారా! మనవారి ♦ హార్యాదులను
గాల్చి గా నిలిచిన ♦ కానసము

చెల్లబో! మనరాజ ♦ సింహపోతంబుల
మట్టెఁగా దానవ ♦ మత్తగజము
కటకట! మనరాజ ♦ ఖగకులాధీశులఁ
గఱచెఁగా దైత్యోగ్ర ♦ గండు చెలఁగి
అక్కటా! మనరాజ ♦ హంసమండలములఁ
గప్పెఁగా దైత్యాంధ ♦ కారమిలను
ఎంత శౌర్యంబు గల్గిన ♦ నేటి కాలా-!
యమరపతికైన హరికైన ♦ నజునికైనఁ
బూర్వకర్మానుభవములఁ ♦ బొదల లేల
దప్ప దనుమాట లిప్పుడు ♦ తథ్యమయ్యె. 56

క. ఆవిష్ణుఁ డైనదశరథ
భూవరతనయుండు గీడు ♦ పొందు నని తలఁపన్
దైవమునకన్నఁ గర్మమె
భావింపఁగ నధిక మగుట ♦ పరమం బరయన్. 57

క. వాలిని ధారుణి వ్రాలఁగ
వాలమ్ముల నేసి నన్ను ♦ వరసత్కృపతో
నేలినఫలమున కసురుల
పాలుగఁ జేసితిని యిట్టి ♦ బంటుం గలఁడే. 58

క. నమ్మెను బతి నన్నును నే
నమ్మితి హనుమంతు నతఁడు ♦ నమ్మెను నిన్నున్
నమ్మికలకార్య మెల్లను
వమ్మయ్యెను నొరుల నమ్మ ♦ వల దెచ్చోటన్. 59

ఉ. త్రుళ్లినరావణాసురుని ♦ దుల్పింపక సాంతతశోకమగ్నయై
తల్లడ మందుచున్నవసు ♦ ధాసుతఁ గావక వీరధర్మమున్
బొల్లుగఁ జేసి రాఘవులు ♦ వోయినయప్పుడె యేను ప్రాణము
ల్వల్లను నంగదుం గొనుచు ♦ వారిధి మెల్లనె దాఁటుఁ డిందఱున్. 60

వ. అని ప్రలాపించుచుండ నంగదజాంబవంతసుషేణాదులు హనుమంతుం జూచి
యిట్లనిరి. 61

సీ. ఏతంత్రి తంత్రియై ♦ యేప్రొద్దు మనకును
గమనాత్మ సత్కృపా ♦ రసముఁ జిలుకు
నేతంత్రి భవ్యుఁడై ♦ ప్రీతితోఁ జనువిచ్చు
నుచితంబు నెడనెడ ♦ నొప్పునిగుల
నేతంత్రి యాప్తుఁడై ♦ హృదయంబులోపలి
మర్మంబు తెల్లను ♦ మనకుఁ జెప్పు
నేతంత్రి దైవమై ♦ యుహాసనంబులు రెండు
మనము రంజిల్లంగ ♦ మనకు నొసఁగు
నట్టితంత్రిని రఘురాము ♦ నతనియనుజుఁ
దెచ్చి నాలోని భయములఁ ♦ దీర్పు మింక
నెవ్వరున్నారు నీవిపు ♦ డిట్లు మూర్ఛ
నొంది యుండంగఁ బవమాన ♦ పుత్త్రతిలక! 62

క. దిననాథవంశజాలయును
దినవాథసుతుండు వగచి ♦ ధృతిఁ దూలెడు నీ
వనఘాత్మ! యగణిత బలవని
ఘనసత్త్వము మీఱి నొక్కఁ ♦ గడఁ జేర్పు తగన్. 63

క. నావుఁడుఁ దెప్పిరి మారుతి
భావంబును గోఁగి సదిల ♦ పలుచక వారిన్
దైవాగ మునుగుఁ దని సు
గ్రీవునితోఁ బల్కెఁ జిత్త ♦ గింపు మటంచున్. 64

క. దానవశేషం బెక్కఁడఁ
గానంబడకుండఁ జంపి ♦ కడు వేగముతో
భానుజ! భానుకులేశుల
నేనిటఁ జేయన్న యాంజ ♦ నేయాఖ్యుఁడనే. 65

వ. అట్లు గారుండిన. 66

ఉ. పట్టుము చేతి నాగగవ ♦ భాగము ధారుణి నొక్కఁ ముద్దగాఁ
గట్టుదు వాలరోమముల ♦ గర్వముఁ దక్కఁగ లోకపాలురం

గొట్టుదు నబ్జజాండ మిటు ♦ గుల్లలకై పడిఁ గూలి డొల్లఁగా
మట్టుదు రావణాసురుని ♦ మస్తకపఙ్క్తులు వ్రక్కలై చనన్. 67

శా. సాధింతున్ మఱి దైత్య గంధవహదృ ♦ ప్యన్నామరాధీశులన్
గ్రోధింతుం గ్రహతారకాగణమరు ♦ ద్రుద్రాదిసంఘంబులన్
శోధింతున్ బెగడొంద వారిధిహరి ♦ క్ష్మోణీధరశ్రేణులన్
బాధింతున్ భువనత్రయంబు వణఁకన్ ♦ బ్రహ్మాదిదైవంబులన్. 68

వ. అని విజృంభించి విలయకాలాగ్నికణంబులచందంబున నక్షుల నిప్పు లుప్పతిల్ల సమరదుర్వారాభీలవాలంబుఁ దిగిచి యల్లార్చి భుజంబు లప్పళించి చతుర్దశభువనంబు లొక్కకడి చేసి మ్రింగునట్టియుద్యోగంబున నున్న సమయంబున విభీషణుం డిట్లనియె.

చ. అలఘుతరప్రతాప! పవ♦నాత్మజ! నీకు నసాధ్య మెందునుం
గలుగుట పోల దైన బలు♦గాఢ్యము శౌర్యమునందుఁ జేయు మొ
క్కల మగుఁ గాన శాంతుఁడవు♦గమ్ము గపాతలలంక కేగు ము
త్తులువ నడంచి రాఘవులఁ♦దోడ్కొని వత్తువు నీవు నావుడున్. 70

క. హనుమంతుండు విభీషణుఁ
గనుఁగొని యుత్సాహ మొప్పఁ ♦ గా నిట్లను నో
దనుజాధినాథ! యొక్కటి
కినుకను బల్కెదను జిత్త♦గింపు మటంచున్. 71

క. పూతాత్మ! నీవు చెప్పిన
నీతి తెఱంగుత్తమంబు ♦ నేఁ జేసెద నా
పాతాళలంక కరుగఁగ
నే తెరువటఁ గలదు దాని ♦ నెఱిఁగింపు తగన్. 72

గీ. అనిన నట్లకాక ♦ యని విభీషణుఁ డాంజ
నేయుఁ దోడుకొనుచు ♦ నెమ్మితోడ
లంక కుత్తరంబు ♦ వంకను విలసిల్లు
నబ్ధితీరమునకు ♦ నరిగి యచట. 73

వ. వీనులకుఁ జల్లనిగానంబుల నింపు సొంపారం గొసరి కొసరి కుహూకారంబులు సేయుకొదమకోకిలతండంబులకు నాలయంబులై యతిమృదుమధురామృతరసంబులు

వారిధి దాఁకుచందమున ♦ వచ్చి మహాభుజసత్వ మొప్పఁగా
వారిచరాధిపుండు వడి ♦ వానరనాథుని దాఁకి యిట్లనున్. 78

ఉ. అంబుజసంభవాదులకు ♦ నైనను దప్పక చూడరాని యీ
యంబుజనాళి మొక్కఁడవు ♦ నాత్మ నొకింతయు భీతిలేక గ
ర్వంబునఁ జొచ్చి పోయెదవు ♦ వానరకీటమ నిన్ను నింక మ
త్స్యంబులపాలు సేయ కిటు ♦ సాగిచనంగఁ దొలంగ నిత్తునే. 79

మ. అనిన న్వాయుతనూభవుండు విని యు ♦ ద్యత్క్రోధకాలాగ్నిలో
చనుఁడై యాతనిఁ జూచి మండి సమరో ♦ త్సాహప్రతాపస్ఫుట
ద్ఘనవాలంబునఁ గంధరంబు బిగియం ♦ గాఁ జుట్టి పద్మాకరం
బున ముంచెత్తి విదిర్చి వేగ దరికిం ♦ బో వైచె మూర్ఛిల్లఁగన్. 80

క. తడయక తెప్పిరి కనుగొని
యుడుపథమున దిగ్గజములు ♦ నుర్వీతలముం
గడగడ వడఁకఁగ ననిలజుఁ
డిడుగుగతిం బాఱుతెంచి ♦ పిడికిటఁ బొడిచెన్. 81

క. పొడుచుటయు నతఁడు వానిని
నడఁచెం బెడచేత దాని ♦ కలయక వాఁడున్
బెడిదముగఁ బెనఁగి పవనజుఁ
బొడువుగ వెస నెత్తి యార్చి ♦ పుడమిన్ వైచెన్. 82

ఉ. వైచిన లేచి ధీరతను ♦ వానరనాథుఁడు మత్స్యవల్లభున్
జూచి యదల్చి వక్త్రమున ♦ శోణితధారలు గ్రమ్మ నంఘ్రిలం
దాచె నురంబు దాని కటు ♦ తద్దయు గంపమునొంది లేచి వాఁ
డేచినయల్కతోఁ గపికి ♦ లేశ్వరుఁ గొట్టెఁ జలింప కెంతయున్. 83

లయవిభాతి. వడిఁ గపికులాధిపుఁడు ♦ జడియక జలంబునను
జలచరనివాలమున ♦ నడరఁగను మోదెన్
దొడిబడక వాఁడు తన ♦ కడిఁదిభుజసత్వమున
నొడిచి పవమానసుతుఁ ♦ బిడికిటను నొంచెం
దడయక మతిద్దఱును ♦ బెడిద మగుజంకెలను
నుడుగనిమహోగ్రముల ♦ కడుధృతిని బోరన్

రోషరసనురువేగమునఁ ♦ గెడసి పెనురక్తములు
వెడలి వసుధాస్థలిని ♦ బడి యలుక నుర్విన్. 84

తరల. చెనకి కొట్టుచు నెలమిఁ జీరుచు ♦ చేయిచేయియు వీడ్వడన్
బెనచి పట్టుచు బవరఁ ద్రోతుచు ♦ భీమహుంకృతు లొప్పఁగన్
మొనసి పాయుచు వెంటి దిగుతుచు ♦ ముష్టిముష్టియు మీఱఁగన్
గినిసి తాఁకుచు రొండొరున్ రణ ♦ కేళిచిత్రము దోఁపఁగన్. 85

లయగ్రాహి. వెండియును రోషమునఁ ♦ గొండలవిధంబునను
గొండొరులఁ జేరి తమ ♦ మెండు గనువేల్పుం
దండములకన్నలకుఁ ♦ బందువులుగాఁ గమల
షండమదగం బుడమి ♦ మండలము గ్రుంగన్
ఖండనము సేయు నెడ ♦ నండజకులేశ్వరుఁడు
చండజయశాలిఁ ♦ గపిదండధరుపోల్కిన్
మండుచును రక్తములు ♦ గండలును గ్రక్కుచును
గుండె లవియించి తన ♦ దండ మిగులంగన్. 86

వ. ఇవ్విధంబున నయ్యిరువురుం బ్రళయకాలానలార్చులవిధంబునం జేరి సింహనాదంబులు చెలంగించి పాయుచు నిమచ్చరంబులం గలయుచును బాహుదంష్ట్రాముష్టిపాదాలింగనంబులచే మిక్కుటంబుగా జగ్గంబు లుదుకొత్తి రాఁజఱచియును గుండియలు కలంగి పాఱం బొడిచియును మస్తకంబులు బీటలువార నడఁచియును గాత్రంబులు నేలం బడఁ ద్రొక్కియును గంఠంబులు బిగియఁ గదియనొక్కియును నఖదంష్ట్రలం జీరియును పరస్పరఘాతంబులకుఁ దప్పి జాఱియును ననేకఘోరయుద్ధంబులు సేసి యలసి యున్న సమయంబున హనుమంతుండు తనసత్వంబునకు నతనిసత్వంబు సమంబై యున్న మనంబున నాశ్చర్యంబు నొంది. 87

క. నరఖేచరామరాసుర
వరులందును నిట్టిశౌర్య ♦ వంతునిఁ గానన్
ధరలో వీఁడును నెవ్వఁడొ
పరికించెద ననుచు మత్స్య ♦ పతితో ననియెన్. 88

ఉ. ఎవ్వఁడు తండ్రి నీకు జన ♦ కెవ్వతె నీనిజనామ మేమి నీ
వెవ్వనిఁ గొల్తు వీవరసి ♦ నేటికిఁ గాచెద విట్టివిక్రమం

బెవ్విధిఁ గల్గె నీకుఁ దగ ♦ నేర్పడఁ జెప్పుము నాకు నావుడున్
నవ్వుచు ధీరుఁడై పవన ♦ నందను కంఠజనాథుఁ డిట్లనున్. 89

చ. కలహముఁ గోరి బాహుబల ♦ గర్వముతోఁ దుమికిన న్నిశాచరున్
జలమునఁ గిట్టి పట్టి వెసఁ ♦ జంపుట నప్పుట రెండువక్కలఁగం
గలనను గోత్రనామముల ♦ కారణ మే మడుగంగ నిస్సిరో!
చెలఁగుచు విస్మయమందెదవొ ♦ చెప్పిన నిప్పుడు నీవు నావుడున్. 90

ఉ. పేరును బెంపునుం దెలిసి ♦ పేర్కొన కూరక యెట్టివారితోఁ
బోరుట గాదటంచు బుధ ♦ పుంగవు లెప్పుడు నంద్రు గావునన్
వారిచరేంద్ర! చెప్పినను ♦ వాసి దొలంగదు వీరధర్మ మే
యూరికిఁ బోదు నిక్కముగ ♦ నున్న తెఱంగెఱిఁగింపు మెంతయున్. 91

వ. అనిన నొడంబడి నీ వడుగంగా నాకుం జెప్పరాదే యని యతం డిట్లనియె. 92

చ. విను మిది నాదువర్తనము ♦ వృతుచరాధిప! పోలఁ జెప్పెదన్
జనని తిమింగిలం బనఁగ ♦ సన్నుతికెక్కిన నీరుమంజనా
తనయుఁడు గన్నతండ్రి పతి ♦ దానవనాథుఁడు మగ్నివల్లభుం
డనదగువాఁడ నీసరసి ♦ యన్యులు డగ్గఱకుండ నుండుదున్. 93

క. ఘనుఁ డైనయాంజనేయుని
తనయుఁడ నగుకతన బాహు ♦ దర్పము మెఱయన్
దునుమాడుదు ననిలోపల
దనుజామరఖచరమనుజ ♦ తరసంఘములన్. 94

సీ. అనిన మారుతి మన ♦ మున కసంగతమైన
జలచరేంద్రునితోడఁ ♦ బలికె నగుచుఁ
బవమానతనయుండు ♦ బ్రహ్మచర్యలు సల్పుఁ
గొదలేక పుట్టిన ♦ మొదలుగాఁగ
సతి నేదినంబున ♦ నతఁ డాస పరియించి
పుత్త్రినిఁ గాంచె న ♦ ద్భుతముగాను
జలచరంబుల కది ♦ చరులకు నేకాల
మునఁ గల్గుసంయోగ ♦ ములు దలంపఁ

గూర్చి పాఱెడు నిన్ను నే ♦ గుఱిచ్చి గ్రుచ్చి
యేమి యడఁగితి నీవు నా ♦ కేమి చెప్పి
యింతమాత్రన నోరుగూ ♦ రేమి పోయె
నకట! నిజమాడ నక్లైల ♦ యంటి వీవు. 95

క. బొంకిన నాయువు సేఁజను
నింకను సీత వొలఁగు కీర్తి ♦ నెల్లను మాయుం
బొంకంబుఁ మాలి కావ
పంకంబునఁ గూలు జముని ♦ బాధలచేతన్. 96

వ. కావున నెవ్వానికిఁ బొంకం బగ దనిన నతం డిట్లనియె. 97

సీ. కపినాథ! నీతోడఁ ♦ గల్లలాడఁగ నేల
నమ్ము వేనియుఁ గాక ♦ ణంబు వినుము
తనదేవి నరయఁగ ♦ దశకంఠాత్మజుఁ దఁప
నయుద్ధాదాఁటుచో ♦ ననిలజునకు
స్వేదంబు పొడ మఱ్ఱఁ ♦ జెందిన నాఁకట
నతి దాని నీఁక సమిం ♦ గిలము క్రింగె
నట్లు మిగ్రింగిన ఫుట్ల ♦ మరి యఘోఘము గాన
నగ్నిని మొడపఁగ ♦ నాఁకటంబ
మిశ్రితంబు బగుగర్భ మా ♦ విరానమునను
నైన నమగారబెఁ గాంచిన ♦ యన్న దేను
వల్లి యువ్వంతు నాగును ♦ వర్ద్రెడి యుంటి
ననిన నెలిఁగిఁ బి హనుమఁగుఁ ♦ దనుచుఁ బ్రీతి. 98

క. అంతట నాఁటన్నను నే
నెంతయు విని యంగులసన్వ ♦ మెసఁగఁగ నిచటన్
బంతమునఁ బోవి జనాంబు
నంతకుపురిఁ జూడ నరుగ ♦ నంపుదు నుండన్. 99

వ. మైరావణుఁ డొకస్త్రీనాఁడు రావణాసురుఁ బొడగనంబోవుచు నన్ను వీక్షించి నా భుజబలంబునఁ గలరి నామంబున మత్స్యవల్లభాఖ్యానంబు వేరుపెట్టి ప్రియోక్తులఁ దన్నుఁ గొలువ నొడంబడంబలికి తనయాజ్ఞ లేక యీపంకజనాళంబు చొచ్చి

పోరాకుండ నియమించిపెట్టిన నుండుదు ననినవిని హనుమంతుండు మనంబున
నత్యాశ్చర్యంబు నొంది యిట్లనియె. 100

క. ఇనవంశజుపంపున మును
వననిధి దాఁటితిని నేనె ♦ వాయుసుతుండన్
వనజజువాక్రితఫలంబునఁ
దనయుఁడవై తీవు నాకు ♦ ధర్మవిచారా. 101

గీ. తండ్రిబిడ్డలు తమలోనఁ ♦ దగవు దప్పి
కలహమెక్కించఁగారాదు ♦ గాన నాకుఁ
బుత్త్రి నినుఁజూచి, మోహంబు ♦ పుట్టెఁదొడఁగె
నలిగిపోరాడఁ జిత్తంబు ♦ గొలుపదింక. 102

చ. అనవుఁడు సంతసిల్లి యతఁ ♦ డద్రిచరాధిపుఁ జూచి యంజనా
తనయుఁడ నంచుఁ బల్కితివి ♦ దైవకటాక్షమువల్ల మిమ్ము నా
కును బొడగాంచఁ గల్గెఁ ♦ గపికుంజర! ధన్యుఁడ నైతి నైన నా
మనమునఁ గొంతయున్నదను ♦ మానము నీనిజమూర్తిఁ జూపవే. 103

వ. అనుటయు నయ్యవసరంబున. 104

సీ. బాలభానుప్రభా ♦ పటలంబుకైవడి
నుగ్రలోచనముల ♦ నొప్పు మిగుల
ఘనతరనీలమే ♦ ఘంబుచందంబునఁ
జటులవిస్ఫుటతను ♦ చ్ఛాయ దనరఁ
జండదిగ్వేదండ ♦ తుండంబులట్టుల
నురుభయంకరబాహు ♦ యుగ్మ మమర
నిరుపమాయత లస ♦ ద్వరుణపాశము మాడ్కి
వరుసనుద్దీపిత ♦ వాల మెసఁగ
మృత్యుదేవతకత్తుల ♦ రీతి మెఱసి
నిశితఘనదంష్ట్రపఙ్క్తులు ♦ నీటుకొనఁగ
ధైర్యభర్మాద్రి మారుత ♦ తనయుఁ డపుడు
పెరిగె నక్షత్రగణములు ♦ పేర్లు గాఁగ. 105

గీ. అంత హనుమంతుఁ గన్నుల ♦ నలరఁ జూచి
మత్స్యవల్లభుఁ డానంద ♦ మగ్నుఁ డగుచు
సంఫుల్లసరసీరుహంబుల ♦ కర్థి మ్రొక్కి
హస్తములు మోడ్చి యిట్లని ♦ పరిస్తుతించె. 106

ఉ. శ్రీరఘురామపాదసర ♦ సీరుహకోమలమత్తభృంగ సం
సారనికుంజపుంజపటు ♦ సాంద్రధనంజయ సర్వపాపదు
ష్టోరగవైనతేయ చటు ♦ లోన్నతబాహుబలప్రతాప వి
స్ఫారమహోగ్రదైత్యకుల ♦ భంజన పావనవాయునందనా! 107

చ. సురుచిరజానకీహృదయ ♦ శోకనివారణ యక్షరాక్షసా
మరవరకిన్నరప్రముఖ ♦ మానితసన్నుతపాదపద్మ భీ
కరనిజవిక్రమస్ఫురణ ♦ కారణపూరుష వీరవర్య సం
గరధరణీతలప్రియ ♦ కాలసమాన కపీంద్రశేఖరా! 108

మత్తకోకిల. మున్నెఱుంగక బేలనై కడు ♦ మూఢభావముతోడుతన్
నిన్నుఁ బోరితి నాత్మలోపల ♦ నేర్చునేరము లాత్మలో
నెన్న కెంతయుసత్కృపారస ♦ మేర్పడన్ ననుఁ దండ్రి నీ
కన్నుదమ్ములఁ జూడవే తను ♦ కంప మెల్లను వీడఁగన్. 109

గీ. అనుచుఁ బరిస్తుతింప ♦ ననురాగమును బొంది
పులకలంగమునను ♦ బొంగలింపఁ
గొడుకుఁ జేరఁదిగిచి ♦ గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి
పలికె నిట్లు భక్తుఁ ♦ బవనజుండు. 110

గీ. వత్స! మనలోన నజ్ఞాన ♦ వశమునందుఁ
గలహ మొక్కటి పుట్టిన ♦ కారణమున
నాత్మ కడుఁబొక్కె నప్పటి ♦ నాత్మజానకు
నలుగనేర్తునె తప్పులు ♦ గలిగె నేని. 111

క. సుతుఁ డగుటఫలము తండ్రికి
నతిముద మొదవంగఁ జేయు ♦ టది యుచితము నీ
యతివినయశౌర్యధైర్య
స్థితిఁ జూచిన యప్పుడె నాకుఁ ♦ జిత్తం బలరెన్. 112

క. వరచామీకరచామర
కరిఘోటకసుభటరత్న ♦ కాంచనదివ్యాం
బరభూషణములు వడసినఁ
బరలోకము లేదు సుతులఁ ♦ బడయక యున్నన్. 113

క. కావున నీ వొగి నాకును
దైవానుగ్రహముకతనఁ ♦ దనయుఁడ వగుటన్
భావనుఁడనైతి మిక్కిలి
భావంబునఁ బ్రమద మిపుడు ♦ పర్వెఁ గుమారా! 114

వ. నే వచ్చినకార్యంబు నీ కెఱింగించెద వినుము. 115

ఉ. రావణుపంపు పూని కపి ♦ రాజుల నన్నును మోసపుచ్చి మై
రావణతస్కరుం డిపుడు ♦ రాఘవులం గొనిపోయె నేను ద
త్యావలితోడ వాని నురు ♦ మాడి పరాక్రమ మొప్పఁ గ్రమ్మఱన్
భూవరచంద్రులం గొనుచుఁ ♦ బోయెద నంచును నేను వచ్చితిన్. 116

ఉ. వచ్చి సుపుత్త్రి నిన్ను బుధ ♦ వత్సలుఁ గాంచితిఁ బ్రొద్దుపోయెడు వాఁ
డచ్చట ధారిణీపతుల ♦ నల్పమతిం దెగఁజూడఁగూడ నేఁ
జెచ్చెరఁ బోయి రాజులను ♦ శీఘ్రమెతెఁ గొంచును వచ్చి వేడ్క నీ
కిచ్చెదఁ గోర్కె నన్ను నపు ♦ డేమఁట వేఁడుము నీవు నావుడున్. 117

క. జనపతులపోకకును దన
జనకుం డగువాయుసుతుని ♦ సాహసమునకున్
మనమున విస్మయ మందుచు
వనధిగభీరుండు మత్స్య ♦ వల్లభుఁ డనియెన్. 118

క. అరుదారఁ దొంటిరూపము
కరమొప్పఁగఁ దాల్చి నిన్ను ♦ ఘనభుజశక్తిన్
ధరియించి లంక చేరువ
సరభసమునఁ బెట్టి మగుడఁ ♦ జనుదెంతుఁ దగన్. 119

వ. అనుటయు ననిలజుండు సూక్ష్మరూపంబు ధరియించిన. 120

ఉ. ఆహవకాంక్షుఁడై కడిమి ♦ నాగ్రహ మొప్పఁగ మున్ను దానవ
వ్యూహముమీఁదఁ బోవుపురు ♦ షోత్తముఁ దాల్చిన తార్క్ష్యుపోలికన్

ఘోరాంబులుఁగను మత్స్యపతి ♦ పావని నప్పుడు వేడ్కఁ సద్భుజా
రోహణఁజేసి కొంచుఁ జనె ♦ రూఢి రసాతలలంకయొద్దకున్. 121

వ. ఇవ్విధంబునం గొనిపోయి యాలంకబహిర్భాగంబునఁ బోలుచు సరోవరంబున డించి ముకుళితహస్తుండై యిట్లనియె. వినుండు ఘోరరాక్షసపాలితం బైనయప్పుర ద్వారంబున నొక్కతా౯సు గలదు. అది శత్రుజనంబు లెక్కఁన వితిగి పడుం గావున పదిలంబుగ పోవలయు; మొక్కలంబునం బోవలవదు; ఇక్కడ నుండు సకల రాక్షసస్త్రీజనంబు దీని యుదకంబునకుం జను దెంతురు; వారివలన రామలక్ష్మణుల వార్త వినంబడెయును; విని మతిసాధింతురుగాని యని చెప్పి మత్స్యవల్లభుండు వీడ్కొనుటయు హనుమంతుం డాత్మగతంబున. 122

సీ. అసువులు నున్నావె ♦ వసుధేశు లనువార్త
వీనులు చల్లఁగా ♦ విందు నొక్కొ
విని [illegible] ♦ దనుజు లెవ్వరు నాదు
పొలమెఱుఁగకయుండఁ ♦ బోదు నొక్కొ
పోయి [illegible] ♦ నోపంగ సంతత
[illegible] ♦ [illegible] నొక్కొ
[illegible] ♦ [illegible] బోయి
[illegible] ♦ నుసుతు నొక్కొ
యని [illegible] ♦ దాని వధించి
[illegible] ♦ జేతు నొక్కొ
కాక [illegible] ♦ గలుగు నొక్కొ
యనుచుఁ [illegible] ♦ య్యవసరమున. 123

గీ. రాక్షసేంద్రు [illegible] ♦ రాఘవుం
[illegible] ♦ సీమ నుండ
[illegible] ♦ పాటు వసుధఁ
[illegible] ♦ బలిచి పలికె. 124

వ. దశముఖ [illegible] ♦ దారుణవానరసేనఁ జొచ్చి నే
దశరథ రాజనందనుల ♦ దర్పమెలర్పఁగఁ దెచ్చినాఁడ నీ

నిశి గొని భద్రకాళికిని ♦ నిండిన భక్తిని వారిఁ జొక్కైవన్
విశదనవోదకంబు లతి ♦ వేగముతోడుతఁ దెమ్ము నావుడున్. 125

ఉ. అంచితహేమకుంభము క ♦ రాబ్జమునందు ధరించి గూర్మిఁ గో
పించఁగఁ బాదయుగ్మమునఁ ♦ బెట్టిన సంకెలలోడ ఘల్లుఘ
ల్లంచును బ్రోయఁ గోట లొగి ♦ నల్లన వెల్వడి గూలుకొంచి న
క్తంచరచంచలాక్షి కడు ♦ దైవముదూఱుచు నుమ్మగిల్లుచున్. 126

సీ. మఱుమాయదైవంబ ♦ మైరావణునిబారిఁ
జంపెదే రామల ♦ క్ష్మణుల నేఁడు
కట్టిడిదైవంబ ♦ కడతేగ మ్రింగెదే
వనజబాంధవవంశ ♦ వర్ధనులను
కష్టంపుదైవంబ ♦ కరుణ యింతయులేక
కోరెదే దశరథు ♦ కూర్మిసుతుల
నీచదైవంబ దు ♦ ర్నీతి నాశించెదే
రాజీవనేత్రుల ♦ రాఘవులను
చెనఁటిదైవంబ ధర్మావ ♦ ర్తనము విడిచి
సత్యసంధుల లోకర ♦ క్షామణులను
గలుషచిత్తంబుతోడుతఁ ♦ దలఁచె దేల
యనుచు దైవంబు దూఱుచు ♦ నడలియడలి. 127

సీ. అనుపమజయశాలి ♦ యవ్వాలితోఁబుట్టు
సుగ్రీవుఁ డేవంక ♦ సురిగె నొక్కొ
సంతతపతిహిత ♦ సంపన్నుఁ డైనట్టి
వాయుసంభవుఁ డెందుఁ ♦ బోయె నొక్కొ
దానవమర్మజ్ఞుఁ ♦ డైనవిభీషణుఁ
డలసుఁడై తా నెందు ♦ నరిగె నొక్కొ
గణుతింపరానట్టి ♦ కపిసమూహంబులు
తొలఁగి యేగొందిని ♦ దూఱె నొక్కొ
దిక్కులేనట్టిదీనులఁ ♦ దెచ్చురీతి
రాఘవులఁ దెచ్చి చంప మై ♦ రావణుండు

కనలుచున్నాఁడు వాని ను ♦ గ్రతను దాఁకి
యకట! యొకఁడైనఁ గాపుసే ♦ యంగ వలదె? 128

క. గతిమాలిననాకును నా
సుతునకుఁ జాలైన నేఁడు ♦ చొప్పమఁగా క
ద్భుతికపిసైన్యములుం గల
పతులకు నేఁ డిట్టివారు ♦ పాడియె తలఁపన్. 129

క. ఎవ్వరితోడుతఁ జెప్పదు
నెవ్వరు గల రాప్తు లిందు ♦ కెవ్వరు ముఖ్యుల్
ఎవ్వరు గల రీరాజుల
కివ్విధిఁ దప్పింప ననుచు ♦ నేడ్చుచునుండన్. 130

సీ. అనిలసూనుండు గనుఁగొని ♦ యాత్మలోన
దీనిచే నాదుకార్యంబుఁ ♦ దెలియవచ్చు
పగిదినున్నది మాటల ♦ భావ మరయ
ననుచుఁ జింతింగఁబోలుం దయ ♦ వ్వనిత కనియె. 131

ఉ. ఎవ్వరిదాన వీవు కమ ♦ లేక్షణ నిగ్గయ నిట్టిసంకెలల్
ఎవ్వఁడు నీకుఁ బెట్టె దను ♦ జేశ్వరచిహ్నలు గాననయ్యెడున్
మవ్వపునీశరీరమున ♦ మానవనాథునికార్యభారమై
యెవ్వగ నేలగుందెదవు ♦ నీకథ చెప్పుము నాకు నన్నియున్. 132

క. తెలివక చెప్పుము చెప్పిన
నతిమతి నీశత్రునృపును ♦ నాహవభూమిన్
నలుమాడి నాప్రతాపము
తెలియఁగ నీపట్టణంబు ♦ ని న్నేలింతున్. 133

వ. అనవుడు దుర్గంధి హనుమంతుని గనుంగొని. 134

క. చెవ్వారు నీసుపలుకులు
విన్నంతనె చల్లనయ్యె ♦ వీనులు మఱియుం
గన్నులు మునుమందినను నీ
వన్నా! యెవ్వఁడవు చెప్పు ♦ మని పలుకుటయున్. 135

26052

ఉ. రావణవైరిబంటఁ గపి ♦ రాజహితుండను వాయుపుత్త్రుఁడన్
రావణుపంపునన్ వెడలి ♦ రావణసైనులఁ ద్రుంచివేసి
రావణుఁ గిట్టి యుబ్బణఁచ ♦ రాక్షసమును నేర్పుగ నే
రావణవాటవాసు లను ♦ రాగిమఁ గొల్పఁగ వచ్చినాఁడన్. 136

వ. కావున. 137

క. చింతింపవలదు నీ తెఱఁ
గంతయు వినిపింపు మనిన ♦ నంగన మనమున్
సంతోషమగ్నయై హను
మంతునితోఁ బలెకె నొగిన ♦ మస్తముఁ దెలియన్. 138

వ. కృపాపారసా! నిన్నుఁ గనుంగొనినయప్పుడె నాదుకష్టంబు నిశ్చయంబుగాఁ దీఱునని నావృత్తాంతం
బంతయుఁ జెప్పెద నాకర్ణింపుము; పాతాళలోకనివాసుండగు మైరావణుతోఁ బుట్టి
కాలదండం డనురాక్షసేంద్రునకుం బత్నినై దుర్దండి నామంబున నొక పుత్త్రుని గంటి
యనేకకాలంబు గొడ్డువోఁగి దైవకృతంబున నొకకుమారునిఁ గని వేఘనాకారుం
గాంచి నీలమేఘుం డనుపేరు పెట్టి పెనుపుచుండఁ దనసోదరుండగు మైరావణుఁ
మైరావణుం జూచి నీసహోదరికం బుట్టిననీలమేఘుండను నీసుకుమారుని బంధించి
యిప్పాతాళలంకారాజ్యంబునకుఁ బట్టభద్రుండై నెగడంగలవాఁ డని నప్పుపాత్త్రుం
డులికి యాతుణంబున. 139

క. పాత్తులలోపలఁ బొదరెడి
నెత్తురుకం దనక యలిగి ♦ నెఱినాబిడ్డం
గుత్తుక పిసుకఁగ వచ్చిన
నత్తఱి నాపతియు నేను ♦ నతిశోకమునన్. 140

గీ. పాదయుగ్మంబు చేతులఁ ♦ బట్టి వినవఁ
జాల వేఁడియ్యు మమ్మును ♦ జంపవయ్య
యఖిలనిర్జరభీమ మైమై ♦ నట్టిహస్త
సరసిజంబున శిశువును ♦ జంపవలదు. 141

మ. అనిపార్థించినఁ జంపనోడి కృపతో ♦ నావేశకుం బోరమ నా
తనయుం డెంతయుఁ బూటపూటకు సము ♦ ద్యత్తార్తిఁ నిడేరఁగాఁ
గని చూపోపక చావుతో సరియగా ♦ కారాగృహం బందులో
నునిచెన్ శృంఖలబంధపాదములతో ♦ నుండం జలం బొప్పఁగన్. 142

ఉ. అంతటఁ బుత్త్రశోకమునఁ ♦ నారడిఁ గుందుచునుండ లేక మే
మెంతయు వేఁడినం గరుణ ♦ యింతయు లేకను నల్గి నావిభుం
డెంతలఁ జేగనీక నను ♦ నీక్రమము చంపక క్రూరకర్ముఁడై
సంతతమున్ విచారమునఁ ♦ జావఁగఁ బెట్టెను శృంఖలంబులన్. 143

వ. వెండియు. 144

క. బంటును బానిసఁ బోలుచుఁ
గంటికిఁ గల్గినను నిదురఁ ♦ గానక పాగులన్
గంటకుఁడై నిత్యముఁ దన
యింటం గలపనుల కెల్ల ♦ నీడ్చుచుఁ బెలుచన్. 145

గీ. ఇపుడు నన్నుఁ బిల్చి ♦ యుసవంశజులఁ బత్త్రి-
వజనపూనికఁ గొనఁడు ♦ నచ్చినాఁడ
భద్రకాళి కేను ♦ బలియుగాఁ బొమ్ము నే
వేగ నుతనుకొనుచు ♦ వెలఁది యనిన. 146

క. ఏ తెఱఁగి నిష్ఠురగాన తనఁ
జేతులు కాళ్లిటు కట్టి ♦ కిరాఘాతుకులన్
ఓతల్లి! తెలఁచి వగచెద
నాతనయునిదుఃఖమునకు ♦ నాకున్ వగపన్. 147

చ. అనవుడు వాయునూనుఁ డను ♦ రాగసఁ గన్గొని నీకృపారసం
బునకును మెచ్చి తిరిక్కమగు ♦ బొందెదవు దుఃఖము వీనిఁ జంపి నీ
తనయుని రాజుఁ జేసెదను ♦ దప్పదు నావచనంబు నన్నుఁ గొం
చుమ యని రంజకినన్నలెను ♦ జూపుమా రాజుల నీవు నావుకన్. 148

చ. అనిలజ! యిట్టి యాపనఁగు ♦ డైవఁ త్రిలోచనసంతనానికిం
గనుఁగొనరాదు ఎవ్వరికిఁ ♦ గాను మయనిర్మిత మిప్పురంబు నీ
కనఘ! తెలుపఁ జూపెఁ దన ♦ నద్భుత మీ వది యెట్లు చెప్పుమం
చన కనుపించెదన్ వినుము ♦ సత్యముగా మొదలింటినుండియున్. 149

క. మేరుగిరిప్రాంతిపంచన
వారిజభవుఁగూర్చి పెక్కు ♦ వర్షము లమలా
చారముతో ముదలెఁ బాయక
పైరావణుఁ డుగ్రతపము ♦ మానుగఁ జేసెన్. 150

సీ. ఆపద్మసంభవుఁ ♦ డరుదెంచి ప్రత్యక్షుఁ
డై వచ్చి నీకిష్ట ♦ మైనదాని
నడుగుమన్నను మ్రొక్కి ♦ హస్తాబ్జములు మోడ్చి
మితిలేనియట్టిస ♦ న్నుతులు సేసి
దనుజనిర్జరయక్ష ♦ మనుజపన్నగతార్క్ష్య
సిద్ధవిద్యాధర ♦ శ్రేణివలన
మరణంబు లేకుండ ♦ మాకును వరమిచ్చి
పాతాళమున నొక్క ♦ పట్టణంబు
మెచ్చులొదవంగఁ గనఁగ ని ♦ ర్మింపు మనిన
నతఁడు నట్లనె కాకంచు ♦ నడిగినట్టి
వరము కృపసేసి మిక్కిలి ♦ వరదుఁ డగుచు
బురము గల్పింప మయునంపె ♦ గురుతరముగ. 151

వ. పంపిన నతండును బాతాళంబునకు నేతెంచి పంచాశద్యోజనవిస్తీర్ణంబును నష్టాశీతి యోజనాయతంబునుంగాఁ బురస్థలంబేర్పఱచి యందు నేనుకోట్లదేవాలయంబులును మూఁడులక్షలవీథులును జంద్రకాంతోపలవేదులును నీలస్తంభహర్మ్యంబులును గోమేధికపురంబులును మరకతమంటపంబులును మాణిక్యకుడ్యంబులును మౌక్తికకేళీగృహంబులును వజ్రసోపానంబులును విద్రుమకవాటంబు లనేకంబులు నిర్మించి యంబుధిసన్నిభంబు లగుపరిఘాచతుష్టయంబులం గలపాషాణంబులకోటయు నైదుకోట్లదంచనంబులచేత సంచితం బగునినుపకోటయు మిక్కుటంబగు నున్నతంబగు నున్నతంబునఁ గ్రిక్కిరిసి మూఁడుకోట్లబురుజుకొమ్ములచేతం బొలుపెక్కిన యుక్కుకోటయును నేఁబదికోట్లకాంచనసోపానంబులు గలయొఱపుచేత రమ్యం బగుకంచుకోటయు నెనిమిదిగోపురంబులు గలరజతంపుఁగోటయు నమితదివ్యరత్నస్థాపితం బైనపసిఁడికోటయు ననంగలయేడుకోటలు గల్పించి యాకోటకోటకు నెనిమిదేసిగవనుల నలవరించి యగ్గవనిగవనియందు సహస్రాగ్రములు నిద్ర లేకుండగ పదిలంబుగఁ గాపుండునట్లుగా సెలయేఱులతోడి నడగొండలంబోలు మదద్విపదంతావళంబులు రెండుకోట్లును వాయువేగంబున కధికవేగంబునుంగల జవనాశ్వంబులు నాలుగుకోట్లును బటుభయంకరకాలకింకరుల నహంకరించి బింకంబులు గల్గువివిధశస్త్రాస్త్రపాణు లైనవీరదానవు లెనిమిదికోట్లు నుండ సృజించిన నతండు సంతోషస్వాంతుం డై పాదపద్మంబుల కెఱఁగి ముకుళితహస్తుం డై యిట్లనియె. 152

చ. సరసిజగర్భదేవగణ ♦ సన్నుత నీకృపచేతఁ జాలన
చ్చెరువుగ నామనోరథముఁ ♦ జేకుఱె నింక మహావిభూతినిం
బరగిత నొక్కఁటికనిముఁ ♦ బ్రార్థన సేసెదఁ జిత్తగించి నా
కరిజనుఁ డెవ్వఁ డాతనిన ♦ యాగతి యిం డెఱుఁగంగ నెంతయున్. 153

చ. అనుటయు భూమికోట గొనుక ♦ టప్పుడు చాలసృజించి దానికిన్
ఘనముగ నొక్కవాకిలియు ♦ గా నొసరంగ నొనర్చి యుక్కనం
దనరెమునట్టి ! తాను శాడి ♦ దంబుగ నొక్కటి యందుఁ బెట్టి య
వ్వనరుహగర్భుఁ డిట్టులనె ♦ వానరనాయక ! దైత్యనాథునిన్. 154

క. హితజనుఁ డెక్కినఁ గను నిది
జతనంబున నుండు శరులి ♦ జనుఁ డెక్కినచో
గతిదప్పి విఱుగుఁ గావునఁ
బ్రతిపక్షుని నెఱుఁగు మపుడు ♦ పరమార్థముగన్. 155

క. అని చెప్పి యంతఁ దా వోయిన
దనుజాధీశ్వరుఁడు ఘోర ♦ దైతేయులఁ బ
ద్దెనిమిదికోటులఁ ! దాసున
కనిశంబును గావలుండు ♦ నట్లుగఁ బెట్టెన్. 156

క. పెట్టి చలంబున ఫణాలకుఁ
గొట్టెను గల్లైన మారు ♦ కొనకుండంగాఁ
బట్టెను మనుజాలఁ జెఱలను
బెట్టెను గంధర్వయక్ష ♦ బృందారకులన్. 157

క. కావున నిన్నును గాని రమే
శే వెఱవుఁ జొత్తు నీవు ♦ నేగతితోడన్
భూవరులకడకు వచ్చెదు
పావని యొతిఁగింపు మనినఁ ♦ బడఁతుక కనియెన్. 158

గీ. కోట నెట్టిదైనఁ ♦ గుంజరతురగంబు
లెన్నియైన దైత్యు ♦ లెందఱైనఁ
గన్నుగిటిసంతఁ ♦ గడతేర్తు నామాట
నిక్కముగ నమ్ము ♦ నీరజాక్షి ! 159

క. అని పలికి నాసురూపముఁ
గనుఁగొను మిది యంచు నింగి ♦ కడవఁగఁ బెరిఁగెన్
ఘనతర మగుతద్రూపముఁ
గని యది వెఱఁగంది పలికెఁ ♦ గపివీరునితోన్. 160

సీ. అంజనాగర్భర ♦ త్నాకరహిమధామ
కుటిలదానవమేఘ ♦ పటలపవన
రామలక్ష్మణపాద ♦ రాజీవసేవక
గిరిజాధినాయక ♦ నాకుమార
సురగరుడోరగా ♦ సురనిత్యసన్నుత
పదపద్మమిత్రజ ♦ ప్రాణమిత్ర
దశకంఠపట్టణ ♦ ద్వారదావానల
రౌద్రభీషణరణ ♦ రంగధీర
వేయుగన్నులు గలయట్టి ♦ వేల్పునకును
గుఱుతువెట్టంగ వర్ణింపఁ ♦ గొలఁదిగాని
కోటిరవితుల్యమైననీ ♦ మేటిరూపుఁ
గంటి నెంతయుఁ గన్నుల ♦ కఱవు దీఱ. 161

క. తడయఁగ నేటికి నింకన్
గడునూత్నమ్మైనరూపుఁ ♦ గైకొను మిపు డీ
కడవంచునందు నిను నే
నిడుకొని పోయెదము ధారు ♦ ణీశులకడకున్. 162

క. అనవుడు విని దుర్దండిని
గనుఁగొని మదిలోనఁ బొంగి ♦ కరుణాకరుఁడై
ఘనమైన శృంఖలంబులు
దునిమెన్ దుత్తుమురుగాఁగ ♦ దోర్బలమొప్పన్. 163

గీ. పవనసూనుండు తింత్రిణీ ♦ పర్ణమాత్రుఁ
డయ్యె నయ్యంతి యాశ్చర్య ♦ మందుచున్న
నట్టు లౌఁగాదొ యొకవేళ ♦ నణఁగి యుండు
నెట్టిఘనుఁడైనఁ గార్య మీ ♦ డేఱుదాఁక. 164

వ. అని చెప్పినఁ దరువాతివృత్తాంతం బెట్టిదని యడుగుటయును. 165

చ. కవిజనమిత్ర బంధుజన ♦ కల్పమహీరుహ సర్వధారిణీ
ధరవరసత్సభాంతరప్ర ♦ ధాననుతస్ఫుటధీవిచార కాం
డవకులకంజభాస్కర దృ ♦ ఢవ్రత నిష్ఠురమంత్రిభీకరా
ర్ణవబడబాగ్నిరూప సుర ♦ రాజనుతప్రతిమానవిక్రమా. 166

క. శ్రీవత్సగోత్రజలనిధి
జైవాతృక విపులసకల ♦ శాస్త్రాగమవి
ద్యావాణీప్రియ విశ్రుత
దేవేంద్రసమానభోగి ♦ ధీవరచంద్రా. 167

మాలినీ. అతులసుగుణహారా ! ♦ యబ్బమాంబాకుమారా
రతిపతిసమరూపా ♦ రమ్యసంపద్దిలీపా
ధృతిసుమనసగోత్రా ♦ ధీజనస్తోత్రపాత్రా
వితతవసుమతీశా ♦ విష్ణుభక్త్యంబరీషా. 168

గద్యము.—ఇది శ్రీభీమేశ్వరవరప్రసాద కవితాధురీణ సకలశాస్త్రప్రవీణ
సుకవిజనమిత్ర సర్వయామాత్యపుత్త్ర మాడయనామధేయ
ప్రణీతం బైన మైరావణచరిత్రంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

మైరావణచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీపతిపదాబ్జభృంగా
కాపాలిజటాంతరంగ ♦ గంగాసదృశా
టోపయశానుతజంబూ
ద్వీపా లేజెర్లయబ్బ ♦ ధీమణిగోపా! 1

వ. అక్కులశోద్భవుండు రామచంద్రుని కిట్లనియె రఘురామా చిత్తగింపు మప్పాతకుం డుద్దండి కాంచనకుంభంబున నిర్మలోదకంబులు ముంచుకొని యక్కొలంకు లోని యంచున నాంజనేయు నిడుకొని మహాప్రళయావసరంబున మృత్యుదేవత తనకు సహాయంబుగ జంతుసముదయంబుమీఁద నంతకుఁ గొనిపోవుచందంబునఁ గొటమొద్దవుం గొనిపోయి యమ్మయమాయాకారం బైనచ్ఛత్రాసు మెట్టుకొని చనుచెడు నడి విచిత్రంబుగా భంగం బగుటయుఁ దద్ద్వారపాలకు లత్యంతరౌద్రాకారు లై నేత్రకోణంబుల నగ్నికణంబులు రాల నీక్షించి యొరలు వెడలంగ నడిదంబులు పెఱికి ఝళిపించియు సంబళంబులు ద్రిప్పియుఁ గుంతంబు లెగవైచియు గుణారావంబు చెసంగఁ జాపంబు లెక్కువెట్టియు బాణంబులు తెగనిండ సంధించియు హుంకారములతోఁ జుట్టుముట్టి యోసికులద్రోహి తొలుత సరోవరంబునకుఁ జనునప్పు డున్న సంకెల లిప్పు డూడ్చు కొని నిశ్శంకం జను దెంచి దానవమయనిర్మితం బైనయిత్తులాపాత్రంబు విఱుగం ద్రొక్కితి నీవలన శత్రుభావంబు గానంబడి యున్నది యుపేక్షింపు మపేక్షింప కుండిన నిన్ను ఖండంబులు సేసి మాంసఖండంబులు భక్షింతు మనుచు నిర్బంధించిన. 2

గీ. కడవయంచున మునిఁగిన ♦ కపివరుండు
ధరణిమీఁదికి లంఘించి ♦ దర్పమెసఁగఁ

ప్రళయకాలంబునాఁటి భై ♦ రవునిరీతి
మిన్నుముట్టంగ నెంతయు ♦ మేను పెంచి. 3

సీ. వీరదానవమ స్త ♦ వేదండములమీఁదఁ
గంఠీరవము మాడ్కిఁ ♦ గవిసి కవిసి
చక్రవాళాచల ♦ సముదీర్ణ మగువాల
పాశంబుచేఁ జుట్టి ♦ పట్టి పట్టి
చండనిష్ఠురకాల ♦ దండంబుగతి నొప్పు
పెడచేత లోచేత ♦ నడఁచి యడఁచి
చటులవజ్రస్తంభ ♦ సన్నిభం బగునట్టి
పదయుగంబునఁ ద్రొక్కి ♦ మెదిపి మెదిపి
ఘోరకాలాభ్రభూరిని ♦ ర్ఘోషతుల్య
సింహనాదంబు సెలఁగింపఁ ♦ జిక్కి జీరు
పడఁగ నిమిషంబులోపలఁ ♦ గొందఱి చంపె
మఱికొందఱను దీనితో ♦ కుంపఁ దరమి. 4

ఉ. అంతట దైత్యసైన్యగత పవ ♦ నాత్మజుఁ గన్గొని పొంగి దేవ! నీ
వెంతయు దైత్యులం గడిమి ♦ నిప్పుడు చంపినవార్త విన్న న
త్యంతబలోగ్ర దైత్యపతి ♦ కడ్డము వత్తురు రాకమున్న భూ
కాంతుల రామలక్ష్మణులఁ ♦ గానఁగఁ బోదము రమ్ము వేగనన్. 5

మ. అనుచుం దోడ్కొనిపోవుచోఁ బవనజుం ♦ డాపట్టణంబొప్పఁ దా
మునువిన్నంతకు నేగిపద్మములకున్ ♦ మోదంబు పుట్టింపఁగాఁ
గనుఁగొంచు న్నసుర దైత్యవరులం ♦ గర్జించి భంజింపుచుం
జనియున్ వేగనఁ గాళికానిజనివా ♦ సం బుగ్రతం జేరఁగన్. 6

గీ. అట్లు చేరఁబోవ ♦ గుడిలోనఁ గలకలం
బాలకించి దైత్యు ♦ రాలిఁ జూచి
మధ్యరాత్రి నిద్ర ♦ మాని యీగుడిలోన
నెలమి నున్నవార ♦ లెవ్వ రనిన. 7

సీ. ఇది భద్రకాళికా ♦ సదనంబు దీనందు
నునిచినాఁ డక్షపుల ♦ దనుజనాథుఁ

డిప్ప డాకలకలం ♦ బెసఁగంగ మేలాఁగించి
యున్నవారలు కావ ♦ లున్నవారు
ఇంక వారికి నీకు ♦ నిచ్చోట ఘనమైన
యుద్ధంబు గలుగక ♦ యుండ దరయ
బలసత్వ మొప్పంగఁ ♦ బదిలుండవై చను
మనవుడుఁ బవమాన ♦ తనయుఁ డప్పుడు
భీకరాకారదైతేయ ♦ లోకనికర
తీవ్రకరవాలతుల్యంబుఁ ♦ ద్రిప్పుకొనుచు
నమితభుజసత్వసంపన్నుఁ ♦ డగుచు భద్ర
కాళికాద్వార ముద్ధతిఁ ♦ గదియుటయును. 8

వ. ఆద్వారపాలకు లతనిం గనుంగొని. 9

క. మువ్వురువేలుపులకుఁ జొర
నెవ్విధమున రానియట్టి ♦ యీపురికిని వీఁ
డెవ్వఁడో నిర్భయవృత్తిని
గొబ్బున నేతెంచె ననుచుఁ ♦ గోపం బెసఁగన్. 10

సీ. ప్రవిమలబ్రహ్మాండ ♦ పఙ్క్తులు చెదరంగ
భీకరస్ఫూర్తితోఁ ♦ బేర్చి యార్చి
కరవాలముసలము ♦ ద్గరచక్రపట్టిస
ధనురస్త్రశూలకుం ♦ తములు దాల్చి
చండబాహాదండ ♦ సంరంభ మొప్పఁగ
నొకఁ డొకఁడుకన్న ♦ నుక్కుమిగిలి
భానుబింబము నభ్ర ♦ పటలంబు వొదివిన
కైవడి గర్జించి ♦ కదియఁ బోదువఁ
జెనకుటయుఁ జూచి పావక ♦ శిఖలమీఁద
నాజ్యభాండంబు వైచిన ♦ నధికముగను
మండుచందాన మారుతి ♦ మండుకొనుచు
నుగ్రదైత్యులమీఁదికి ♦ నుతికి యుతికి. 11

క. సోలుచుఁ దలుపులమీఁదికిఁ
గూలఁగఁ బదయుగమునందుఁ ♦ గొందఱఁ దన్నెన్

వాలమునఁ జుట్టి కొండలఁ
గాళికి బగ్గిక్కి నేలఁ ♦ గనియంగొట్టెన్. 12

క. వనమునఁ గాంచ్చుజీవులు
పెనుమును ఘోరవిధంబునఁ దీర్చ ♦ పెంటలుగాఁగా
మనమునఁ గోపము మిగిలి
గొన నడఁ బిడుగ్గి చేసెఁ ♦ గొండలఁ బొడిచెన్. 13

ఉ. వేయిదికుఁ బర్వతాసమున ♦ వృక్షశిలాదులు నేల రాల్చి యు
ద్దండనటత్ప్రతాపమున ♦ దానవసైన్యముఁ జొచ్చి రక్తముల్
కండలు నిగ్గిగ్గిలుఁ గొండలుఁ బడి ♦ కట్టలు కట్టలు గట్టి పీనుఁగుల్
గొండలుగాఁ బొనర్చి నుండఁ గపి ♦ కుంజరుఁ డందఱఁ జంపె నుగ్రుఁడై. 14

చ. తొలఁగక శ్రీనర్యకాంతి నెన ♦ తోడనె పీతిని నేగుదేరఁగా
బలువడి కొలిక లయమును ♦ బంధురవృత్తిని జొచ్చి యెంతయుం
గలయఁగఁ జూచి మిన్నుఁ బొడఁ ♦ గానక మిక్కిలి యాత్మలోపలన్
గలఁగుచు నుండఁ గాళిఁ బొడ ♦ గాంచి కరంబులు మోడ్చి యిట్లనన్. 15

సీ. ఘనశూలఖడ్గకం ♦ కాళిహస్తాంబుజ
నాగకంకణవామ ♦ భాగపీఠ
లాలితోత్తుంగకుండ ♦ మాలికాలంకృత
సంపూర్ణసితభాను ♦ సన్నిభాస్య
సకలబ్రహ్మాండ ♦ సన్నుతిపదయుగ్మ
ఝంకారనినాదకాం ♦ డవవినోద
కమనీయసంతతి ♦ కరుణారసాపాంగ
స్ఫుటసమంచితపగం ♦ జ్యోతిరూప
యఖిలలోకంబులుఁ దల్లి ♦ వైననీదు
పవనమందున దైత్యుఁ ♦ డదయుఁ డగుచు
ధారుణీశులఁ గొనివచ్చి ♦ దాఁచినాఁడు
వారిఁ బొడగాంచి నాలోని ♦ వగపు మాన్పు. 16

వ. అని ప్రముఖ్కి యనేకవిధంబులం బ్రార్థించి యడిగిన నమ్మహాదేవి కైకొన
యున్న చందంబున నున్న నుతిఁగటకోపాతుం డై హనుమంతుండు గాళికం గనుం
గొని. 17

క. నినుఁ బెద్దసేసి వేఁడినఁ
గనికర మొదవంగ నన్నుఁ ♦ గనుఁగొన కాత్మన్
మనుజేశునిపై నలిగిన
ఘనకర్మికి నీకుఁ గరుణ ♦ గలదే తలఁపన్. 18

చ. పరహితమొప్పు రాఘవులఁ ♦ బ్రార్థన సేసినఁ జూడవైతి ని
ర్భరచటులోగ్రవాలమునఁ ♦ బట్టి విదల్పఁగఁ గూలి వీరమనోజ్ఞమై
యరుగుచు దైన్యభావమున ♦ నప్పుడ చూపెదుగాక యంచుఁ ద
త్పరిజనభూతము ల్వెఱచి ♦ పాఱఁగ హుంకృతితోడఁ జీరఁగన్. 19

సీ. ఉరగలోకంబు బిరబిరఁ ♦ దిరుగఁ దొడఁగె
నదరె భూదేవి దిక్కులు ♦ బెదరె నంత
నమ్మహాశక్తి కడుఁగంపి ♦ తాత్మ యగుచుఁ
బవనపుత్త్రుని వీక్షించి ♦ బలికెఁ బ్రీతి. 20

క. ఓహో! సహింపు మేటికి
ద్రోహము నామీఁద నూని ♦ రోషింపఁగ నే
నాహా! భానుకులేశుల
నాహారముఁ గొనఁగఁ దలఁచి ♦ యణఁతునె నీకున్. 21

క. దనుజుఁడు రాజులఁ గొనిరాఁ
జనునప్పుడు తెచ్చి దాఁచి ♦ చనునప్పుడు నే
ననఘాత్మ! యెఱుఁగ నెఱిఁగిన
నోఁగూడనిపాపమునకు ♦ నొడిగట్టుదు నే. 22

వ. అని యొక్కింతతడవు ముకుళితలోచనయై తనమనోవీథి సకలంబునుం బరికించియుం గానక తనభోజనాగారంబునందు దాఁచుట యెఱింగి యాక్షణంబున భూత సంఘంబులం బనిచి తెప్పించి తొలుత వాఁడు పెట్టినయుక్కుపెట్టితోన యిచ్చిన నిరుపేద పెన్నిధిఁ గని పుచ్చుకొనుచందంబునం బుచ్చుకొని యప్పెట్టెఁ దెరచి జాత్యంధునకు దృష్టి గలిగినఁ గడలేనికాంక్షతోడుతం జూచుచందంబునం జూచుచు నంకురితపులకాంగుం డై యానందంబునుం బొంది నిద్రాభంగంబు గాకుండఁ గ్రమ్మరం బెట్టి మూసి భుజంబున నిడుకొని యద్దేవికిఁ బునఃపునఃప్రణామంబులు సేయుటయు సకలరాక్షసుల కజేయుండవు గమ్మని దీవించి యంపుటయుం ఉద్దండి తోడనే చనుదేరఁ బట్టణంబు వెడలి యనతిదూరంబున నొక్క నిగూఢం బగుల తా

గృహంబునఁ బెట్టి బంధించి పదిలంబుగా దాఁచి దుర్దండిం గనుంగొని. 23

క. అలరఁగ మును నీతోఁ బలి
కిన నా ప్రతిన దప్పక ♦ బవరములోనన్
గల దైత్యవరుల నెల్లను
బొలియించక కొంచుఁ బోను ♦ భూమీశ్వరులన్. 24

క. ఉపకారికి నీకును బ్ర
త్యుపకారము సేయు దారిఁ ♦ దల్లములోనం
దవిలియుండుదుండెఁ గావునఁ
గపటాత్ముని ద్రుంతు నమ్ము ♦ కనుంగొను నన్నున్. 25

ఆ. అనుచు ధీరుఁ డగుచు ♦ నప్పుడు నప్పట్టి
నంటఁ బొడిచి రొప్పు ♦ దంబు లవని
మల్లఁ బడ్డ మీద ♦ మెల్లయుఁ బడఁద్రొచ్చి
మేటికోట లాగి ♦ పాటు సేసి. 26

సీ. ద్వారపాలుర ద్రొబ్బి ♦ వర్గంబులను నొంచు
బలుఁ గట్టుకుండఁగఁ ♦ బెనచి కొట్టి
వీథులయంగ నున్న ♦ వీర దానవకోట్లఁ
బాతిపోవకయుండఁ ♦ బట్టి చంపి
ప్రహరికర్తల బడి ♦ గాత్రసవ్యూహంబు
గాలఁ బడి పోఁగఁ ♦ దరిమి కూల్చి
పారిపోవు లున్నట్టి ♦ భయదానవావలిఁ
గిట్టి మార్కొనకుండఁ ♦ గీటడంచి
ఛత్రవేసండఘోటక ♦ పత్రిగములను
మట్టిమల్లాడి సంగరో ♦ న్మత్తుఁ డగుచుఁ
దిరుగుచుండంగ నయ్యెడ ♦ దీనవృత్తిఁ
దల్లడిందుచు హతశేష ♦ లెల్ల పాతి. 27

ఉ. అంతిపురంబువాకిట మ ♦ హాధ్వనితో దుత ముట్టిపెట్టు చో
నంతట నిద్దురారి విని ♦ యాత్మ గలంగఁగఁ బాఱుతెంచి నే
ర్రంతమములందుఁ గెంపెసఁగ ♦ నందఱఁ జూచి యదేల మీరు వి
భ్రాంతిని ముట్టిపెట్టితిరు ♦ పట్టెనొ మిమ్ముల భూతసంఘముల్. 28

క. అనవుడు భూతంబులు మా
కును మీకృపఁ జేయ వెట్లు ♦ కొట్నంబుల మ
మ్మును బట్టనోపునే యవి
యని పదముల కెఱఁగి పలికె ♦ రంతయుఁ దెలియన్. 29

సీ. విను చిత్తగింపుము ♦ దనుజాధినాయక
యురుబాహుబలుఁ డొకఁడు ♦ డేగుదెంచి
పంకనాళముఁ జొచ్చి ♦ శంకలే కేతెంచి
ద్వారనిర్మితమైన ♦ త్రాసు విఱిచి
కావ లున్నట్టిర ♦ కఱసితండములఁ జంపి
కాళికాలయము ను ♦ గ్రతను జొచ్చి
యద్దేవి నదలించి ♦ యవనీశతిలకులఁ
గొనిపోయి క్రమ్మరఁ ♦ గోప మెసఁగ
వచ్చి పురిఁ జొచ్చి గోపుర ♦ వప్రహర్మ్య
సదననికరంబు లన్నియు ♦ సదును సేసి
కడిఁది దైత్యులఁ బెక్కండ్రఁ ♦ బోడ వడంచి
మదగజాశ్వంబులను ద్రుంచి ♦ యెదురులేక. 30

క. వేటాడుచుఁ బురవీథుల
ఘోటింపుచు వారి లెక్క ♦ గొనఁ డెవ్వరినీ
యాటోప మొప్ప నాకపి
కీటంబును ద్రుంచి మమ్ముఁ ♦ గృపఁ బ్రోవఁగదే. 31

చ. అనవుడు దానవాధిపతి ♦ యాత్మగతంబున నిట్టివాని న
య్యనిమిషసిద్ధయక్షఖచ ♦ రాద్భుతపన్నగముఖ్యులందునం
గని విని యెన్నఁడు న్నెఱుఁగ ♦ గాఢపరాక్రముఁ డీతఁ డంజనా
తనయుఁడు తప్ప దంచు నతి ♦ ధైర్యము శౌర్యము మీఱ వేగనన్. 32

గీ. కలితవిమలరత్న ♦ కాంచనమయమైన
కొలువుకూటమునకు ♦ నలర వచ్చి
యతులసింహపీఠి ♦ నాసీనుఁడై మంత్రి
పుంగవులను బిల్వఁ ♦ బంపెటయును. 33

సీ. అఖిలకంటకుఁ డష్ట ♦ హస్తుండు బహుముఖ
సూచీముఖుఁడు రత్న ♦ లోచనుండు
ఘటనాసికుఁడు హ్రస్వ ♦ కర్ణుండు ద్విశిరుండు
కాంచుండు నగభయం ♦ కరుఁడు బలుఁడు
నిర్జరాంతకుఁ డూర్ధ్వ ♦ నేత్రుండు శార్దూల
దంష్ట్రుండు సింహాక్ష ♦ తనుఁడు విజయుఁ
డుష్ట్రభోజనుఁ డాహ ♦ వోన్మత్తుఁ డభయుఁడు
సూకరవదనుండు ♦ శూలజిహ్వుఁ

డలికచంద్రుండు మొదలుగాఁ ♦ గలప్రధాన
ముఖ్యు లేతెంచి పాదగాంచి ♦ మ్రొక్కి నిలిచి
గర్వదుర్వారసంరంభ ♦ కలితు లగుచు
నసురపతితోడ నిట్లని ♦ రెసఁగ మెసఁగ. 34

వ. దేవా! యీయూర్ధ్వరాత్రియందు మమ్ముం బిలువంబంప నవధరించితిరి యభియాతి
గలిగుండుఁగాదా కానిఁగనేని. 35

చ. జలధులు పుక్కిలించి కుల ♦ శైలము లేమను నుగ్గుసేసి య
ద్రులఁ బడిమార్చి దేవతల ♦ త్రుళ్ళడఁగించి దినేశచంద్రులం
బోలుపుఁ గోలఁగాఁ గొట్టి ఫణి ♦ పుంగవుచేయు దలంగ మట్టి ది
క్కరులు పగిలించి బ్రహ్మ నొక ♦ కొక్కెకుఁ దెచ్చెద మీతృణంబునన్. 36

గీ. పిలువ పెట్టు దేవ ♦ చింతింప నేటికి
శత్రుగణములమీఁదఁ ♦ జనుట మాకు
వేముకొదనఁ బెండ్లి ♦ చూడంగఁ బోయెడు
నట్లు కాదె నీదు ♦ కరుణ ననిన. 37

క. జనవాహకుల నేఁ డెదుట
హనుమంతుం డెత్తేఁగి వచ్చి ♦ యసురావలులన్
దునుమాడి వారిఁ గొనిచని
కనలుచు నిటవచ్చువాఁడు ♦ క్రమ్మఱ ననికిన్. 38

క. వాహినులతోడఁ జని మీ
రాహవమున నతనిఁ జంపుఁ ♦ డటు గాకున్నన్

బాహాపరితాపవిజయో
త్సాహముతోఁ బట్టి తెంపు ♦ సయ్యన నిటకున్. 39

చ. అని ఘటనాసికుం ఘటకు ♦ నష్టభుజుం బలునూర్ధ్వనేత్రునిం
బనిచిన వాండ్రు లోకములు ♦ భస్మము సేయఁగ నేగుదెంచి ప
త్యనుపమఘోరరాక్షసభ ♦ టావలి గొల్వ సఖంబు నెక్కి యే
దినియును మిన్నుఁ బ్రక్కలు దల ♦ దిక్కులు బ్రువ్వఁగ నేచి యార్చుచున్. 40

చ. అనిలజుఁ జుట్టుముట్టుకొని ♦ యద్భుతదివ్యశరంబు లుక్కునన్
ధనువున నిండ నేయుచును ♦ దారుణఖడ్గము లెత్తి వైచియుం
గొనకొని వాఁడిశూలముల ♦ గ్రుచ్చియుఁ గుంజరఘోటకంబులన్
మొనయఁగ డగ్గరించియును ♦ ముష్టియు దృష్టియు వీఁకఁ బోవుచున్. 41

ఉ. భానుకులేశ యప్పు డతి ♦ బాహుపరాక్రముఁ డాంజనేయుఁ డ
ద్దానవనాథుమంత్రిలను ♦ దద్భటులం గరిఘోటకంబులన్
ఊనినయల్కతోఁ బొదలు ♦ చుండఁ గనుంగొని మేను పెంచి సో
ద్యోన మహీజము ల్వేరికి ♦ దోర్బల మొప్పఁగఁ దాల్చి ధీరుఁడై. 42

సీ. కుంభినీభృత్సమా ♦ రంభంబు నణఁగించు
దంభోళిగతిని సం ♦ రంభ మలరి
భూరివిస్ఫుటమరు ♦ ద్భుగ్బృందములఁ జెండు
ఖగకులాధిపు మాడ్కిఁ ♦ గడిమి గలిగి
చటులనిర్భరమేఘ ♦ పటలంబుఁ దూలించు
జంఝానిలము రీతి ♦ జవము మిగిలి
గురుతరాద్భుతగాఢ ♦ ఘోరాటవిని గాల్చు
కార్చిచ్చులీల ను ♦ గ్రత వహించి
కాల్బలంబుల నురుమాడి ♦ కరులహరుల
నేపణంగించి రథముల ♦ నెల్ల జదిపి
వాల మంకించి బలునేల ♦ వ్రాలఁ గొట్టి
ఘటకు నెంతయు రక్తంబుఁ ♦ గ్రక్కఁ జంపె. 43

గీ. ఊర్ధ్వనేత్రుని బడఁ దన్ని ♦ యుదరకుండఁ
బట్టి నేత్రంబు లుద్ధతిఁ ♦ బగులఁ బొడిచి

హాలమునఁ [illegible] మఱి యష్ట ♦ హస్తుఁ గినిసి
పుష్పమ్మ [illegible] ♦ బొడుచుటయును. 44

క. [illegible]
త [illegible] ♦ గడువేగముతో
[illegible]
[illegible] ♦ ధరణిం గూలన్. 45

వ. అప్పుడు [illegible] దైత్యులు భీతిగదురం బాఱి మైరావణున కెఱింగించిన [illegible] యష్టభుజు శూర్పకర్ణు నరభయంకరు నిర్జరాంతకు [illegible] నభయు శార్దూలదంష్ట్రు నధికదంతు సింహకేతు [illegible] రక్తకూటాధముం జంపి రం డని పంపుటయు [illegible] పావకోజ్జ్వలులచందంబున నడచుచు వజ్రకవ [illegible] మహనీయకేతనాకీర్ణంబు లైనదివ్యరథంబు [illegible] తురంగబలసహస్రంబులు గొలువ భేరీనిస్సాణాది [illegible] నింగిముట్ట జగంబులు తల్లడం బంద మహోద్ధతిం [illegible] దాఁకి పుంఖానుపుంఖంబులై పర్వ నిశితవిశిఖజాలంబుల [illegible] సింహనాదంబు సెలంగ భుజం బప్పళించి [illegible] కవిసి మహాభయంకరవాలంబునఁ బదుర నూర్వుర నేవుర [illegible] బంధించి నభోమార్గంబునం జరజరందిప్పి విసరి [illegible] నవి జఠరంబులు వ్రెస్సి యొరలుచుఁ గరిఘటంబుల [illegible] విమదంబులుడిగిపాంకంబులు దొరంగి వజ్రపాతహతిం [illegible] గూలం గూలినవేగంబుననవి తుత్తుమురుగా [illegible] యప్పుడ యయ్యోధవరులు ధరాతలంబునకు లంఘించి [illegible] సలముద్గరగదాద్యాయుధంబులచేతం గుప్పిం [illegible] జలింపక మారుతాత్మజుండు త్రిపురదైతేయులం [illegible] రౌద్రానలస్ఫురితాత్ముండై యొక్క [illegible] శారిసమరినవిధంబున నొక్కొక్క [illegible] నుగ్గునంగించి విజృంభించి యార్చి వెండియు రణకౌతు [illegible] దైత్యు లతిభయాతురులై పోయి మైరావ 46
ణుంగాంచి యిట్లనిరి.

గీ. దైత్యవంశనాథ! ♦ తరుచరగమాత్రుఁ డిందు
గాఁ డతండు మంత్రి ♦ గణము నెల్ల
మితము లేనియట్టి ♦ చతురంగబలముల
తోడఁ గినిసి జమునిఁ ♦ జూడఁ బంపె. 47

క. అనవుడు దానవనాయకుఁ
డనికిని దాఁ బోవఁదలఁచు ♦ టది యెఱిఁగి మనం
బున భీతినొంది యాతని
వనితామణి వచ్చి కాంచి ♦ వగచుచు ననియెన్. 48

క. ఏలయ్యా! జీవితేశ్వర!
కాలము కాలఁ దెఱుఁగ కిట్లు ♦ కదలెద వనికిన్
వాలినకడిమిని ననిలజుఁ
గైలాసనివాసుఁ డైనఁ ♦ గలఁడే గెలువన్. 49

చ. మదిమదినుండి చెప్పినను ♦ మానక రాజులఁ దెచ్చి యున్నఁడున్
ఉదరనియిప్పురంబునకు ♦ నొప్పమిఁ దెచ్చితి వింక నైన దు
ర్మదముఁ దొఱంగి నీవు హను ♦ మంతుని దివ్యపదాబ్జయుగ్మమున్
ముదమునఁ గాంచు దానవస ♦ మూహముఁ గాచును నాతఁ డెంతయున్. 50

గీ. దనుజలోకనాథ! ♦ తరిగింపఁగా నీకుఁ
జలము మేలో కాక ♦ ఫలము మేలో
కలఁగుచున్న నాకుఁ ♦ దెలియంగఁ జెప్పవే
యనిన నతఁడు పలికె ♦ నబలతోడ. 51

సీ. బలభేదిఁ బట్టి దు ♦ ర్బలునిగా ఝాడించి
పావకుఁ బెనుమంట ♦ పాలు సేసి
సమవర్తి బింకంబు ♦ సమయఁగా నదలించి
దనుజేంద్రు నొకకోణ ♦ మునకు నొత్తి
నీరధీశ్వరువాఁడి ♦ నీఱుగా భర్జించి
గాలిని గాలించి ♦ తూలఁగొట్టి
విత్తాధిపతిని గ్రొ ♦ వ్వడలంగ బాధించి
చంద్రశేఖరుని ఖి ♦ న్నునిఁ జేసి

బ్రహ్మ మెప్పించి వరములు ♦ వడసినట్టి
నాకు లక్ష్యంబె యొక్కనా ♦ నరుఁడు నేఁడు
కడక నేతెంచి యిట్లీల ♦ పలికె తెలుపు!
నాపరితాపంబుఁ దలఁపక ♦ నాతి నీవు. 52

వ. అదియునుం గాక. 53

క. క్షాత్రంబు విడిచి భీతిని
శాత్రవుఁ బొడగాంచి లజ్జఁ ♦ జచ్చుటకంటెన్
జైత్రాసిధారచేఁ దెగి
వృత్రారిపదంబు గాంచి ♦ వెలయుట యొప్పున్. 54

క. కావునఁ బ్రాగ్యుత్తర మొగి
నీవల దగవేఁడి లోని ♦ కేగుమటన్నన్
దైవాజ్ఞ గడువనోపను
నీవశమే యనుచు సరిగ ♦ సెవ్వగలొదవన్. 55

వ. అయ్యవసరంబున మైరావణుండు మహాప్రళయాంతకుచండంబునం గోపించి నిష్ఠుర
ప్రథనచేతోముదంబునం బొంగుచు దివ్యచందనమాల్యాంబరాలంకృతుం డై
బాలారుణకిరణచ్ఛవి నపహసించుకిరీటంబు ధరియించి విద్యుల్లతానికరప్రతిమాన
శోభితంబు లగుమకరకుండలంబులు ధరియించి సంపూర్ణచంద్రికావిలసనోపమాన
మంజుకీలితంబు లగుపతకంబులు వెట్టి నవరత్నఖచితంబు లగుకేయూరంబులు
కంకణంబులు దొడిగి చతుర్దశలోకభీకరంబు లగుగండపెండేరంబులు వెట్టి కరవాల
శూలముసలముద్గరగదాఖడ్గచక్రక్షురికభిండివాలతోమరశరశరాసనాదివివిధశస్త్రా
స్త్రపాణియై నీలాంబుదోన్నతబంధురజవనాశ్వసహస్రశోభితంబును సముచిత
బహుఘంటికాకింకిణీనినదంబును సముత్తుంగభీషణస్ఫుటాష్టాదశచక్రభాసురంబును
నైనయానలాగ్రసంకాశం బగురథం బట్టహాసుండు సారథియై నడుపఁ దద్రథా
రూఢుండై బ్రహ్మాండభాండంబు లదరఁ బ్రస్థానభేరి వేయించి వందిజనకైవారంబును
మాగధమంజులగానంబును మంగళపాఠకపఠనంబును బెరసి వీనులకుం జల్లనై
పొలయఁ జటులభేరీనిస్సాణపటహశంఖకాహళాది భేరీరవంబులు మిన్నంది ఘోరున
గలంగ నతులోద్యత్స్ఫారనిర్మలమణిదీపికాసహస్రంబులు వెలుంగ ధవళవిచిత్రఛత్ర
చామరధ్వజంబులు తండోపతండంబులై మెండుమిగుల వేత్రహస్తులు వందడి జడియం
జెలంగుచు బరాబరులుసేయ నానావోత్కృష్టుం డై సూచీముఖరక్తలోచనవిజయ

కాండు లద్భుతదేదీప్యమానరథంబు లెక్కి యుభయపార్శ్వంబులఁ గ్రందుకొని నడువ మదగజాశ్వశరభగండభేరుండభల్లూకలులాయసింహశార్దూలవృకసూకరకుక్కుటప్లవంగమార్జాలజంబుకమకరదర్వీకరవ్యాఘ్రసాళువాహనంబుల నెక్కి వీరదానవసముదయంబులు పంతంబులు వలుకుచు బిరుదులు చెప్పుచుఁ దమకంబునఁ బ్రతాపోద్దీపితులై నేల యీనినవిధంబున బలసి నల్గడలఁ గిక్కిరిసి పన్ని విభ్రమస్ఫురితనిర్ధూతధూళిపటలంబు సకలలోకంబుల కంధకారంబు పుట్టింప నేకరూపంబై వలయంబర్వ నురుతరస్యందననేమీస్వనంబులును దురంగహేషారవంబులును మదభద్రఘుంకారంబులును సుగ్రభటసింహనాదంబులును రాక్షసబలకలకలాపంబులు నొండొంటిం గలిసి విభేదంబు లేక యేకధ్వనితోడ మించి దిక్కులకు భయంబు పుట్టింపం గదలి మహోద్ధతిం బోయి యప్రతిమప్రతాపుం డగు నాంజనేయుం గవఁ దాఁకి చుట్టుముట్టిన. 56

క. మృగముల నాఁకటఁ గనుఁగొను
మృగపతిచందమునఁ జూచి ♦ మే నుద్ధతితో
గగనంబు దాఁటఁ బెంచుచు
నగసప్తక మడల నొక్క ♦ యద్భుత మొదవన్. 57

సీ. భానుబింబంబులు ♦ పండ్రెండు నొక్కటై
తరుచరరూపంబుఁ ♦ దాల్చె నొక్కొ
మొగిమీఱు నగ్నులు ♦ మూఁడును నొక్కటై
యగచరాకృతి యొప్ప ♦ నడచె నొక్కొ
కడుజవంబున నేడు ♦ గాడ్పులు నొక్కటై
ప్లవగపుంగవురీతిఁ ♦ బరఁగె నొక్కొ
హరునిచిచ్చఱకన్ను ♦ గరళంబు నొక్కటై
యలవడఁ గపిచంద ♦ మయ్యె నొక్కొ
యనుచు దైతేయసైన్యంబు ♦ లదరి చెదరి
యల్లకల్లోలమై పాఱ ♦ నాంజనేయుఁ
డుగ్రదుర్వారపటునిష్ఠ ♦ రోగ్రభీమ
వాల మంకించి సంగర ♦ లోలుఁ డగుచు. 58

సీ. రథములమీఁదికిఁ ♦ బృథుశక్తి నలరించి
యురవరలై పాఱ ♦ విఱుగఁ ద్రొక్కి

కుంభికుంభస్థలంబులపైఁ ♦ గుప్పించి కుప్పించి
నఖపఙ్క్తిచేఁ జించి ♦ నష్టపఱిచి
వేఁటకుఁబోలుకేసరి ♦ మీఁదికి నురవడి
నుఱికి యచ్చో నేల ♦ నోరల నులిపి
పటుభయంకరనఖాగ్ర ♦ ఘటనఁదంబుమీఁది
నగసి నక్త్రము లోలగ ♦ నేపుఁ జూపి
యంకనముఁ బట్టి యడఁకించి ♦ యస్త్రశస్త్ర
తతుల నొప్పిన పటుయోధులఁ ♦ దఱిమి పట్టి
కాళ్లు వ్రేళ్లను రోమములు ♦ గఱము లుఱము
లొకఁడు వ్రక్కలించె మండ ♦ నుక్కడంచి. 59

వ. మఱియును సమరాంగణంబునం బెనఁగొనియున్న యుత్కటరోషంబు రెట్టింప నప్పవననందనుండు సింహనాదంబు చెలంగించి దక్షాధ్వరంబునాఁటివీరభద్రుండునుం బోలె సకలసేనాసైన్యంబులోఁ జొచ్చి నిర్భరసంగరలోలుం డగుచు వాలపాశంబునం బదుగురఁ బదిపదుల వేల లక్షలం బెనఁచి పట్టి నభోమార్గంబునం జెదరఁ జిమ్మి వసుంధరాతలంబున నయంబునం గట్టలుకట్టఁ ద్రెళ్లవైచుచున్నంతఁ దద్దైత్యవీరు లొక్కఁ డొక్కఁడం గనుఁగొనియె నక్కడక్కడ హనుమంతసహస్రంబు లై యుండిన భ్రమసి తమలో నొక్కఁ డొక్కఁడుం దలపడి యద్భుతదివ్యశస్త్రాస్త్రంబులు వేసియుం నడఁచియు వ్రచ్చియుఁ గ్రుచ్చియుఁ బీరంబు వోలివోని చలంబునం బోరుచు ఖండవిఖండంబులై కాలునుం గాలునుం బెనచుకొని కూలు కాల్బలంబులును నక్కాల్బలంబులమీఁదం గవిసి నుగ్గునూచంబులై దొర్లు రథంబులును రథంబులమీఁదం బడి సోలి మదంబున వ్రాలు తురంగంబులును నత్తురంగంబుల మీఁదం గూలి మత్తేభకళేబరంబులును నక్కళేబరంబులమీఁదం బడి చూర్ణంబు లగు సింహశరభశార్దూలగండభేరుండాదిక్రూరజంతువాహనంబులును నవ్వాహనంబుల సందడిం జడిగొని మడిసిపం దొరలు ఛత్రచామరాలవర్తధ్వజంబులు నై యెల్ల సైన్యంబులుఁ దెగటారి నప్పుడు రక్తలోచనుం డధికరక్తలోచనుం డై కనుంగొని రథంబుఁ దోలించి యిట్లనియె. 60

ఉ. నిలు నిలు పోకు వానరమ! ♦ నీచులఁ గొందఱఁ జంపి యుబ్బునన్
మొలఁగెదవిట్లు కాదు ఇఁకఁ ♦ మించినమచ్ఛరవృష్టిచేత నీ

తల నఱుమాడి రక్తమును ♦ ద్రావెద సత్కృప నీకు నద్దమై
జలజభవుండు వచ్చినను ♦ సైగణసేయక సంహరించెదన్. 61

క. అనవుడు మారుతి నిప్పులు
గనుగవలం దురల దైత్యుఁ ♦ గని రోషముతో
ఘనసాలవృక్ష మొక్కటి
యనువొప్పఁగఁ దాల్చి యరద ♦ మవనిం గూల్చెన్. 62

గీ. కూల్చి వాలంబు మెడఁజుట్టి ♦ కుదియఁ బట్టి
జన్మభూమికి బలిద్రిప్పి ♦ సకలభూత
కోటి వినుతింపఁ బెల్లార్చి ♦ కూఁకలిడఁగ
విసరివైచిన హతుఁడయ్యె ♦ విహ్వలించి. 63

ఉ. అంతటఁ గాండుఁ డల్గి ప్రళ ♦ యాంతకుకీలిని నేపుమీఱి య
త్యంతకఠోరభూరివిశి ♦ ఖావలిచే హనుమంతుదేహ మా
వంతయుఁ దప్పకుండఁ గడు ♦ నద్భుతలీలల చేసి ధీరుఁడై
యెంతయు మించి నన్నుతఁ డ ♦ హీనపరాక్రమమానసంబునన్. 64

క. అట తనతనువున నాటిన
చటులాస్త్రము లవని నురుల ♦ ఝాడించి మహో
త్కటకోపుఁ డగుచు దిక్కులు
పెటపెటపగులంగ నార్చి ♦ పృథుసత్వమునన్. 65

శా. చక్షుశ్శ్రోత్రతను జూచునంతఁ గడును ♦ త్సాహంబుతోఁ బొంగున
ప్పక్షీంద్రుండును బోలెఁ గాండుభుజద ♦ ర్పంబెల్ల వీక్షించి స
ద్వృక్షం బొక్కటి దాల్చి పూచిపటుదో ♦ ర్వీర్యంబునన్ ధీరుఁడై
రక్షోవర్గము తల్లడింప నొగి సం♦రంభంబునన్ వైచినన్. 66

గీ. గుఱ్ఱములు నాల్గు తేరు ను♦గ్గులుగఁ జెదర
ధనువు పేడెత్తి సారథి ♦ ధరణిఁ బడినఁ
గడిమిఁ గాండుండు పలుకయు ♦ నడిద మొప్పఁ
దాల్చి హనుమంతు నుద్ధతిఁ ♦ దాఁకుటయును. 67

క. పిడుగుఁ దడబఱుపఁ జాలెడు
పిడికిట నడిసెత్తిఁ బొడువఁ ♦ బెదవులవెంటన్

వడి నిక్కు మెఱుఁగు ఘనమై
బడి శాత్రవాయులకుఁ జూపెఁ ♦ బ్రాహ్మీసుతులకా! 68

క. ఘనమణిమడి వాఁడు గూలిన
విని సుంద సని ఘోరబాణ ♦ వితతుల నేయన్
భుజమన్య ముష్టుఁ బాటుల
కుంభ మొనక్కటి దాష్టుఁ బ్లాగ ♦ కుంజరుఁ డంతన్. 69

మ. కడుఁ బసమీరు నొక్కొకవిశి♦ఖంబును మూడకమున్న రథ్యముల్
బొడిగొడి ధారుణింబడఁగఁ ♦ ద్రుంచి మహోన్నతవాల మెత్తికీ
ల్మ్రపగఁగఁ జుట్టిపట్టి ♦ రథమండనముల్ చెదరంగఁ ద్రిప్పి బ
ల్విడి నెగనెత్తి వైచెఁ బల♦వించుచు రక్తము వెళ్లి ద్రెళ్లఁగన్. 70

సీ. అప్పు డుగ్రతతోడ ♦ నాహవోన్మత్తుండు
సూచీముఖుం డంతఁ ♦ జూచి మండి
గుణారోపమున మించు ♦ గుణచాపమున దివ్య
శరములు సంధించి ♦ చక్కఁ గదిసి
పాఱిపాఱి పుంఖాను♦పుంఖమై పర్వంగ
నేయుచోఁ గోపించి ♦ వాయుజుండు
వాలముఖంబునఁ ♦ వడి వాని బంధించి
బలుచాపములు ద్రుంచి ♦ పాఱవైచి
యున్న మొనంబుతో నుతఁ ♦ బంటఁ దన్ని
యునసి యుష్ణాన నొక్కట ♦ నిరియఁ బట్టి
సక్కముఖకలు విఱుగంగ ♦ నొక్కి చంపి
సింహనాదంబు సెలఁగించె ♦ సృష్టి గలఁగ. 71

వ. అంతటనంత మైరావణుండు నిశ్శేషంబుగా సైన్యంబు దెగటారిన నధికరోషావేశంబుతో నెఱమంటలు గన్నుల నుప్పతిల నాంజనేయు నీక్షించి రథంబుఁ గదియందోలించి భూభాగనభోభాగంబు లాకంపింప నురుతరశరాసనంబు గుణారావంబు సెలఁగ నెక్కుపెట్టి సింహముఖ శార్దూలముఖ భల్లూకముఖవరాహముఖాది మార్గణపరంపరలు కులనగేంద్రంబుమీఁదం గాలాభ్రంబు వర్షించుచందంబున నిగుడింప నక్కపివీరకంఠీరవంబు గనుంగొని యిప్పుడుగదా మత్తోక్కపబడబానలంబునకు భవత్సైన్యసాగరంబు గ్రోలంగలుగుట యని భయద్విరోగదుఃఖావేశంబునం బొరలు

శాఖామృగసైన్యకోటికోకనదీకూలంబగుమహాభీలవాలమున్నార్చి గూర్చియప్రాణంబులు ఖండించి తత్సమీపశైలవృక్షంబులు రెండుచేతులఁ బూని దనుజనందనుపైఁ బాఱఁ బ్రచండకోపమున వైచిన నద్దానవేంద్రుండు చలింపక నిష్ఠురారావంబుచే నవి నడుమనే తుత్రించి విజృంభించి యిట్లనియె. 72

ఉ. పంకజగర్భుఁ డొండె బలి♦బంధనుఁ డొండె పురారి యొండె ని
శ్శంకను మాఱెనట్టినృప♦చంద్రుఁడు రాఘవుఁ డొండె కాక నా
హాంకపుబాణవహ్ని నినుఁ♦బోటికిఁ జేరఁగ నెట్లువచ్చు నో
మ్మంకను లావుసేసితివి ♦ యింతెయె చాలును నీకుఁ బావనీ! 73

క. చలమునఁ బోక యెదిర్చినఁ
గలశాంబుధి దాఁటినట్టి♦గతియును ద్రోణా
చల మెల్ల పెఱికి తెచ్చిన
బలిమియు వెడలింతు ననినఁ ♦ బవనజుఁ డనియెన్. 74

చ. దనుజదురాత్మ! నీకు నిఁకఁ ♦ దస్కరవృత్తిని జొచ్చి మాయ నీ
దినకరవంశ్యులం దొడరి ♦ తెచ్చినపద్ధతిఁ బోవరాదు నా
ఘనతరవాలరోమమునఁ ♦ గట్టి జగంబులు మెచ్చ నిన్ను న
య్యనిమిష లెల్ల భీతి నిట ♦ నడ్డము వచ్చినఁ గావఁ జంపెదన్. 75

మ. అని శైలంబులు వీఁకఁ దాల్చి యతులో♦ద్యద్వేగసంరంభ మొ
ప్పన మీఁదం బడవైచి తన్ని భుజద♦ర్పం బాఱఁగా నిచ్చినన్
దనుజేంద్రుండు దలంక కార్చి యలుకం ♦ దట్టించి దుర్వారుఁ డై
హనుమంతున్ సకలాంగము ల్బడిపె ఘో♦రాస్త్రానువర్గంబులన్. 76

క. నిండినచలమున నతఁ డొక
కొండ వడి వ్రైచె వైవ ♦ గొబ్బున నడుమన్
ఖండించె నసుర నాలుగు
ఖండంబులు గాఁగ దానిఁ ♦ గడుచిత్రముగన్. 77

గీ. అంతఁ బవననూనుఁ ♦ డత్యంతరోషంబు
మనములోనఁ బొడమి ♦ పెనఁగొనంగ
దనుజుమీఁద వైచె ♦ ఘనవృక్షపఙ్క్తులు
తోడ నేయఁ జేతు ♦ లాడకుండ. 78

వ. ఇట్లువైచిన.

ఉ. క్రూరనిశాటుఁ డస్త్రము మఱిఁ ♦ గొంకక తిన్నఁగఁ బోసి నారి వి
స్తారముగాఁగ నిల్గిచి ♦ దిక్కులు తల్లడమంద నార్చి వి
స్తారమహోగ్రకోపశిఖ ♦ చక్షులఁ బర్వఁగఁ జూచి యేసినన్
మారుతిబాహుమధ్య మస ♦ మానగతిన్ వడి గాడిపాఱఁగన్. 79

ఉ. దానఁ గలంక మాని వెడ ♦ దంబుగ మూర్ఛఁ బెనంగి తేరి య
ద్దానవనాయకుప్పటిని ♦ దారుణభూరుహశైలసంఘముల్
పూని యుపేక్షసేవ నవి ♦ భూరిశరంబుల నేసి వాఁడు తో
ట్రోపఁగ ద్రుంచినన్ వెఁ గడు ♦ దోర్బల మొప్పఁగ సాహసంబునన్. 80

వ. అంత. 81

క. పుట మెగసి తాళవృక్షము
చటులోద్ధతిఁ బూని పెఱికి ♦ సారథి నవనిన్
విటతాటముగఁ బడ వైచెను
బటుభుజసత్త్వంబు మెఱయఁ ♦ బవనజుఁ డలుకన్. 82

చ. చలమున దానవుం డపుడు ♦ సారథియున్ రథికుండు దానయై
జలధులు నబ్జజాండములు ♦ ఝల్లనఁగా నొకబొబ్బ వెట్టి భూ
తల మదరంగ దేవ గడుఁ ♦ దారుణ బీరము వాఱఁ దోలి చే
తులు సిరోవ నేసఁ బలు ♦ తూపుల మారుతపుత్త్రు గాడఁగన్. 83

వ. ఇట్లేసినం గడిమిఁ దొరంగ కతండు నంతకంతకు భుజాటోపంబునం బొంగుచు హుంకారంబుతో రథోపరిభాగంబున కుప్పరం బెగసి పదఘట్టనంబులచే ఘోటకంబులఁ గీటడంచి చక్రంబులు వక్రంబులుగా విఱిచి నిష్ఠురప్రధనభీకరం బగు వాలం బఱకించి యొడసి చాపంబులు తుస్సిపోవైచి లలాటకర్ణమధ్యంబులఁ బిడికిటం బొడిచెఁ బొడుచుటయు సమస్తభూషణంబులు చెదరి కొండొకసేపు జగజగం దిరిగి రక్తంబులు గ్రక్కుకొనుచు వసుంధరాతలంబునం బడి మూర్ఛం బొంది యాక్షణంబునం దెలసి విరథుం డయ్యు మహాప్రతాపంబునం బదాతి యై నిలిచి యి ట్లనియె. 84

చ. తెలసితి నాదువర్తనము ♦ వీనులసోఁకినయంత మాత్రలో
వలపలు వోదు రక్కఱఁగి ♦ వాసవుఁ డాదిగ దేవసంఘముల్
గలఁగక భూరిబాహుబల ♦ గర్వము చూపితి వీవు మేలు కొం
దలపడకుండు మింక వెడ ♦ దం బగుమద్ఘనశస్త్రరాజికిన్.

మ. అని మార్తాండ మరుత్సురాభ మగును [illegible]
దనుజాధీశుఁడు కేలఁ బూని పటుసాం[illegible]
హనుమంతున్ వడి వైచె వైచిన [illegible]
దునిమెం దానిని గండ్రితై పడ [illegible] 86

ఉ. అంతట నిర్జరారి విల యాంతకరీతిని బేర్చి [illegible]
దగ్రగదాయుధంబు భయ దంబుగఁ జేత ధరించి [illegible]
నెత్తి యుదల్చి వైవ నది యేపున మంచుమ నేఁగ [illegible]
గోత్రముఫాలదేశము మహోద్ధతి మీఱఁగఁ దాఁకి నెంచెయున్. 87

క. అగ్గదతాఁకున కలయుచు
నగ్గిరిచరుఁ డవని వ్రాలి యతివేగముతో
నగ్గలిక లేచి యురువడి
నగ్గిరిపురిపుని వైచె నచ్చటిగిరులన్. 88

చ. దనుజవిభుండు వెండియును దట్టపుఁ గోపముతోడ [illegible]
గని యొకశక్తి వైవ నది కాలగళస్ఫుటఫాలనేత్రసం
జనితమహాదవాగ్ని సదృశంబుగ మండుచు తీవ్రఘంటికా
నినదము లుప్పతిల్ల నతినిష్ఠురవృత్తిని రాఁగ నెంచెయున్. 89

క. తూలక తచ్ఛక్తిం గని
వాలం బంకించి యపుడు వసుధం బడ మై
రాలఁగ బిట్టడఁచెను వడి
వాలిసహోదరునిమంత్రి వాలినకడిమిన్. 90

క. దనుజాధీశ్వరుఁ డప్పుడు
హనుమంతుపరాక్రమమున కచ్చెరువందుచున్
మును భద్రకాళి యిచ్చిన
సునిశితఖడ్గంబు వైవఁ జూచిన నంతన్. 91

మ. దిగిభేంద్రంబులు మ్రొగ్గె మిన్నగిలె నద్రిశ్రేణు లల్లాడెఁ బ
న్నగనాథుండు దలంకె వార్ధు లినికెన్ నక్షత్రముల్ రాలె భూఁ
బగిలెం ధారిణి పంకజాప్తశశిబింబంబుల్ గడు న్మ్రగ్గె ము
జ్జగము ల్తల్లడమందె బ్రహ్మ దలఁకెన్ బ్రహ్మాండభాండంబు పెకలెత్తెఁగన్. 93

చ. అనిలతనూభవుండు వెస ♦ నంతకుమున్న నిశాటు వైవఁ బ
ట్టినయినచేతికొంకిఁ గని ♦ డెందములో భయ మింతలేక య
య్యనిమిషులుఁ ద్రిలోకవాసులు ♦ కే నిజభృత్యుఁడ నైతినేనియుం
జని యిది వానిఖడ్గమును ♦ జయ్యనఁ ద్రుంచెదుఁగాక యుగ్రతన్. 93

క. అనుమనస్ సైచె నతం డె
త్తిన యయ్యెఁ గవల్పకుండ ♦ దిక్కులు వడఁకన్
జని ఖడ్గము బరిమార్చెను
జనవర! నీనామమంత్ర ♦ సామర్థ్యమునన్. 94

చ. త్వరితముతోడ దానవుఁడు ♦ వాలు కరంబునఁ బట్టి దీన నే
సురగరుడోరగామరుల ♦ శూరుల శత్రులఁ జంపినాఁడ వా
నరవర! నిన్ను గెల్చుటకు ♦ నాకు భరంబె యటంచు నవ్వి ని
ర్భరపటులాగ్రహం బెసఁగఁ ♦ బల్కెను నాతఁడు ధీరచిత్తుఁడై. 95

ఉ. అల్పనిశాచరేంద్ర! వెస ♦ నాలములోపల నీకు నిర్వృథా
జల్పము లాడనేల బల ♦ సంపదఁ జూపెదుఁగాక నాదుసం
కల్పము సెప్పెద న్వినుము ♦ కంజభవాదిసురేశవాయుభు
క్కల్పులు తోడువచ్చినను ♦ దాఁగినఁ బోరిన నిన్నుఁ జంపుదున్. 96

వ. అని మరుత్తనయుండు సమస్తలోకంబులుం బగుల సింహనాదంబులు సేసి మైరావణుం గదిసి వాలు వాలంబునం దిగిచికొని విఱిచి పాఱవైచిన నతం డాననంబునఁ బావకజ్వాలలు భుగులు భుగులున వెడల్ప నీక్షించి యట్టహాసంబుతోడుతం బిడికిళ్లు సాఁపుచుఁ గదియుటయు విజృంభించి పావని గని కరకమలంబు లవనీతలంబున జఱచియు భుజం బప్పళించుకొని యుల్లంబు మల్లడిగొను కోపంబు వెల్లివిరియ మల్లయుద్ధంబునకు బల్లిదుండై తొడంగె నప్పు డయ్యిరువురు ప్రచండమార్తాండబింబంబులచందంబున మండుచు మహాప్రళయకాలమేఘద్వయంబును గులమహీధరయుగ్మంబును గంభీరవయుగళంబును దంభోళియుగళంబును దలపడువిధమ్మునం దలపడి వృత్రామరేంద్రాదులభాతిని గుమారతారకుల మాడ్కిని శంకరగజాసురేంద్రు లట్లపడి సంతకంటకం బొంగుచు నొండొరులం జేరుచుఁ బాయుచు రాయుచు డాయుచుఁ బట్టుచుఁ గొట్టుచుఁ గఱచుచుఁ బొడుచుచు నడుచుచుఁ ద్రొక్కుచుం బోరుచో రక్తసిక్తాంగులై వసంతసమయంబునం బూచినశాల్మలీకింశుకావనీరుహంబులచాడ్పున నుండి రాసమయంబున. 97

క. కడు నలిగి గాలికూరిమి
కొడుకు వడిం దాఁకి యార్చి ◆ గురుసత్త్వమునన్
బిడికిటను దనుజువక్షముఁ
బొడిచిన నపు డేపుదొఱఁగి ◆ పుడమిన్ ద్రెళ్లెన్. 98

క. వ్రాలిన నంతట వానిం
గాలునిపురి కంప నాకుఁ ◆ గల్గె నటంచున్
ఆలోకింపఁగ దానవుఁ
డాలోనన తెలిసి మీఱి ◆ యతికోపమునన్. 99

చ. పటుగతి కాలదండనిభ ◆ బాహువు లెత్తియుఁ బాఁపుకొంగడి
క్రటములు చెంగలింప బెడి ◆ దంబుగ నార్చుచు వచ్చి తోఁకఁ బై
కుక్కుటముగఁ జుట్టుపట్టుకొని ◆ కుమ్మరిసారెవిధంబుఁ ద్రోఁప మ
ర్కటవరుఁ ద్రిప్పి వైచెఁ దను ◆ కంపముతోడ ధరిత్రిఁ ద్రెళ్లఁగన్. 100

ఉ. ఆకపిసింహుఁ డంతట ర ◆ యంబునఁ గంపను మాని లేచి యు
గ్రాకృతితోడ నింకఁ దెగ ◆ టార్చెదఁ గాకని చాఁచి దైత్యునిన్
భీకరవాల మెత్తి వడిఁ ◆ జొచ్చి గళం బవలీలఁ ద్రుంచె నా
రీకరమ స్తకంబుఁ గడు ◆ వీఁక సుపర్వుఁలు దుంపుగ నటన్. 101

క. చటుల మగువీనికడి మిం
తటఁ దీఱె నటంచు నలరి ◆ తరువరుఁ డరుగన్
గుటిలనిశాటుఁడు క్రమ్మఱ
నట యొక్కఁడఁ బోయె దంచు ◆ నష్టము దాఁకెన్. 102

ఉ. మచ్చర మొప్ప నంత హను ◆ మంతుఁడు రాక్షసుఁ జూచి యోగ్రతన్
నచ్చెరు వంది వీనిఁ దెగ ◆ టార్చిన నెప్పటియట్ల వీఁడు గా
ర్చిచ్చువిధంబునం గవిసెఁ ◆ జెచ్చెర వాలము పెంపుఁ దప్పెనో
జచ్చుట కల్లయో యిది ని ◆ శాచరమాయయొ యంచు శీర్షమున్. 103

చ. చఱచెను వాల మెత్తి ఘన ◆ సత్త్వము మీఱఁగ దైత్యు నుగ్రుఁడై
గఱచెను వాఁడు వాయుజుని ◆ కంఠ మతం డమరారిదంతమున్
విఱచెను రక్తము ల్దొఱఁగ ◆ వీకను దద్దనుజుండు పావనిం
బఱచెను ముష్టిఘట్టనలఁ ◆ బావని ద్రచ్చెను గోళ్ల నాతనిన్. 104

[illegible] కెంపిరుగు [illegible] ధీరవిక్రమశాలి మదంబుతోడ నా
ఖండలుఁ [illegible] ఖండములఁ జక్కన నద్రిపక్షముల్
[illegible] దేవతలు గాల్లను సంగరావనీ
[illegible] సంఘము [illegible] మాటికి మెచ్చఁగఁ ద్రుంచె నెంతయున్. 105

[illegible]
[illegible] ♦ నసురాధముఁ జే
[illegible]
[illegible] ♦ మఱి చిత్రముగన్. 106

[illegible] ♦ ధంబునఁ జెన్ను దొలంగ కెంతయుం
[illegible] ♦ కంపము నొందఁగ నార్చి పేర్చి య
[illegible] ♦ యట నద్రిచరాధమ! పోకు నిల్వుమీ
నిను [illegible] ♦ నేనిటఁ బోవఁగనిత్తు నావుమన్. 107

[illegible]
[illegible] ♦ మఱియుం గలఁడో
[illegible]
[illegible] ♦ వచ్చెనో పోరన్. 108

అనుచు [illegible] గంధసింధురఘీంకారంబులు వీనుల సోఁకిన [illegible] సంగరోత్సాహంబునం దిరిగి యవలోకించి [illegible] మఱియును. 109

[illegible] ♦ కాళ్లుచేతులు గూడఁ
దిగిచి [illegible] ♦ తిరిగి [illegible]
[illegible] ♦ [illegible] దొంటి
[illegible] ♦ వచ్చియుండు
[illegible] ♦ తునియలు గాఁ జేసి
[illegible] ♦ వచ్చి యుండు
[illegible] ♦ [illegible]
[illegible] ♦ దప్ప కుండు

నున్న వీక్షించి మారుతి ♦ యగ్ని శాటుఁ
జలముఁ దక్కంగ నెండియు ♦ సంహరించి
చెలఁగి ఘనపక్షి చట్టలు ♦ చీఱి ప్రేవు
పొలుపు చెడఁ గ్రొక్కి యంతటఁ ♦ బొమ్మ్రటంచు. 110

క. త్రొక్కినయాతణమునఁ గని
కెక్కినచోద్యంబుతోడ ♦ నెలమి దలిర్పన్
రక్కసుఁడు కోలను జొచ్చిన
దిక్కరిచందమున వెడలె ♦ దిక్కులు వణఁకన్. 111

క. అనిలజుఁ డంతట వానిం
గనుఁగొని నీమాయ లెల్లఁ ♦ గడచనె నింకన్
దునిమెద నిట రమ్మనుచును
ఘనవృక్షం బెసఁగ దైత్యుఁ ♦ గడిమిం దాఁకెన్. 112

చ. జగదధినాథ! యక్కపిని ♦ శాచరనాయకు లప్పు డాజిలోఁ
దెగువయుఁ బెంపు సొంపు పటు ♦ దృష్టియు ముష్టియు నొక్కతుల్యమై
తగఁ గడుఁబోరి రెంతయును ♦ దారుణమూర్తుల నట్టికీర్తి నీ
యుగమున నెవ్వరుం దొడరి ♦ యుద్ధము సేయఁగఁ జూడ మెంతయున్. 113

క. అనవుడు విని రఘురాముఁడు
ఘనమున నాశ్చర్య మంది ♦ మైరావణునిన్
మునివర మఱి యేవిధమున
హనుమంతుఁడు గెల్చె ననిన ♦ నతఁ డిట్లనియెన్. 114

చ. అనిలతనూజుఁ డయ్యసుర ♦ నాగ్రహ మొప్పఁగఁ జంపఁ జంపినన్
దనుజుఁడు వెండియున్ బ్రిదికి ♦ తత్కపినాథుని నొందు నొంచినన్
గనుఁగొని వాని నప్పటికిఁ ♦ గాలునిప్రోలికి నంపు నంపినన్
ఘనతరసత్త్వుఁ డై యతఁడు ♦ గ్రమ్మఱి వాసరుఁ బోరఁ బోరినన్. 115

క. పవనతనూజుఁడు వెస న
ద్దివిజారిని జంపువిధము ♦ దెలియక మిగులన్
వివశుం డయి వీక్షింపుచు
బవరముఁ జాలించి తనదు ♦ భావములోనన్. 116

ఉ. హెచ్చినయట్టితోడ రిపు ♦ లిద్దఱిలో నొక రెవ్వరేనియుం
జచ్చినదాఁకఁ బోరు టది ♦ సాంగముగాక మహాద్భుతంబుగాఁ
జచ్చుచుఁ బుట్టుచుం బొడరి ♦ సారెకు వచ్చినవాని గెల్వఁగా
వచ్చుట సాధ్య మేగతిని ♦ వధ్యుఁడు వీఁ డని చింతఁ గుందఁగన్. 117

క. మైరావణునిసమ్మత్యావు
దారుణమాపంబుతోడఁ ♦ దా నై యలుకన్
జీరువిధమునఁ దనిలజు
నారయ దుర్గండి సేరి ♦ యప్పుడి ట్లనియెన్. 118

చ. తనకుఁ జమైంద్రప్రాణములు ♦ ధాతవరంబునఁ జేసి మేనిలో
నునుపఁడు దన్నిమిత్తమున ♦ నుద్ధతితోడుత నెన్ని మార్లు దుృం
చినఁ దెగి క్రమ్మఱం బ్రదికి ♦ చెచ్చెరఁ బోరఁగ వచ్చుఁ గావునన్
వనచరనాథ! వీని గెలు ♦ వంగను దుర్లభ మెన్నిభంగులన్. 119

గీ. అనిన విష్టించి ప్రాణంబు ♦ లసుర మేన
నుండ కేగిన సెగముల ♦ నుంచుఁ జెప్పుమ
వాని మర్మంబు వానాల ♦ వహ్నిచక్ర
వాళగిరి దాఁటిపోయిన ♦ వాలుగంటి. 120

చ. అనవుడు నిప్పుకోత్తమము ♦ నందు మహాబిల మొప్పుచుండు దా
నను గుహయొక్కఁ డొప్పుచును ♦ నవ్యముగాఁ గనుపట్టు నందులో
ననుపమ మైనగుండు గల ♦ దందును నేకబిలంబు లుండు న
గ్గనులఁ జరింపుఁ దుమ్మెదల ♦ కైవడి నెప్పుడు వానిప్రాణముల్. 121

క. ఒకగనిలోపలితుమ్మెద
లొకగనికిం బోవు; వాని ♦ నొకమతిగాఁ జం
పక యొకట నొకటఁ జంపినఁ
బ్రికటితముగ బ్రదికి తొంటి ♦ భంగిన యుండున్. 122

ఉ. కావున నేకతుమ్మెదల ♦ గ్రిక్కిఱి నొక్కఁటఁ గూడఁబట్టి నీ
లావునఁ జంపితేని విక ♦ లత్వముఁ బొందుచు నాఁడె భూమిపై
రావణుఁ డీల్గి యంతకపు ♦ రంబున కేగుటగాక తక్కినన్
జేసినశాంబరాదులకుఁ ♦ దీరదు గెల్వఁగ వీని నావుడున్. 123

ఉ. దండధరాకృతిం గినిసి ♦ దానవనాయకుఁ డంతలోన దు
ర్దండిని జూచి యి ట్లనియె ♦ దానవవంశమునందుఁ బుట్టి నీ
దండిఁ దొఱంగి పేదగతి ♦ దైన్యము నొంది మదీయభూరిదో
ర్దండపరాక్రమంబునను ♦ దాయకు మర్మము లంది యిచ్చితే. 124

మ. అని క్రూరోక్తుల దూరఁ బల్కి ప్రకటో♦ద్యద్వీరహుంకారముల్
దనరన్ మారుతి గిట్ట నొంచె నతఁ డం♦తన్ వాని నీక్షించి చ
య్యన వాలంబునఁ జుట్టి పట్టి చనఁ దా♦నందంద కాఱించి మే
దినిమీఁదం బడవైచె వజ్రి వెస న♦ద్రిన్ వైచుచందంబునన్. 125

వ. ఇట్లు వైచి. 126

చ. తడయక ధీరుఁ డై యొకప♦దంబునఁ గంఠముఁ ద్రొక్కి పట్టి పి
డ్వడ నొకపాద మద్రికిని ♦ బారఁగఁ జాఁచి యతీంద్రవర్గమున్
బొడముగఁ గుంటితోఁ జిసికి ♦ భూతలమందున వైచె వైచినన్
వెడలె సురారిప్రాణములు ♦ విస్ఫుటమేఘరవంబుతోడుతన్. 127

వ. ఆసమయంబున. 128

సీ. కులగోత్రములతోడఁ ♦ గులగోత్రసంఘంబు
నిరుపమోన్నతులచే ♦ నివ్వటిల్లె
భోగీంద్రుఁ డాత్మేచ్ఛ ♦ భోగించె నొకవేయు
శిరముల రత్నంపు♦సిరులు మెఱయఁ
గూర్మి దైవారంగఁ ♦ గూర్మంబు తల యెత్తె
తల యెత్తరా దను♦తలఁకు మాని
కిటి భూమిదేవికాఁ♦గిటిలోన భోగించె
దనుజభరక్రాంతి♦చనఁ జెలంగి
భువనముల కెల్ల మోదంబు ♦ వొడమె దిక్కు
లెలమిఁ దళుకొత్తి మిక్కిలి ♦ యిచ్చఁ బొంగెఁ
ననిలజుని కర్థి వలగొని ♦ యలఁత మ్రొక్కి
సన్నుతులు సేసె దుర్దండి ♦ సమ్మదమున. 129

క. హనుమంతుఁ డంతఁ గృపతో
దనుజాంగనఁ జూచి నీదు♦తనయునిఁ గొంచుం

జనుదెమ్ము దైత్యలోక
మ్మనకుం బట్టంబుఁ గట్టి ♦ పోయెద ననినన్. 130

వ. అతికుతూహలంబునం బోయి కారాగృహంబున ననేకదుఃఖంబులం బొందుచున్న కుమారుం గాంచి హనుమంతుప్రసాదంబున భవత్కర్మపాశంబులు విఱుగ డయ్యె నమ్మని తద్వృత్తాంతం బంతయుఁ దెలియం జెప్పి శృంఖలాబంధంబు లూడ్చి పోవైచి శుద్ధోదకంబుల స్నానంబు సేయించి దివ్యగంధమాల్యాంబరభూషణాలంకృతుం జేసి కొనివచ్చిన నతండు పావనిం గాంచి పాదపద్మంబులకు సాష్టాంగం బెఱఁగి లేచి ముకుళితహస్తుం డై సవినయంబున నిట్లని నుతించె. 131

దండకము.

శ్రీరామచంద్రాంఘ్రిపంకేరుహాస్వారభృంగా జగత్ప్రాణపుత్త్రా మహాదేవవర్యా ధరాపుత్త్రికాశోకగాఢాంధకారాబ్జమిత్త్రా సురారాతివంశాటవీభీమదావాగ్నిరూపా దినేశాత్మజామాత్యముఖ్యా దశగ్రీవసైన్యాద్రిసందోహదంభోళిహస్తా సుపర్వాణగంధర్వసిద్ధోరగాధీశవిద్యాధరస్తోత్రపాత్రా చతుర్వేదవేదాంగశాస్త్రప్రవీణా భవాంభోధిఝంఝాసమీరా సుహృజ్జంతుహృన్నిర్మలాబ్జాకరా దాససంచారహంసా అహంకారమైరావణక్రూరసర్పేంద్రదామోదరస్యందనా సత్కృపాలోచనాంభోజయుగ్మా పటుస్థూలసూక్ష్మావతారస్ఫుటద్బాహుశుంభత్ప్రతాపా మహాదివ్యయోగీంద్రనిష్కల్మషధ్యానముద్రప్రకాశోరుతత్వస్వరూపా సుధాసాధసత్కాంచనాభీష్టధర్మాత్మభోగాపవర్గప్రతిష్ఠప్రభావా జితారాతిషడ్వర్గపంచేంద్రియా సర్వభూతాత్మకా సర్వలోకాశ్రయా శ్రీహనూమంతదేవా నమస్తే నమస్తే నమస్తే నమః. 132

చ. అని బహుభంగులన్ వినతుఁ ♦ డై వినుతించినఁ గన్నదమ్ములన్
ఘనకరుణామృతంబు దొలుఁ♦గన్ దగఁ గన్గొని పాణిపల్లవం
బునఁ దను నంటఁ గాఁ దిగిచి ♦ పొల్పెసలారఁగ గారవించి నీ
జననిహితోక్తి కిచ్చఁ గడు♦సంతస మందితి నిన్నుఁ బ్రోచితిన్. 133

వ. అని ప్రియపురస్సరంబుగా సుభాషితంబుల సంభావితుం జేయ నత్తఱిఁ గారాగృహపాలకు లతిభయాతురు లై యంతఃపురంబునకుం జని. 134

సీ. ఇరుగెలంకుల దైత్య ♦ తరుణీకదంబంబు
కొలువ గద్దియమీఁద ♦ నలరు దాని

సలలితసత్కళా♦సౌభాగ్యరేఖలఁ
పౌలోమి యొప్పులఁ ♦ బఱగుదాని
నవరత్నమయభూష♦ణములకుఁ దనమూర్తి
భూషణం బై యుండఁ ♦ బొలుచుదాని
మృదుపాణిపద్మంబు♦మెఱుఁగుఁ జెక్కిటఁ జేర్చి
తనభర్తసేమంబుఁ ♦ దలఁచుదాని

వృద్ధపుణ్యాంగనలు సెప్ప ♦ వీను లలరఁ
గథలు వినుచున్నధర్మమా♦ర్గంబుదానిఁ
గలితతన్వంగి మాతంగిఁ ♦ గాంచి మ్రొక్కి
హస్తములు మోడ్చి కడుగంపి♦తాత్మ లగుచు. 135

క. అనిలోపలమైరావణు
ననిలజుఁ డణఁగించి యతని♦యల్లునిఁ గరుణన్
దనుజేశ్వరుఁగాఁ గావిం
చినకథ సకలంబుఁ దెలియఁ♦జెప్పిరి వరుసన్. 136

క. చెప్పిన విని కడుభయమున
నప్పద్మదళాక్షి యులికి ♦ యతిశోకముతోఁ
గప్పుకొని మూర్ఛచేఁ బడి
తెప్పిరి భువిఁ బుణికి పుణికి ♦ ధృతి చెదరంగన్. 137

ఉ. అల్లన యాణిముత్తియము ♦ లాఁకలిదీఱ మెసంగి వీలుదా
మొల్లక పాయగాఁ నమియ♦నుర్విని రాలెడురీతిఁ గప్పులై
ఝల్లనఁ గంటినీరు కుచ♦శైలములం దువలంగ జేడ్చు ను
త్ఫుల్లసరోజనేత్రి తన♦పూరుషు సారెకుఁ బేరువాడుచున్. 138

వ. ఇట్లు శోకించి శోకాంధకారంబు మిక్కుటం బగుటయు నచ్చటిదైత్యకాంతలు తోడుతం జనుదేర. 139

చ. సురుచిరమైనవెన్నడుము ♦ స్రుక్క వణంక ముఖేందుచంద్రికా
స్ఫురణ గరంబు వాడి నను♦పాంకపుఁజన్గవ రాయఁ బెన్నెరిం
దురిమినపుష్పదామములు ♦ దూలఁ బిఱుందు కరంబుభారమై
విరసము దోఁప లేచి పల♦వింపుచు నల్లన వేగ నేడ్చుచున్. 140

సీ. వేఁడి విరించిపదవి ♦ వేయుమాఱులు దాఁక
నాచేఁ జోఁదరిమిన ♦ యవఘళుండు?
వేఁడి కృతాంతుము ♦ వ్వెట్టికింకరులతోఁ
బనిఁ గొన్న యసమాన ♦ భవ్యయశుఁడు?
వేఁడి జలోధిపు ♦ వినుతభూషణములు
గానుకఁ గొన్న శృం ♦ గారమూర్తి?
వేఁడి కుబేరుని ♦ విక్రమం బెడలించి
పురిఁ జూఱబెట్టిన ♦ భూరియశుఁడు?
వేఁడి గంధర్వభుజగేంద్ర ♦ విబుధయక్ష
సిద్ధవిద్యాధరాసుర ♦ స్త్రీకదంబ
సురతవినోదమంగళ ♦ సూత్రగాత్రి?
వేఁడి జయశాలి? నాప్రాణ ♦ విభుఁడు వేఁడి? 141

వ. అనుచు వగచుచుండె. 142

సీ. తవిలి పేగులు జన్ని ♦ దంబులు గావించి
రమణఁ బాడెడుబ్రహ్మ ♦ రాక్షసులును
బుఱియలు మస్తకం ♦ బులు పేరులుగఁ జేసి
నృత్యమాడెడుభూత ♦ నివహములును
గుత్తుకబంటిగా ♦ నెత్తురంబయుఁ ద్రావి
జోకనై గిఱిగొడి ♦ డాకినులును
బుఱియలు మాంసపుం ♦ బలుగఁ దొలఁగోని
యాకలించెడుపట్టి ♦ శాకినిలును
గుండియలు మ్రింగి దిగకున్న ♦ గ్రుక్కమిడిచి
ధరణిఁ బొరలాడు పినుముది ♦ దయ్యములును
ముసురుకొంజాల్గు ముద్దలు ♦ మునుఁగ మెసఁగి
బోకిళ్లు సుకేయుం దుబలితంపు ♦ రక్కసులును 143

క. కాళీవ్యసనంబాటి పెకుచ
దవ్వులఁగని పాఱుఁడవి ♦ దయ్యపుగములన్
మవ్వపు మెదదున మత్తిలి
నవ్వెడు బేతాళములును ♦ నక్కలును మెదలన్. 144

సీ. హరునిచే మడిసిన♦యంధకాసురు నాఁడు
మెసఁగమే కడుపాఱ ♦ మేదిరములు
పర్జన్యుచే నాజిఁ♦బడినవృత్రుని నాఁడు
ద్రావమే రక్తంబుఁ♦దనివి దీర
హరిచేతఁ ద్రెళ్లిన♦మురదానవుని నాఁడు
మ్రింగమే శవముల♦మెచ్చు లావవ
సేనానిచేతఁ జ♦చ్చినతారకుని నాఁడు
భక్షింపమే మాంస♦పర్వతములు
మనసువుట్టిననిటువంటి♦మధురమైన
లెస్సనంజుళ్లు చవిగొన ♦ లేము గాక
యనుచు నానందమునఁ బొంగి♦యనిలపుత్త్రి
సన్నుతులు సేయుఁ ఘనపి♦శాచములు గలిగి. 145

వ. మఱియు గరుడకేతనుహస్తాంబుజంబునుంబోలె శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గాదిదివ్యాయుధప్రకరంబై రత్నాకరంబునుంబోలె వీరవైరేయకిరీటకోటినిర్మలమణిప్రభాభాసురంబై కాళరాత్రిసదనుంబోలె భూతబేతాళశాకినీడాకినీకదంబనివాసంబై మహారణ్యంబునుంబోలె సింహశరభశార్దూలగండభేరుండభల్లూకవరాహాదిసంకీర్ణంబై చంద్రశేఖరాలంకారంబునుంబోలె భయంకరచర్మాస్థిమస్తకానేకసంకలితంబై నిర్జరసుందరీనర్తనశాలయుంబోలెఁ బటవపణవమృదంగకాహళఘంటికానంతవిచిత్రబహురూపసమంచితంబై కందర్పకింశుకోద్యానంబునుంబోలె నసగ్గళరక్తధారాప్రవాహస్ఫుటదారుణద్యుతిపటలమయంబై కనకమహీధరంబునుంబోలె మహితసుపర్ణభూషితసంజనితరజోరంజితంబై గనుఁగొన నద్భుతంబై మరుత్తనయుప్రిశాపానలజ్వాలాభీలంబై యున్నయకాలనిమధ్యంబునం బడి యున్నమైరావణుం గాంచి చేర నరిగి. 146

ఉ. హా దనుజేశ! హా జితము♦రారితనూభవరూప! హా ధన
శ్వేదసమగ్ర! హా సమద♦విక్రమ! హా కులశైలగర్వభే
ద్యాదినిలింపగాఘతిమి♦రాంబుజబాంధవ! హా ప్రియేశ! నీ
కీదురవస్థఁ జావ లిఖి♦యించెనె బ్రహ్మ లలాటపత్త్రికన్. 147

చ. అనుచుఁ గరంబుల న్నురము ♦ నాననముం గడు మోదుకొందు న
ద్దనుజవరేణ్యు[illegible] బడి ♦ తద్దయు మూర్ఛిలి యొట్టకేల క

ల్లన నొగలయి[illegible] [illegible] ◆ లదగుచు దేహము పట్టి చూచుచున్
గనుగొని [illegible] ◆ [illegible] పడిం [illegible] నేడ్చుచున్. 148

సీ. సురభయంకర [illegible] ◆ [illegible] పొందు
[illegible] యా[illegible] ◆ పడిన విధట
ద[illegible] ◆ [illegible] యా[illegible]మున ట్టి
[illegible] యా[illegible] మాగి ◆ యున్న విధట
నఖిల [illegible] ◆ [illegible] లిచ్చిన
[illegible] యా[illegible] ◆ గతివి దల్ప
గా[illegible] ◆ [illegible]
[illegible] యా[illegible] ◆ ద[illegible] యనుచు

న[illegible] ◆ గుదములందుఁ
గాఁగిటను [illegible] ◆ గలఁగి [illegible]
య[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] సోలు. 149

ఉ. [illegible] ◆ నాఁడిఁ బొందుచు నెల్ల భంగులన్
[illegible] ◆ దీమస మెప్పుడుఁ [illegible] వేల నేఁ
[illegible] ◆ యేమిటి కల్గితి వింత నాథ నే
[illegible] ◆ [illegible]గతి గల్గు [illegible] జెప్పవే. 150

చ. [illegible] ◆ [illegible] విష్ణుఁడు రాఘవుండు నీ
కతనివి [illegible] ◆ నప్పుడ చెప్పను కాక [illegible]
[illegible] ◆ [illegible] యు
[illegible] ◆ [illegible] జెప్పనే. 151

ఎంత[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ గలఁగుఁ గలఁగి. 152

[illegible]
[illegible] ◆ [illegible] నీ

వెక్కడి కేగితి వర్మ్మిలి
నక్కడ కే వత్తుఁ గొంచు ♦ నరుగవె కరుణన్. 153

వ. అనుచ నెలుంగెత్తి రాళ్లుగఱంగ నేడ్చుచున్న దానవపురాలిం గనుంగొని యాంజనేయుండు దయారసభాషణంబులతో నీలమేఘునితో నిట్లనియె మహాశోకార్ణవంబున మునుంగుచున్న యత్తలోదరి నూరడంబలికి మదాజ్ఞఁ జేసి వైరం బుడిగి దనుజేశ్వరునకుఁ బరలోకక్రియ లొనర్పు మనవుడు నతం డట్లకాక యని పోయి మాతంగిశోకంబు వారించి వైదికానుష్ఠానంబున మంత్రపూర్వకంబుగా నతనికి నగ్నిసంస్కారాది కృత్యంబు లాచరించి క్రమ్మఱ నేగుదెంచి హనుమంతునకు మ్రొక్కి ముకుళితహస్తుం డై నిలుచుటయు నప్పురంబునం గల దానవానీకంబులం బిలువంబంచి తన కుమారు మత్స్యవల్లభుం బిలిపించిన నతండు వచ్చి పాదగాంచి సాష్టాంగం బెఱఁగి నిలిచి ముకుళితకరకమలుం డై. 154

ఉ. దేవ సమీరనందన మ♦దీయమనఃకమలార్కబింబ య
ద్దేవనిశాచరాదులకుఁ ♦ దేరి కనుంగొనరానియట్టి మై
రావణుఁ జంపి దిక్కులను♦రాగమునొంద సమస్తలోకముల్
ప్రోవఁగ నీకె కాక తల♦పోయఁగ నెవ్వరికైనఁ జెల్లునే. 155

క. అనుచు ననేకవిధంబుల
వినుతించిన సంతసిల్లి ♦ విమలోదకముల్
గనకకలశంబులందునఁ
దనరఁగఁ దెప్పించి దైత్య♦తతి జయవెట్టన్. 156

క. మంచిముహూర్తమునందు స
మంచితమతి నీలమేఘు ♦ నభిషేకము సే
యించి జగంబులు దన్ను ను
తించఁగఁ బవమానసుతుఁడు ♦ దేజం బెసఁగన్. 157

ఉ. భువియును మిన్ను వారధులు♦భూధరపఙ్క్తులు దారకంబులున్
రవిహిమధామబింబములు ♦ రాఘవుకీర్తి గలంతకాల ము
త్సవమున నొప్పి యిప్పురి ని♦శాచరకోట్లకు నెల్ల రాజ వై
యవిరళనీతి నుండు మని ♦ యర్మిలిఁ బట్టముఁగట్టె నెంతయున్. 158

వ. తదనంతరంబ. 159

చ. జనవర మత్స్యవల్లభుని ♦ సత్కృపతో యువరాజ్యవైభవం
బున కభిషిక్తుఁ జేసి యొగి ♦ పూర్వసురావళి నెల్ల నీతిమైఁ
బనిగొని నీలమేఘునకు ♦ బంధురకీర్తి ధనంబుఁ గూర్చి నీ
వనఘ! సుఖస్థితిం బ్రదుకు ♦ మందను బల్కెను గారవంబునన్. 160

క. చాలించు మింక మదివగ
లాలించుము పుణ్యచరితె ♦ లనిశము జిహ్వన్
గీలింపుము సత్యవాక్యము
పాలించుము దైన్యపరులఁ ♦ బ్రమదం బెసఁగన్. 161

క. చేరకు పాతివ్రత్యులఁ
గోరకు పరధనము లెంతె ♦ కోపం బైనం
బోరకు విప్రులతో డను
నేరకు కలలోన నైన ♦ నిష్ఠురభాషల్. 162

క. మనుపుము దీనజనావళి
మనుపుము బాంధవులఁ బ్రీతి ♦ మఱి దాసవులన్
దనుపుము పితృదైవంబుల
వనుపుము సత్కీర్తి దిశల ♦ కరుగం జేర్మిన్. 163

వ. మఱియును. 164

చ. దురితఫణీంద్రగారుడము ♦ దుర్భవనీరద మారుతంబు ని
ష్ఠురభయదోరురోగకుల ♦ పర్వతవజ్రము గాఢశోకసా
గరబడబానలంబు రిపు ♦ గంధగజాధిపసింహ ముగ్రత
స్కరతిమిరార్కబింబము జ ♦ గన్నుత రాఘవనామ మారయన్. 165

ఉ. మంగళవైభవాలయము ♦ మానితముక్తికురంగలోచనో
త్తుంగపయోధరపరికట ♦ మర్గనిరర్గళ నేత్రభాసురా
లింగనసౌఖ్యకారణము ♦ శేఖమహీజము భక్తకోటిహృ
త్సంగసుపర్ణభూధరము ♦ సంగతి రాఘవనామ మారయన్. 166

క. కావున రాఘవనామము
భావంబునఁ బదిలపఱచి ♦ బాంధవగురు దీ
నావళి దుర్దండినిపై
రావణపతి మనిచి మనుము ♦ రాజసనాథా!. 167

వ. అని జ్ఞానోపదేశంబుగాఁ బలికి సుగ్రీవాదులెంతశోకంబునం గుందుచుండుదురో తడవయ్యెం బోవలయు ననవుడు నీలమేఘమత్స్యవల్లభు లాదిగాఁగలయెల్లవారలు పునఃపునఃప్రణామంబులు సేసి జయవెట్టినం గరుణాకటాక్షుం డై యందఱు సుఖంబుండుండని వేఱువేఱ వీడుకొలిపి తదనంతరంబ వాయువేగంబునం గదలి తొలుత మిమ్ముం దాఁచినలతాగృహంబుఁ దరిసి దానికిఁ బ్రదక్షిణంబుగాఁ జొచ్చి యప్పేటికఁ దెఱచి మీయున్నచందంబుఁ జూచి యతికుతూహలంబునం బొంగి యప్పెట్టియ క్రిమ్మఱ మూసి యెత్తుకొని యాగృహంబు వెడలి కదిలి. 168

క. శిరమున మూపునఁ బెట్టియ
ధరియించుచు నుబ్బి కణఁగి ♦ దాఁటుచుఁ బదముల్
గరిమెం బాడుచు నాడుచు
సరభసగతిఁ దెచ్చెఁ బ్లవగ♦సైన్యముకడకున్. 169

ఉ. అంతటఁ బంకజాప్తకులుఁ ♦ డాదిగ నెల్లకపీంద్రవర్గముల్
చింతఁ దొఱంగి చిత్తసర♦సీరుహము ల్వికసింప రాక్షస
ధ్వాంతదివాకరుం బలిహి♦తప్రసవర్త్మను వాయుసూను స
త్యంతముదంబునం బొదలు♦నట్లు యెదుర్కొని సందడించుచున్. 170

క. కొందఱు కౌఁగిటఁ జేర్చిరి
కొందఱు నుతియించి రాత్మఁ ♦ గూరిమి భక్తిం
గొందఱు వలగొని తిరిగిరి
కొందఱు ప్రణమిల్లి రమిత♦కుతుకం బలరన్. 171

క. అటమీఁదఁ బుష్పవర్షము
పటుతరముగఁ గురిసె ధరణిఁ ♦ బ్రబ్బుకొనంగాఁ
జటులత సురదుందుభులు
తఱటనినదం బలర దివిని ♦ దద్దయు మ్రోసెన్. 172

క. పాడిరి తుంబురనారదు
లాడిరి యచ్చరలు విబుధు♦లంబరవీథిం
గూడిరి గనుఁగొన దానవు
లోడిరి యింకనుచు మాను ♦ లుబ్బిరి యంతన్. 173

చ. అనిలసుతుండు పేటిక ర♦యంబునఁ దొల్లిటిచోటఁ బ్రీతితో
నునిచి కవాట మూడ్చి కడు♦నొప్పుగ మీసుఖనిద్రగందకుం

జను వెడలించి యల్లన పె♦డంగగుసెజ్జలఁ బెట్టి పాదముల్
గొనకొని యొత్తుచున్ నిదుర♦గూరక మేల్కొని యుండె నంతటన్. 174

చ. కలువలు గుందఁ దామరలు ♦ కౌతుకమందఁ జకోరవర్గముల్
చలమును బొంద జారజన♦సంసువిహారము పెంపు గుంద ది
క్కులు వెలుఁగొందఁ దస్కరులు ♦ గుందఁ దమఃపటలంబు చింద వే
ల్పులు వొగడొంద భాస్కరుఁడు ♦ పూర్వమహీధర మెక్కె నెంతయున్. 175

ఉ. అంతకుమున్న మేల్కొని ర♦యమ్మున మీ రొగిసాంధ్యకృత్యముల్
సంతసమొప్పఁ దీర్చి కపి♦సైన్యము గొల్వ దశాస్యుఁ దుంచి ని
శ్చింతను సీతఁ గొంచు వెసఁ ♦ జెచ్చెర వచ్చితి రీచరిత్ర మా
వంతయుఁ బావనిం దెలుపఁ ♦ దర్కసుతాదులు సెప్ప రేమియున్. 176

వ. అని యగస్త్యుండు సెప్పుట విని యుదంచితపులకాంకురుం డై యానందబాష్ప
పూరంబులు రెప్పల నప్పళించుచు హనుమంతుం గనుంగొని చేరం బిలిచి గ్రుచ్చి
కౌఁగిటం జేర్చి తొడలపైఁ గూర్చుండ నిడుకొని కరకమలంబులం గపోలంబులు
పుడుకుచు నత్యాదరంబున సకలసభాసదులు విన ని ట్లనియె. 177

ఉ. తామరసాసనాదులకుఁ ♦ దప్పక కన్గొనరానిభీమసం
గ్రామములోన నక్కడిది♦రాక్షసవర్గము నీఱుసేసి మ
ద్భామను ప్రాణముం దగఁ బు♦నర్భవమొందగ నుద్ధరించి తిం
కేమిటఁ దీరు నీఋణ మ♦హీనపరాక్రమ వాయునందనా! 178

క. విను ప్రాణంబులకీతని
దనరుచు వర్తిల్లునట్టి♦తమ్ములు నాకున్
మును మువ్వు రింతనుండియు
ననఘా! నీతోడ నల్వు♦రైరి ధరిత్రిన్. 179

క. అని యప్పుడు ధరియించిన
యనుపమనవరత్నభూష♦ణాదుల నెల్లం
బెనుపొందఁ దొడిగి తద్దయుఁ
గొనియాడి యగస్త్యుఁ జూచి ♦ గురుమతిఁ బల్కెన్. 180

చ. పరహితశీలుఁ డై వెలయు♦పావని చేసినప్రాణదాన మి
ట్లనుమగ మీరు నాకుఁ దగ♦నానతియీక యుపేక్షచేసిన

బరమమునీంద్ర లోకములు ♦ ప్రస్తుతిసేయఁగ నుండుప్రోల్లస
త్తరణికులుండ నయ్యును గృ ♦ తఘ్నుఁడు నా ధరనుండ వల్వదే. 181

వ. కావున మునివరా నీకతంబున హనుమంతుసచ్చరిత్రంబు సకలంబును వీనులపండువు గా వింటి నని యనేకభంగుల నుతియించి దీనికిఁ బ్రత్యుపకారంబు సేయ నేమి గల్గునో యని చింతించుచుండునయ్యవసరంబున మాహూర్తికు లేగుదెంచి దేవా మజ్జనభోజనంబు లవధరించుసమయం బయ్యె నని విన్నవించుటయు నయ్యింగితం బెఱింగి యయ్యగస్త్యుండు మొదలైనమహామును లందఱు లేచి రాఘవసందర్శనంబునకుఁ బునరాగమనంబు మాకుఁ గలుగవలయుఁ బోయివచ్చెద మని వేదమంత్రంబుల నాశీర్వదించిన వారలదివ్యరత్నపుష్పంబులఁ బూజించి నమస్కరించి యనుపుటయుఁ దమతమనిజాశ్రమంబులకుం జనిరి. అనంతరంబ సకలభూపాలసంఘంబుల బంధుమిత్రామాత్యభృత్యవర్గంబుల ననిపి కొలువుచాలించి యనుజవర్గంబులు గొల్వ హనుమంతుమూపునఁ గరకమలంబు లూఁదుకొని యంతఃపురంబున కరిగె నంత. 182

క. అనుజన్ముల వేర్వేఱను
ననిపి సుగంధోదకముల ♦ నభిషేకుం డై
ఘనవస్త్రభూషణావలు
లను వొప్పఁగఁ దాల్చి చంద ♦ నాలంకృతుఁ డై. 183

గీ. కమ్మబూలు ముడిచి కం ♦ జాప్తునకు నర్ఘ్య
మిచ్చి తల్లులెడకు ♦ నేగి మ్రొక్కి
యాంజనేయుచరిత ♦ మంతయు వినుపించె
నతులభక్తి భూమి ♦ సుతయు వినఁగ. 184

క. వినుపించిన వా రనిలజుఁ
గనుఁగొని యతిభక్తి మ్రొక్కి ♦ కడలేనికృపా
వననిధి దేల్చుచు నిట ర
మ్మని చేరఁగఁ బిల్చి పలికె ♦ రభిమత మెసఁగన్. 185

ఉ. పావని దీనికిం దగిన ♦ ప్రత్యుపకారము నీకు సేయ మా
కీవును నర్కవంశమిపు ♦ డెల్లనునిల్పితివంచు దివ్యర
త్నావళు లర్థి నిచ్చి ముద ♦ మారఁగ దీవన లిచ్చి రంతటన్
రావణవైరి పత్కె నను ♦ రాగ మెలర్పఁగఁ దల్లితోడుతన్. 186

చ. అనుజుఁడు మంత్రియున్ సుతుఁడు ♦ నాప్తుఁడు భృత్యుఁడు ప్రాణబంధువుం
డనుభయదాసురార్ణవమునందు ♦ మునుంగకయుండఁ బ్రోచె నీ
యనిలసుతుండు నేను నితఁ♦డాప్తులు మిక్కిలి హత్తియుండఁ బొ
త్తున భుజియింపఁగావలయుఁ ♦ దొరపుభక్తిని నీవు వెట్టఁగన్. 187

వ. అనవుడు నక్కౌసల్యయు నగుంగాకయని భోజనాగారంబులలోపల నుచితాస
నంబులఁ గూర్చుండఁబెట్టి యయ్యిరువురమధ్యంబున. 188

చ. ఒసపరియైనరాజనపు♦టోగిరమున్ మిరియంపుఁగూరలుం
గసగసలానవాలుఁ గడు♦గమ్మనినెయ్యిని బిండివంటలున్
రసములు పాయసంబు మధు♦రంపుఫలంబులు నూరుగాయలుం
బసగలభక్తితోఁ బసిడి♦పళ్లెరమందునఁ బెట్టె నెంతయున్. 189

వ. అప్పుడు రాఘవుం డాపోశనపూర్వకంబుగఁ బ్రాణాహుతులు గైకొని భుజియింపం
దొడంగుచు నాంజనేయునకుఁ బరిహర్షంబుతో భుజియింప సెలవు వెట్టిన నతం
డత్యానందంబునుం బొంది యద్దివ్యప్రసాదపూరితం బగునప్పళ్లెరం బెత్తుకొని లేచి
తన్నుం గనుంగొన్నవారినేత్రంబుల కుత్సవంబు వుట్టించుచు వెల్వడి కపిసైన్య
మధ్యంబునకుం బోయి శరణాగతరక్షామణిబిరుదాంకుండును దురితపరిహారవరదా
భయహస్తుండును దుష్టనిగ్రహశిష్టప్రతిపాలకుండును సర్వజీవదయాపరుండును సర్వ
లోకాశ్రయుండును బ్రహ్మరుద్రాదిదేవతాస్తోత్రపాత్రుండును వేదవేదాంతవేద్యుం
డును బురాణపురుషోత్తముండును నాదిమూలవిగ్రహుండును గారణజన్మావతా
రుండును గైవల్యదాయకుండును నైనశ్రీరామచంద్రుని దివ్యప్రసాదంబునకు రారో
యని పిల్చుటయు సుగ్రీవాంగద సురేజ్య పనస నల నీల జాంబవంత సుషేణ
గుహ్యక గంధమాదన కేసరి జ్యోతిర్ముఖ గజ గవయ గవాక్ష పావకాక్ష ఘోరాక్ష
వాలపాశ వేగదర్శి గ్రథన మహానాద సూర్యప్రభ ధూమ్రాక్ష జంభారి గిరిభేది
ద్వివిద మైంద శరభ సన్నాహాదిబాహాంతరితతరుచరసేనాసహస్రంబులు కుతూహ
లంబులం బొదలి కదలి యమృతంబునకుం బొదివినబృందారకసందోహంబుచందం
బున నొండొరుల గడువం బాఱుచు మూపు మూపునం ద్రోయఁ బరివేష్టించి
యొక్కఁ డొక్కనిం ద్రొక్కుచు నొక్కుచుఁ గరకమలంబు లొగ్గినఁ గరువలిసుతుం
డెంతయుఁ బ్రసాదంబుఁ బంచిపెట్టుచో నధికసమ్మర్దం బగుటయు నతిదూరంబు
నం బొలుచునగస్త్యవృక్షం బెక్కి వెండియుం బంచిపెట్టి కొందఱకుం జాలకున్నఁ
బత్రింబులు దత్పాత్రంబునఁ దివిచి పంచి పెట్టునెడ. 190

26052
25.3.73

చ. ఘనతరసత్కృపారసము ♦ గన్నులఁ బిక్కటిలంగ నెంతయుం
దనరుచు లేఁతనవ్వు వద♦నంబున వెన్నెలగాయఁ జారునూ
తనమణిభూషణావలుల ♦ దట్టపుఁగాంతులు సందడింప స
య్యనఁ జనుదెంచె రాఘవధ♦రాధిపుఁ డక్కపిసేనలోనికిన్. 191

చ. పవనతనూజ నీవల? ♦ భక్తికి మెచ్చితి నిష్టమేది యు
త్సవమున వేఁడు రమ్మనుచుఁ ♦ జండభయంకరపఙ్క్తికంధరా
ర్ణవబడబానలం బగుక♦రం బొగి నెత్తి కదల్చి పిల్చినన్
సవినయమొప్ప వచ్చి ధరఁ ♦ జాగిలి మ్రొక్కి నుతించి యిట్లనున్. 192

ఉ. అచ్చరలేమ లెంతయు న♦హర్నిశముం జనుదెంచి పాడఁగా
నచ్చపునీకథామృతర♦సాంబుధిలోపల నోలలాడుచుం
బొచ్చెము లేక మిమ్ముఁ దల♦పోయుచు నుండఁగనిమ్ము నాకు మీ
సచ్చరితంబు ధాత్రిఁ గొన♦సాఁగినదాఁక వరంబు రాఘవా! 193

క. అనవుడు నిది యిచ్చితి నీ
కని గౌరవభాషణముల ♦ ననయంబును నె
మ్మన మలరఁజేసి ప్రీతిని
ననుపమ మగుహార మిచ్చె ♦ నతిముద మొదవన్. 194

వ. తదనంతరంబ కొలువుకూటంబున కేతెంచి రత్నసింహాసనాసీనుం డై తమ్ములం బిలిపించి యాంజనేయునకు ననేకప్రియపూర్వకంబుగా సంభావనంబులు సేసి యిట్లనియె. 195

చ. ఘనతరభీషణాబ్ధి నొక♦కాలువ కైవడిఁ గట్టి రావణున్
అనిమొనఁ బుత్త్రబంధుసచి♦వాప్తయుతంబుగఁ జంపి జానకిం
గొని చనుదేర మీకతనఁ♦గూర్చినశూరతగల్గె నాకు నే
మని నుతియింతు మిమ్ము నన♦ఘాత్ముల సత్పరమోపకారులన్. 196

ఉ. కావున లావుసేసితిరి ♦ కార్యము గల్గినవేళఁ గ్రమ్మఱన్
వావిరి మమ్ముఁ జూడఁజని♦వత్తురుగాని కడింది మీరు మీ
తావుల కేగి యుండుఁడు చె♦డంగకు సౌఖ్యత లొప్పఁగాంచుచు
న్నానృపు వార లేగిరి ప్ర♦ణామము లెంతయుఁ జేసి వేడుకన్. 197

సీ. అంత దివ్యభూష♦ణావలు లర్థితోఁ
గను విభీషణునకుఁ ♦ గట్ట నిచ్చి

పిలువఁ బంపినఁ బ్రభుఁ ♦ బ్రీతి వత్తువు గాని
యనుచు ననుప నొప్పికొ ♦ యరిగె నతఁడు. 198

వ. అంత. 199

సీ. చతురంబునిధిమధ్య ♦ జనపాలు రేతెంచి
చెప్పినయుడిగంబు ♦ సేయుచుండఁ
దలఁచినప్పుడె దేవ♦తలు గగనంబున వచ్చి
యీప్సితార్థము ♦లర్థి నిచ్చుచుండఁ
గైసేసి యప్సరో♦గణములు సనుదెంచి
భూరివిద్యలఁ బ్రొద్దు♦పుచ్చుచుండఁ
దుంబుర నారదా♦దులు సారెకును వచ్చి
గీతప్రబంధముల్ ♦ గేరిపాడ
నశ్వమేధాదిక్రతువులు ♦ లలరఁ జేసి
బాలమరణంబు చోరశ♦ట్టంబులైన
బాధ లొగిఁ బొందకుండఁగ ♦ భవ్యకీర్తి
రాజ్య మొగిఁ జేయుచుండెను ♦ రాఘవుండు. 200

ఉ. ఈకథ నెవ్వరైన లిఖ♦యించిన విన్నఁ బఠించిరేనియుం
బ్రాకటరాజ్యవైభవము ♦ బంధుసమృద్ధియుఁ బుత్త్రలాభమున్
భీకరచోరశత్రుఘన♦బృందనివారణ మీప్సితార్థముం
జేకుఱు నెల్లసౌఖ్యములు ♦ శ్రీహనుమంతుకృపారసంబునన్. 201

చ. సరసిజలోచనా కుసుమ♦సాయకసన్నిభ గోపకన్యకా
వరచరణాబ్జషట్పద సు♦వర్ణమహీధరధీర వైరికుం
జరమృగనాథ బంధుజన♦సంఘదివాకర భూరిచంద్రపు
ష్కరహిమధామహారఘన♦సారసుధామలకీర్తిభూషణా. 202

క. నారాయణపుణ్యకథా
పారాయణ నీతిశాస్త్ర♦పారీణ లస
త్కారుణ్యనేత్ర సుజనా
ధారా లోకాభిరామ ♦ ధర్మనిధానా! 203

మాలినీ. ఆలఘుతరచరిత్రా ♦ యబ్బయామాత్యపుత్రా
కలుషజనవిదూరా ♦ కామినీచిత్తచోరా
విలసితగుణశీలా ♦ వేదశాస్త్రానుపాలా
జలజహితసమానా ♦ సర్వవిద్యానిధానా. 204

గద్య—ఇది శ్రీభీమేశ్వరసత్కృపారసప్రసాదకవితాధురీణ
సకలశాస్త్రప్రవీణ సుకవిజనమిత్ర సర్వయామాత్యపుత్త్రి
మాడయనామధేయప్రణీతం బైనమైరావణ
చరిత్రంబునందు సర్వమును
దృతీయాశ్వాసము.
సంపూర్ణము.

V. M. R. Press.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం
సుల్తాన్ బజార్, హైదరాబాదు.
ఈ దిగువ పేర్కొనబడిన తేదీనాడు
కాని అంతకు పూర్వముకాని ఈపుస్తకము
వాపసుచేయవలెను. (తిరిగి ఈయవలెను)
వి. సంఖ్య............విభాగము..........
Acc. No....26052.........
రచయిత..............................
పుస్తకము..............................

వి. సంఖ్య ...[illegible]... విభాగము [illegible]

Acc. No ...[illegible]...

రచయిత ...[illegible]...

పుస్తకము ...[illegible]...

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.